భోగాపురం
ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు

భోగాపురంలో రూ. 4,592 కోట్ల వ్యయంతో నిర్మించనున్న "అంతర్జాతీయ విమానాశ్రయానికి" నేడు శంకుస్థాపన చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



భోగాపురం
ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు

విశాఖపట్నంలో రూ. 21,844 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైజాగ్ టెక్ పార్కు లిమిటెడ్ (అదానీ గ్రూప్), విజయనగరం జిల్లాలో రూ. 194.40 కోట్ల వ్యయంతో చేపట్టనున్న తారక రామ తీర్థ సాగరం ప్రాజెక్టు పనులకు, చింతపల్లి వద్ద రూ. 23.73 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు కూడా నేడు శంకుస్థాపన..



గుంటూరు  : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 92, పేజీలు : 12 వెల : 6.50


" విశాఖపట్నం, రాష్ట్రంలో అతి పెద్ద నగరమే కాకుండా అందరికీ ఆమోదయోగ్యమైన నగరం.. ఉత్తరాంధ్ర రూపు రేఖలు మార్చాలని మన ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోంది.. ఒక్క ఉత్తరాంధ్రలోనే కాదు, ఈరోజు రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసినా, ఏ గ్రామం తీసుకున్నా గతంలో ఎన్నడూ చూడని విధంగా అభివృద్ధి కనిపిస్తోంది.. - మీ ముఖ్యమంత్రి

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ..

# భోగాపురం
## ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు



విజయ నగరం జిల్లా "భోగాపురం వద్ద రూ. 4,592 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి" నేడు శంకుస్థాపన చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చి, సమగ్రాభివృద్ధికి బాటలు వేసే విధంగా..
విశాఖపట్నంలో రూ. **21,844** కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైజాగ్ టెక్ పార్కు లిమిటెడ్ (అదానీ గ్రూప్), విజయనగరం జిల్లాలో రూ.**194.40** కోట్ల వ్యయంతో చేపట్టనున్న తారక రామ తీర్థ సాగరం ప్రాజెక్టు పనులకు, చింతపల్లి వద్ద రూ. **23.73** కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు కూడా నేడు శంకుస్థాపన..

### భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం

రూ. 4,592 కోట్ల వ్యయంతో 2,203 ఎకరాల విస్తీర్ణంలో 36 నెలల్లో నిర్మాణం.. ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణించేందుకు వీలు.. పెరుగుతున్న ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా ఏడాదికి 1.8 కోట్ల మంది ప్రయాణించే విధంగా దశల వారీగా సౌకర్యాల విస్తరణ..

### రూ. 21,844 కోట్లతో వైజాగ్ టెక్ పార్కు లిమిటెడ్ (అదానీ గ్రూప్)

అదానీ గ్రూపు ఆధ్వర్యంలో రూ. 14,634 కోట్లతో మధురవాడలో 200 మెగావాట్ల ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్, టెక్నాలజీ/బిజినెస్ పార్కు ఏర్పాటు.. త్వరలో రూ. 7,210 కోట్లతో కాపులుప్పాడలో మరో 100 మెగావాట్ల ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్, టెక్నాలజీ/బిజినెస్ పార్కుల అభివృద్ధి.. తద్వారా 39,815 మందికి ప్రత్యక్షంగా, 10,610 మందికి పరోక్షంగా ఉపాధి..

### తారక రామ తీర్థ సాగరం ప్రాజెక్టు

విజయనగరం జిల్లా పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండలాల్లోని 49 గ్రామాల ప్రజలకు త్రాగునీరు.. 24,710 ఎకరాలకు సాగునీటితో పాటు భోగాపురం ఎయిర్‌పోర్టుకు అవసరమైన నీరు అందించడమే లక్ష్యంగా రూ. 194.40 కోట్ల వ్యయంతో తారక రామ తీర్థ సాగరం ప్రాజెక్టు పనులు.. డిసెంబరు 2024 నాటికి పనులు పూర్తి చేసేలా చర్యలు..

### చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్

విజయనగరం జిల్లాలోని వేలాది మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మేలు చేస్తూ పూసపాటిరేగ మండలం చింతపల్లి సముద్ర తీరంలో రూ. 23.73 కోట్ల వ్యయంతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం.. అన్ని కాలాల్లో సముద్రంలో సులువుగా చేపలు వేటాడేందుకు వెసులుబాటు, తుఫాను/విపత్తు సమయాల్లో సురక్షితంగా ఒడ్డుకు చేరేందుకు, అలల తాకిడికి పడవలు దెబ్బతినకుండా లంగరు వేసే సదుపాయం.. పెరగనున్న మత్స్యకారుల ఆదాయం..

## భోగాపురం ఎయిర్‌పోర్టు విశేషాలు..

- భూ సేకరణ, టెండరు ప్రక్రియ పూర్తి చేసి ఎన్‌వోసీ, పర్మిషన్‌లు తీసుకొచ్చి ఎన్‌జీటీ, హైకోర్టు, సుప్రీంకోర్టులలో న్యాయ వివాదాలు పరిష్కరించి భోగాపురం ఎయిర్ పోర్టు పనుల ప్రారంభానికి సర్వం సిద్ధం..
- పీపీపీ విధానంలో నిర్మించే విధంగా జీఎంఆర్ గ్రూపుతో ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీఏడీసీఎల్) ఒప్పందం..
- ప్రయాణీకుల సౌకర్యార్థం అత్యంత ఆధునికంగా ట్రంపెట్ నిర్మాణం.. ఇటు విశాఖ, అటు శ్రీకాకుళం నుంచి వచ్చే ప్రయాణీకులు రోడ్డు దాటే అవసరం లేకుండా నేరుగా విమానాశ్రయ టెర్మినల్‌కు చేరుకునేలా అనుసంధానం..
- అంతర్జాతీయ ఎగ్జిమ్ గేట్ వే ఏర్పాటుకు వీలుగా కార్గో టెర్మినల్, లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్.. తొలి దశలో 5,000 చ.మీ. విస్తీర్ణంలో దేశీయ, అంతర్జాతీయ కార్గో టెర్మినల్ అభివృద్ధి..
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రన్‌వే, కమర్షియల్ ఎయిర్ క్రాఫ్ట్ అప్రాన్, ప్యాసింజర్ టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అండ్ టెక్నికల్ బిల్డింగ్, కార్గో బిల్డింగ్, మురుగు నీటి శుద్ధి ప్లాంట్..
- 16వ నంబర్ జాతీయ రహదారిని అనుసంధానిస్తూ రోడ్డు నిర్మాణం, కమర్షియల్ డెవలప్‌మెంట్ ఏరియా, కమర్షియల్ అప్రోచ్ రోడ్, సోలార్ ప్యానెల్స్ ఏరియా, ఏవియేషన్ అకాడమీ, మెయింటెనెన్స్ రిపేర్ అండ్ ఓవర్ హాలింగ్ సౌకర్యాలు..
- విశాఖపట్నం-భోగాపురం మధ్య రూ. 6,300 కోట్లతో 55 కిలోమీటర్ల మేర 6 లేన్ల రహదారి నిర్మాణం.. రెండువైపులా సర్వీసు రోడ్లు..
- ఎయిర్ పోర్టుకు నీటి వసతి కల్పించడానికి రూ.194.40 కోట్ల వ్యయంతో తారక రామ తీర్థ సాగరం..
- రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌గా మారనున్న భోగాపురం విమానాశ్రయం.. ఉత్తరాంధ్ర పర్యాటక అభివృద్ధిలో కీలక పాత్ర..
- ఎయిర్ పోర్టు నిర్మాణ సమయంలో 5 వేల మందికి, సేవలు ప్రారంభం అయిన తర్వాత 10 వేల మందికి ప్రత్యక్షంగా, 80 వేల మందికి పరోక్షంగా ఉపాధి.. పర్యాటక అభివృద్ధి, ఇతర పెట్టుబడుల ద్వారా మరో 5 లక్షల మందికి ఉపాధి..
- ఉత్తరాంధ్రకు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలతో రవాణా సౌకర్యాలు పెరిగి ఈ ప్రాంతంలోని పరిశ్రమలు, సేవా రంగాల అభివృద్ధికి మేలు.. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి లబ్ధి..

### ఎయిర్ పోర్టు నిర్వాసితులకు పునరావాసం:

- విమానాశ్రయం కోసం స్వచ్ఛందంగా ఇళ్ళను ఖాళీ చేసిన 4 గ్రామాల్లోని నిర్వాసిత కుటుంబాలకు రూ.77 కోట్లతో పునరావాసం.. మన ప్రభుత్వ హయాంలోనే ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసి వసతి కల్పించడం కూడా ఇప్పటికే జరిగింది..



## అదానీ డేటా సెంటర్..

- డేటా హబ్‌తో గణనీయంగా పెరగనున్న డేటా స్పీడ్.. సింగపూరు నుండి విశాఖపట్నం వరకు సముద్ర సబ్ మెరైన్ కేబుల్ ఏర్పాటు.. తద్వారా ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ 5 రెట్లు పెరిగి భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మరిన్ని ఐటి సంస్థలు ఏర్పాటు చేసేందుకు అవకాశం..
- విశాఖలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఐటీ, ఐటీ అనుబంధ సేవల వృద్ధి, భారీ స్థాయిలో హైటెక్ ఉద్యోగాల కల్పనకు సానుకూల వాతావరణం, విశ్వసనీయమైన డేటా భద్రత, సేవల ఖర్చులలో తగ్గుదల..
- అధునాతన టెక్ కంపెనీలు విశాఖపట్నంను ఎంచుకునే వీలు.. తద్వారా ఐటీ రంగంలో పెరగనున్న ఆర్థిక కార్యకలాపాలు..
- డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏర్పాటు కానున్న స్కిల్ యూనివర్సిటీ, స్కిల్ సెంటర్‌ల ద్వారా యువతలో నైపుణ్యాల పెంపుకు మరింత ఊతం.. బిజినెస్ పార్క్, రిక్రియేషన్ సెంటర్ల ద్వారా మారనున్న ఉద్యోగుల జీవన శైలి..

**శ్రీ. గుడివాడ అమర్‌నాథ్,** పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్యం మరియు ఐటీ శాఖా మాత్యులు

గమనిక: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 3 మే, 2023 నాడు ఉదయం 10 గంటలకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, మధ్యాహ్నం 2 గంటలకు వైజాగ్ టెక్ పార్క్ లిమిటెడ్‌కు శంకుస్థాపన చేస్తారు.. ఈ కార్యక్రమాలను అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



మంగళవారం మాల్దీవులలో అధ్యక్షుడు ఇబ్రహీం మహమ్మద్‌సోలికి గస్తీ నౌకలను అందజేసిన కార్యక్రమంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్

# ఉత్తరాంధ్రను 'ఉత్తమ ఆంధ్ర' చేస్తాం

కొద్ది రోజుల కిందట స్థాపన చేశారు దీనివలన పారాదీప్ నుంచి విశాఖపట్నం వరకు ఉన్న తీరం అంతా అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు ఈ పోర్టు వలన వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ఆయన తెలియజేశారు. రెండున్నర సంవత్సరాలలో మూలపేట పోర్టు ను పూర్తి చేయగలిగితే శ్రీకాకుళం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. 3,500 కోట్ల రూపాయలతో నిర్మించనున్న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ 2025 సెప్టెంబర్ నాటికి పూర్తి అవుతుందని వీటి వలన వేలది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అమర్నాథ్ పేర్కొన్నారు. అదేవిధంగా విశాఖపట్నం నుంచి భోగాపురం వరకు 6500కోట్ల రూపాయలతో ఆరులైన్ల రహదారిగాని నిర్మించడానికి నితిన్ గడ్కరి అంగీకరించారని దీనికి సంబంధించి 1200 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని అమర్నాథ్ చెప్పారు. ఈరోడ్డు నిర్మాణం పూర్తయితే విశాఖపట్నం విజయనగరం, ట్విన్ సిటీలుగా మారనున్నాయని ఆయన చెప్పారు. కాగా విశాఖ ఐటీ సెజ్‌లోని వైజాగ్ టెక్ పార్కు ఐటీ పార్క్, రిక్రియేషన్ సెంటర్, స్కిల్ యూనివర్సిటీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేయనున్నారని ఇవన్నీ అందుబాటులోకి వస్తే విశాఖ నగరం దేశంలోనే ఐటీ హబ్ గా మారుతుందని అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు ఎలక్ట్రానిక్ మనుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో ఉన్న మన రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ అండ్ ఐటీ క్లస్టర్లలో 64సంస్థలు ఎంఓయులు జరిగాయని అని చెప్పారు. త్వరలోనే రానున్న వివిధ పరిశ్రమల ద్వారా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అమర్నాథ్ వివరించారు.

**సినిమాలో సూపర్‌స్టార్ అయినా రాజకీయాల్లోకి వస్తే విమర్శలు ఎదుర్కోవాలి:** సూపర్‌స్టార్ రజనీకాంత్ చంద్రబాబు నాయుడు కలయిక నేపథ్యంలో వస్తున్న విమర్శలు ప్రతి విమర్శలపై అమర్నాథ్ స్పందిస్తూ సినిమాల్లో సూపర్ స్టార్ అయినా రాజకీయాలకు వస్తే విమర్శలు భరించాలని అది సాధ్యంకాకనే రజనీకాంత్ రాజకీయాల్లోంచి వెనక్కి వెళ్లారన్నారు. 1995వైస్రాయ్ ఘటనలో రజనీకాంత్ పాత్ర ఉంది కాబట్టి అతనిపై చర్చ జరుగుతోందని ఈ విషయంలో వైసీపీ నాయకులు మాట్లాడినవన్నీ వాస్తవాలేనని స్పష్టం చేశారు.

# గిరిజన సంక్షేమమే లక్ష్యం

ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ వాలంటీర్లుగా అవకాశం కల్పించామన్నారు. 36 షెడ్యూల్డు మండలాల్లో పాఠశాలలు, హాస్టళ్లను నాడు, నేడు కింద అంశాల్లో 10 అంశాల్లో మెరుగుపరుస్తున్నా మన్నారు. నాడు, నేడు కార్యక్రమాలకు తగిన సహకారాన్ని అందించవలసిందిగా కేంద్రాన్ని కోరామన్నారు. గిరిజన ప్రాంతాల్లో టవర్ల మ్యాపింగ్ జాగ్రత్తగా చేయాలని సమావేశానికి హాజరైన టెలికాం అధికారులకు సీఎం ఆదేశాలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సమాచార సాంకేతిక వ్యవస్థ బాగా మెరుగుపడాలన్నారు. దాదాపు 400ఎందల టవర్ల ద్వారా 900 గ్రామాలకు టెలికాం సౌకర్యం కల్పిస్తున్నామని అధికారులు ఈ సమావేశంలో సీఎంకు తెలిపారు. సమగ్రంగా ఇంటర్నెట్, మొబైల్ టెలికాం సదుపాయం సౌకర్యం కల్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. దీనిపై ఒక ప్రణాళిక రూపొందించి, ఆ మేరకు కేంద్ర సహకారాన్ని కోరాలని సీఎం జగన్ అన్నారు. గిరిజన గ్రామాలన్నింటికీ ఇంటర్నెట్, మొబైల్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ సచివాలయాలు ఉన్న ప్రతి చోట కూడా పోస్టాఫీసు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, ఆ మేరకు మ్యాపింగ్ చేసుకుని, మిగిలిన పోస్ట్ ఆఫీసులు తెరిచేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలన్నారు. గిరిజనుల్లో చాలా మంది పిల్లలకు ఆధార్ లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకుని వచ్చారు. ట్రైబల్ ప్రాంతాల్లోని అన్ని గ్రామ సచివాలయాలను ఆధార్ కేంద్రాలుగా గుర్తించే విధంగా కేంద్రాన్ని కోరాలన్నారు. అందుకు అనుగుణంగా కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలాపాలు, ఇతరఅంశాలపై సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి నుంచి సమాచారాన్ని తీసుకున్నారు. రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గినట్లు డీజీపీ సీఎం జగన్‌కు వివరించినట్లు సమాచారం. సాయుధ మావోయిస్టుల బలం సుమారు 50కి పరిమితమైందని వివరించినట్లు సమాచారం. మావోయిస్టు దళాల వైపు గిరిజనులు ప్రభావితం కాకుండా వారికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని సీఎం సూచించారు. ప్రస్తుతం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకే పరిమితమైందని పోలీసు వర్గాల ద్వారా సీఎం జగన్ తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నట్లు వివరించారు. వారికి అవసరమైన సేవలు గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా గడప వద్దకే సేవలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం అందజేసిన ఆర్వోఎఫ్ఆర్ పట్టాల కార్యక్రమం గిరిజనులను విశేషంగా ప్రభావితం చేసిందని పోలీసు వర్గాలు సీఎంకు తెలిపారు. దీంతో మావోయిస్టు రిక్రూట్‌మెంట్లు తగ్గాయన్నారు. గిరిజన యువత మావోయిస్టు ప్రభావితం కావడం లేదన్నారు. ప్రజలకు మనం సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను కచ్చితంగా అందిస్తే మంచి ఫలితాలను సాధిస్తామని సీఎం తెలిపారు. గిరిజన శిఖరం ప్రాంతాలకు వరకు పటిష్టమైన రోడ్ల నిర్మాణం జరగాలన్నారు. పటిష్టమైన రవాణా సదుపాయం అందుబాటులోకి రావాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో పౌష్టికాహారలోపం ఉన్న పిల్లలకు, తల్లులకు కచ్చితంగా సంపూర్ణ పోషణ్ కార్యక్రమంతో పాటు ఎంపిక చేసిన ప్రాంతాల్లో సంపూర్ణ ప్లస్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల ప్రయోజనాలతో ప్రత్యేక గిరిజన విశ్వ విద్యాలయం, అత్యాధునిక ఆస్పత్రులు అందు బాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.



న్యూఢిల్లీలో స్పీకర్ ఓంబిర్లాకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేస్తున్న ఎంపి విజయసాయిరెడ్డి

# స్పీకర్ ఓంబిర్లాతో ఎంపి విజయసాయి భేటీ

**విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త:** లోకసభ స్పీకర్ ఓంబిర్లాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు వి.విజయసాయిరెడ్డి పార్లమెంట్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రతిమను స్పీకర్‌కు అందజేశారు.

# గుజరాత్ హైకోర్టు షాక్

మాత్రమే తుది ఉత్తర్వులు జారీచేస్తామని చెపుతూ వేసవి సెలవుల అనంతరం విచారణచేస్తామని, మే 8 నుంచి జూన్‌మూడో తేదీలోపు విచారణ జరుపుతామని వెల్లడించారు. వాయనాడు పార్లమెంటరీ నియోజవకర్గంఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్‌గాంధీ కోలార్‌లోని ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతూ దొంగలందరూ మోడీ ఇంటిపేరుతోనే ఉంటారేమో నాకు అర్థం కావడంలేదని చేసిన వ్యాఖ్యలపై పూర్ణేష్‌మోడీ అనే గుజరాత్ నేత సూరత్‌కోర్టులో దాఖలుచేసారు. ఐపిసి 499, 500 సెక్షన్ల ప్రకారం క్రిమినల్‌పరువునష్టం కింద కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడింది. రెండేళ్ల జైలుశిక్ష తీర్పుతో ఆయన పార్లమెంటు సభ్యుడిగా అనర్హత పొందారు. అలాగే రాహుల్ గాంధీ ఢిల్లీలోని తన అధికారిక నివాసాన్ని కూడా ఖాళీచేసారు. అంతకుముందు విచారణలో గాంధీ తరపు న్యాయవాది రెండేళ్ల జైలుశిక్ష అనేది బెయిలబుల్ కేసు అని వాదించారు. పిటిషనర్‌వాదనలు తీవ్రస్థాయినేరం ఉన్నవి కావని, నైతికవిలువలను దిగజార్చేదిగాఎంతమాత్రం లేదని, స్టే ఉత్తర్వులు ఇవ్వకపోవడం వల్లనే గాంధీపై అనర్హత వేటువేసారని వాదించారు. దిగువకోర్టు శిక్షతీర్పుపై జిల్లాకోర్టులో అప్పీలుచేసిన రాహుల్ తరపు న్యాయవాది వాదనలు విన్న జిల్లాకోర్టు బెయిల్ మంజూరుచేస్తూ శిక్షపై స్టే మంజూరుకు తిరస్కరించింది. గత బుధవారంరోజు ఈ బెంచ్‌పై పిటిషన్ విచారణకు రావడంతో గుజరాత్ హైకోర్టు జస్టిస్ గీతాగోపి ఈ కేసు విచారణనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అత్యవసర విచారణకోసం ఆమె బెంచ్‌ముందుకురాగా ఆమె విచారణనుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఈ కేసును జస్టిస్ ప్రచ్ఛక్‌కు బదిలీ చేసారు.

# సిఎం జగన్‌తో బాలినేని భేటీ

సమాచారం. తాను పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించేది లేదని, మీతోనే ఉంటానని బాలినేని సీఎంతో చెప్పినట్లు సమాచారం. ఆయన ప్రాంతీయ కోఆర్డినేటర్ బాధ్య తల్లో కొనసాగాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం. గంట వరకు బాలినేనితో సీఎం జగన్ మాట్లాడినట్లు సమాచారం. సీఎం జగన్‌తో భేటీ అనంతరం బాలినేని మీడియాను కలవకుండానే వెళ్లిపోయారు.

# పవార్ గుడ్‌బై

సిద్ధమవుతున్నారన్న ఊహాగానాల మధ్య అధినేత ఈ ప్రకటన చేయడం గమనార్హం. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌లో కొనసాగిన శరద్‌పవార్, ఆ పార్టీకి సోనియా నాయకురాలిగా ఎన్నిక కావడాన్ని నిరసిస్తూ 1999లో రాజీనామా చేశారు. సోనియా విదేశీయతను ఆ సందర్భంగా పవార్ ప్రస్తావించారు. ఓ విదేశీయురాలు పార్టీకి ఎలా నాయకత్వం వహిస్తారని ఆయన విమర్శించారు. తనతో ఏకీభవించిన పిఎ సంగ్మా, తారిఖ్ అన్వర్‌తో కలిసి అదే యేడాది ఎన్సీపిని స్థాపించారు. ఎన్సీపికి ఆయన వ్యవస్థాపక అధ్యక్షుడు. ప్రస్తుతం మహారాష్ట్ర రాజకీయాల్లో 'మహా వికాస్ అఘాడీ కూటమి'ని నడపడంలో పవార్‌దే కీలకపాత్ర. అయితే, ఇటీవల అదానీ విషయంలో పవార్‌చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాల్లో ఆయన పట్ల అనుమానాలను పెంచాయి. అదానీకి మేలు చేసేలా కేంద్రం వ్యవహరిస్తోందన్న అంశంలో ప్రతిపక్షాలపోరాటాన్ని నీరుగార్చే విధంగా పవార్ వ్యాఖ్యలున్నాయన్న విమర్శలొచ్చాయి.

# భద్రతపై అనుమానాలేనా!?

ప్రపంచప్రఖ్యాతి గాంచిన తిరుమల హిందూ పుణ్యక్షేత్రం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతకు, భక్తుల రక్షణకు సంబంధించి పోలీసులు, నిఘావ్యవస్థ సిబ్బంది, ఆక్టోపస్ బలగాలు అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. లక్షమందివరకు రోజు వారీగా కొండకు వస్తున్న భక్తులు వీరి రక్షణకు మూడువేలమంది వరకు భద్రత సిబ్బంది ఉన్నారు. కొండపై దాదాపు 1500వరకు సిసి కెమెరాలు నిఘా పర్యవేక్షిస్తున్నాయి. దేశవిదేశాల నుంచి తరలివస్తున్న భక్తుల్లో ఎవరు ఏమిటనేది పసిగట్టలేని సాంకేతిక పరిజ్ఞానం అందు బాటులోకి రాలేదు. అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రత సిబ్బందికి నేరస్తులు, ఉగ్రవాదులును గుర్తించే అధునాతన (ఫేస్ రికగ్నేషన్ )శిక్షణ, పరికరాలు లేకపోవడం కూడా కొంత వరకు అనుమానాలకు తావిస్తోంది. దేశంలో ఏ మూల చిన్నపాటి సంఘటన జరిగినా దానిప్రభావం తిరుమలక్షేత్రానికి కూడా ఉంటుందనే కోణంలో తక్షణం నిఘాను మరింత కట్టుదిట్టం చేసి మూడంచెల తనిఖీలు చేస్తుంటారు. ప్రస్తుతం సులభ్ కాంట్రాక్టు కార్మికులు నిరవధిక సమ్మెచేయడంతో తొలగించిన కార్మికుల స్థానంలో కొత్తవారిని తీసుకునే దిశాచర్యలు చేపడుతున్నారు. ఈ సమయంలో పోలీసులకు ఉగ్రవాదుల పేరుతో నకిలీ సమాచారం అందడంతో దానిపై మరింత అలర్టుయ్యారు. చివరకు ఇదంతా ఉత్తుత్తేనని తేల్చడంతో పోలీసులు టెన్షన్‌నుంచి బయటపడ్డారు.

**నకిలీ మెయిల్‌పై దర్యాప్తు చేస్తున్నాం: డిఐజి అమ్మిరెడ్డి:** తిరుమలపుణ్యక్షేత్రం భద్రతకు ఎలాంటి ఢోకాలేదు. పోలీసు, నిఘావ్యవస్థ విభాగం, ఆక్టోపస్ దళాలు అనుక్షణం అప్రమత్తంగానే ఉంటున్నాయి. ఇటీవల భద్రతను మరింత కట్టు దిట్టం చేశాం. తిరుపతి జిల్లా పోలీసు మెయిల్‌కు వచ్చిన సమాచారంపై నిశితంగా దర్యాప్తు చేయిస్తున్నాం. ఎక్కడ నుంచి వచ్చింది, పంపిన వ్యక్తి ఎవరనే కోణంలో పూర్తిస్థాయిలో విచారణకు ఆదేశించినట్లు అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి 'వార్త' కు తెలిపారు. తిరుపతి, తిరుమల భద్రతకు అనుక్షణం పోలీసుశాఖ అప్రమత్తంగానే వ్యవహరిస్తుందన్నారు.

# నేడు ముఖ్యమంత్రి భోగాపురం పర్యటన

బొత్స సత్యనారాయణ, ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త తలశిల రఘురామ్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా ఎస్‌పి దీపిక ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని జి.ఎం.ఆర్.గ్రూప్ 2,203 ఎకరాల్లో నిర్మించనుంది. ఇందులో రూ.4,592 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టు తొలిదశ నిర్మాణాన్ని ఆ సంస్థ చేపట్టనుంది. పనులు ప్రారంభించిన నాటి నుంచి గరిష్టంగా మూడేళ్ల వ్యవధిలో నిర్మాణాన్ని పూర్తిచేసి ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను ఆ సంస్థ ప్రారంభిస్తుంది. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య విధానం (పిపిపి)లో జి.ఎం.ఆర్. విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ దీనిని నిర్మిస్తోంది. తొలిదశలో ఏటా 60 లక్షల మంది(ఆరు మిలియన్ల) ప్రయాణీకులు ఈ ఎయిర్‌పోర్టు ద్వారా ప్రయాణాలు సాగించేలా డిజైన్ చేశారు.

**తారకరామ ప్రాజెక్టు :** జిల్లాలో వ్యవసాయాన్ని వృద్ధి చేయడమే కాకుండా, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుంది తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు. సుమారు 24,710 ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ప్రాజెక్టు పెండింగ్ పనులను రూ.194.40 కోట్లతో పూర్తి చేసేందుకు, ముఖ్యమంత్రి నేడు శంకుస్థాపన చేయనున్నారు.

**ఫిష్ ల్యాండింగ్ సెంటర్**

చింతపల్లివద్ద నిర్మించే ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపనుంది. సుమారు రూ.23.73 కోట్లతో, ఆరు ఎకరాల స్థలంలో నిర్మించే ఫిష్ ల్యాండింగ్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి నేడు ప్రారంభిస్తారు.

**సీఎం పర్యటన షెడ్యూల్ ఇలా..**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఉదయం 8 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10 గంటలకు భోగాపురం మండలం ఎ.రావివలస గ్రామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.25 గంటలకు సవరవిల్లి వద్ద ఏర్పాటు చేసిన జీఎంఆర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌కు చేరుకొని, ఆ సెంటర్‌ను సందర్శిస్తారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం, తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ మిగులు పనులకు సంబంధించిన శిలాఫలకాలను అక్కడే ఆవిష్కరిస్తారు. 10.55 గంటలకు సమీపంలోని బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకొని ప్రసంగిస్తారు. సభ అనంతరం 1.20 గంటలకు అక్కడి నుంచి విశాఖ పర్యటనకు బయలుదేరుతారు.



పట్టుబడిన ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న ఎస్ఇబి ఎఎస్పీ శ్రీలక్ష్మీ

# ఎర్రస్మగ్గర్లు అరెస్టు

వెళ్తుండటంతో ఆ వాహనంను అనుమానంతో పోలీసులు నిలిపి తనిఖీ చేశారు. ఈ వాహనంలో పోలీసులకు 5 ఎర్రచందనం దుంగలు పట్టుబడ్డాయి. దుంగలను స్వాధీనం చేసుకొని కారులో వున్న ఆరు మందిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. ఇంతలోనే మరో వాహనం వేగంగా అటువైపు రావడంతో ఆ వాహనంను నిలుపుదల చేసి తనిఖీ చేస్తే 3 ఎర్రచందనం దుంగలు పట్టుబడ్డాయి. ఈ వాహనంలో ఐదు మంది నిందితులను పోలీసులు పట్టుకొన్నారు. ఇక్కడ పట్టుబడిన 8 మంది ఎర్రదొంగలు, ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని గుడిపాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలాగే పూతలపట్టు ఎస్ఐ శ్రీహరిప్రసాద్‌కు వచ్చిన సమాచారం మేరకు పీలేరు-చిత్తూరు- కడప రోడ్డులో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా నాలుగువాహనాల్లో నాలుగు ఎర్రచందనం దుంగలుపట్టుబడ్డాయి. పోలీసులకు పట్టుబడిన ఎర్రచం దనం దొంగల్లో చిత్తూరు గిరింపేటకు చెందిన రాజశేఖర్(30), పాత ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందినవి.విజయ్(26), చిత్తూరుజిల్లా గంగవరం మండలానికిచెందిన టి.హిమగిరి(46), తమిళనాడు తిరుణ్ణామలైకు చెందిన విజయ కుమార్ (30), ఏలుమలై(40), వేలూరు జిల్లాకు చెందినమహేంద్రన్‌ముత్తు(29), దక్షిణాధన్(29), వేలూరుజిల్లాకు చెంది శేఖర్ దురై(28), జయ రాం (50'), కార్తీక్(21), టి.వెంకటేశన్(23), ఎ.అనిల్‌కుమార్, కృష్ణన్‌రామ్‌రాజ్, పి.అజగేషన్, గోవిందన్, చిన్నస్వామిలు వున్నారు.

## వారం - వర్జ్యం

3-5-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
త్రయోదశి రా.10-33; హస్త రా.07-56
వర్జ్యం తె.04-16 ల
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**వృషభం:** ఉద్యోగులకు, వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో విజయం. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** వృథా ఖర్చులుంటాయి. కుటుంబ సౌఖ్యం. వ్యాపారులకు లాభం.

**ధనస్సు:** దూర దేశ ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థిక సమస్యలు.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆలోచనలను అమలు పరుస్తారు.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగులకు స్థాన చలనం/పదోన్నతి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పొత్తు ఖాయమే!

ఈ క్రమంలో రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరినట్టుగా స్పష్టం అవుతుంది. అయితే, సీట్ల పంపకం విషయంలో రెండు పార్టీలు ఏకాభిప్రాయినికి వస్తే పొత్తుకథ ముగింపునకు చేరుకున్నట్టే..

జనసేన, టిడిపి వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు, టిడిపిలో పొత్తువిషయంలో జనసేన 50శాతం సీట్లు అడుగుతున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. బిజెపి కలిసి వస్తే ఆ పార్టీకి ఇచ్చే సీట్ల బట్టి ఈ లెక్కలుమారుతాయి. ఒకవేళ బిజెపి రాకపోతే...సిపిఐ, సిపిఎంలను కూడా కలుపుకొని వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. వీరికి కూడా ఒకటి రెండు సీట్లు కేటాయించనున్నట్టు చెబుతున్నారు. మొత్తంగా ఉన్న సీట్లలో మెజారిటి భాగం టిడిపికి ఉంచుకున్నా, జనసేనకు కేటాయించిన సీట్లు ప్రభుత్వ ఏర్పాటులో కీలకం కానున్నాయనేది స్పష్టమవుతుంది. జనసేన, టిడిపి పొత్తు అన్నది దాదాపు ఫిక్స్ అయినా...అధికారిక ప్రకటన మాత్రం ..జూన్ తర్వాతే వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. పొత్తు విషయంపై ఎలాంటి ప్రకటన చేయకపోయినా, సీట్లవిషయంలో ముందే క్లారిటీ తీసుకుని... ఆ తర్వాతే పవన్ వారాహి యాత్ర ఉంటుందని తెలుస్తుంది. మూడు పార్టీలు కలిసి ముందుకు రాబోయే ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేన కలిసి పోటీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని, మాజీ మంత్రి బిజెపి నేత ఆదినారాయణరెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు. వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీచేసే క్రమంలోనే పవన్-చంద్రబాబు, పవన్-ప్రధాని మోడీల భేటి ముఖ్య ఉద్దేశ్యమని చెప్పుకొచ్చారు. తాను కూడా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటానని వెల్లడించారు. తాజాగా చంద్రబాబు-పవన్ మధ్య జరిగిన సమావేశంలోను బిజెపితో కలిసి ముందుకు వెళ్లాలనే వ్యూహంపై చర్య చేసినటుట చెబుతున్నారు. ఈ ఇద్దరు నేతల ప్రతిపాదనకు బిజెపి అధినాయకత్వం నిర్ణయం ఆధారంగా ఎపిలో రాజకీయాల్లో కొత్త సమీకరణాలు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:02/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 332887
2nd Prize Rs.7000/- 10769
3rd Prize Rs.3500/-
08927 09660 23983 27838 33762
46582 49426 52931 63691 84678
4th Prize Rs.200/-
0245 1850 2220 2265 2344 2653 3797
4270 4332 4773
5th Prize Rs.100/-
0182 1355 2086 2178 2376 4945 5175
6299 7254 7284
6th Prize Rs.50/-
0032 1792 3478 5496 6878 8092 9279
0142 1977 3530 5518 6888 8115 9419
0192 2139 3618 5590 7026 8167 9552
0299 2153 3681 5670 7041 8196 9594
0413 2222 3783 5690 7120 8234 9657
0454 2232 3997 5771 7141 8368 9795
0657 2295 4001 5975 7143 8586 9810
0747 2464 4076 6074 7379 8654 9921
1025 2527 4331 6187 7399 8705 9926
1026 2591 4432 6287 7402 8722 9970
1038 3003 4547 6292 7443 8832
1064 3203 5035 6396 7731 8836
1173 3295 5075 6498 7767 8986
1304 3393 5236 6551 7858 9021
1548 3414 5276 6775 7991 9067

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 482969
2nd Prize Rs.7000/- 89513
3rd Prize Rs.3500/-
04547 09387 10182 10568 31087
46025 57857 62995 65586 95388
4th Prize Rs.200/-
0020 1451 2428 3659 4221 4769 6827
6932 8301 9140
5th Prize Rs.100/-
0753 0782 1314 3548 4067 5102 5745
8114 8387 9671
6th Prize Rs.50/-
0037 0918 2395 4604 6108 7627 9340
0096 1078 2641 4645 6141 7710 9383
0168 1091 2660 4678 6178 7951 9418
0179 1096 2767 4831 6262 7982 9473
0248 1165 2806 4980 6267 7999 9783
0255 1300 2825 5065 6383 8018 9854
0419 1419 2906 5103 6413 8311 9868
0538 1711 3159 5182 6539 8365 9919
0647 1764 3210 5249 6604 8835 9954
0688 1844 3926 5502 6617 8920 9964
0716 1921 3986 5579 6675 8959
0759 2069 3988 5609 6717 9124
0797 2102 4199 5673 7247 9156
0868 2318 4234 5730 7348 9201
0899 2355 4367 5856 7593 9252

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:02/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 261824
2nd Prize Rs.7000/- 10586
3rd Prize Rs.3500/-
00010 01737 07546 09615 47247
48485 51325 66795 73139 98291
4th Prize Rs.200/-
1110 1899 2669 2677 3724 4999 5165
5170 8915 9427
5th Prize Rs.100/-
0407 1689 3097 4412 5987 7096 8897
8960 9457 9605
6th Prize Rs.50/-
0310 1826 3454 5111 6251 7782 9045
0432 2176 3676 5247 6336 7790 9128
0445 2248 3714 5326 6420 8051 9129
0644 2262 3715 5354 6454 8063 9238
0738 2317 3881 5477 6491 8095 9250
0766 2321 3933 5504 6724 8099 9515
0931 2333 3941 5814 6987 8112 9554
1040 2404 4273 5872 7009 8218 9631
1227 2461 4302 5896 7012 8283 9830
1255 2473 4308 5969 7217 8425 9903
1365 2477 4572 6048 7409 8539
1409 2539 4602 6066 7430 8561
1533 2760 4767 6156 7482 8614
1631 2942 5074 6192 7594 8797
1788 3318 5103 6195 7707 8879

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 815368
2nd Prize Rs.7000/- 97142
3rd Prize Rs.3500/-
03387 16853 31074 31492 54699
71465 77700 78562 87367 94861
4th Prize Rs.200/-
1106 1934 3502 3553 4180 5490 5739
6866 7675 9323
5th Prize Rs.100/-
0014 1203 1265 3835 6017 7273 8398
8618 9015 9951
6th Prize Rs.50/-
0039 0992 3087 4621 6261 7510 9049
0048 1200 3314 4691 6352 7571 9084
0065 1621 3516 5075 6532 7704 9179
0091 1689 3583 5152 6571 7872 9321
0222 2008 3608 5219 6613 8166 9449
0418 2092 3633 5223 6964 8294 9478
0567 2233 3790 5448 7079 8389 9768
0607 2247 3854 5471 7091 8585 9810
0632 2268 3961 5529 7093 8649 9925
0728 2292 4001 5569 7104 8662 9982
0753 2474 4052 5694 7225 8848
0755 2513 4389 5760 7256 8851
0788 2636 4444 5761 7287 8990
0839 2765 4554 5793 7347 9009
0863 2770 4573 5813 7456 9039

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:02/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 156931
2nd Prize Rs.7000/- 89107
3rd Prize Rs.3500/-
05060 27691 52374 60375 70237
71253 81332 83725 93763 99529
4th Prize Rs.200/-
2148 2555 2747 3985 4980 5967 6636
6641 6718 9666
5th Prize Rs.100/-
3430 3465 3841 4508 6735 7348 7471
8720 9387 9920
6th Prize Rs.50/-
0098 1983 3715 4658 6677 7400 8888
0152 1992 3827 4715 6708 7581 8928
0190 2161 3874 4751 6819 7840 9033
0201 2208 3884 4854 6913 8010 9166
0302 2255 4004 4976 6978 8033 9442
0387 2287 4035 5072 7028 8168 9477
0457 2328 4038 5398 7064 8285 9589
0642 2539 4113 5597 7080 8305 9695
0842 2917 4141 5769 7091 8377 9828
0846 2969 4183 5819 7139 8404 9848
0870 3294 4206 5840 7145 8522
1455 3360 4339 6355 7278 8597
1612 3407 4425 6570 7328 8768
1848 3623 4497 6577 7356 8838
1926 3628 4561 6672 7372 8840

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 725853
2nd Prize Rs.7000/- 60190
3rd Prize Rs.3500/-
03415 14027 26139 34711 41269
48710 56334 65490 90471 92899
4th Prize Rs.200/-
1360 1558 1630 1953 2595 5674 7469
7786 8759 8843
5th Prize Rs.100/-
0725 2588 5415 5530 5707 8206 8366
8396 9321 9633
6th Prize Rs.50/-
0005 1314 2656 4330 5798 7426 9234
0096 1507 2678 4344 5954 7471 9341
0215 1518 2756 4533 5965 7524 9390
0242 1544 3243 4666 5989 7577 9402
0399 1624 3569 4726 6064 7933 9505
0558 1678 3591 4891 6075 8391 9512
0703 1879 3616 4914 6084 8506 9564
0732 1888 3859 4964 6101 8689 9576
0769 1921 3866 4978 6135 8794 9706
0869 1949 3922 5161 6678 8852 9796
0961 2127 4100 5172 6706 8857
0975 2341 4138 5292 6778 8982
1025 2369 4151 5322 6848 9087
1150 2403 4227 5575 7214 9099
1302 2467 4300 5624 7339 9202

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:02/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 517393
2nd Prize Rs.7000/- 81212
3rd Prize Rs.3500/-
01100 04566 05075 08377 19705
24885 56020 80186 90386 96723
4th Prize Rs.200/-
0786 0926 1869 1990 4089 4552 5453
5483 7740 7833
5th Prize Rs.100/-
2025 2049 2631 5033 5908 7383 8251
9424 9542 9864
6th Prize Rs.50/-
0016 1219 2275 3940 6349 7735 9062
0031 1228 2281 4290 6370 7752 9085
0099 1334 2429 4424 6578 7779 9277
0109 1366 2483 4488 6600 7847 9336
0122 1481 2537 4547 6612 7898 9432
0286 1604 2824 4651 6656 7992 9454
0358 1611 2842 4729 6718 8180 9550
0392 1718 2923 4827 6735 8203 9870
0584 1733 3354 5012 6784 8285 9905
0673 1801 3369 5204 6827 8467 9926
0821 1874 3475 5487 6843 8525
0852 1900 3491 5649 6866 8538
0947 2007 3766 5676 7151 8729
0967 2010 3797 6187 7282 8946
1034 2236 3824 6208 7294 9045

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 454982
2nd Prize Rs.7000/- 50242
3rd Prize Rs.3500/-
03062 03486 16715 34246 37727
65319 84681 85674 96819 97277
4th Prize Rs.200/-
0428 0525 1594 2521 3287 3382 4189
5162 5460 6952
5th Prize Rs.100/-
0148 0974 2455 2599 3112 4670 4941
5830 6955 7362
6th Prize Rs.50/-
0338 1986 3615 4680 5965 7372 8548
0417 2095 3754 4710 6011 7503 8551
0572 2226 3796 4734 6042 7641 8598
0649 2293 3829 4768 6483 7651 8609
0675 2327 3859 4819 6496 7716 8647
0886 2586 3931 4838 6534 7865 8821
1407 2649 3997 5158 6597 7940 8962
1428 2726 4060 5324 6714 8188 8996
1459 2879 4140 5430 6724 8238 9228
1492 2892 4175 5672 6800 8306 9234
1515 2894 4177 5703 6911 8364
1671 3072 4200 5727 6930 8386
1679 3087 4319 5816 6938 8466
1802 3246 4375 5863 7105 8485
1818 3492 4676 5878 7303 8537

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:02/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 132734
2nd Prize Rs.7000/- 25521
3rd Prize Rs.3500/-
03565 09515 43827 49149 71375
72733 78048 81873 94723 95391
4th Prize Rs.200/-
0698 1204 1484 1995 4097 5644 6971
7111 7451 9021
5th Prize Rs.100/-
1129 3607 3682 4575 5855 7032 7394
7735 8384 9145
6th Prize Rs.50/-
0136 1854 3591 5191 6408 7493 8979
0212 1928 3592 5219 6517 7829 8994
0346 2081 3644 5240 6670 7959 9057
0354 2099 3672 5255 6673 8109 9293
0385 2172 4180 5311 6914 8173 9460
0396 2351 4383 5359 6920 8204 9643
0564 2373 4479 5413 6939 8217 9764
0655 2430 4655 5419 7006 8386 9844
0868 2451 4663 5503 7086 8563 9868
0933 2968 4774 5544 7088 8599 9901
0994 2994 4900 5847 7199 8610
1057 3263 4984 5858 7209 8707
1452 3422 5055 5902 7289 8845
1592 3502 5070 5952 7311 8900
1699 3549 5133 6257 7358 8968

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 962336
2nd Prize Rs.7000/- 36293
3rd Prize Rs.3500/-
25518 36442 41981 42068 48903
77063 81063 83146 90131 98144
4th Prize Rs.200/-
0447 0677 0883 4165 4618 5555 6580
6889 8260 8540
5th Prize Rs.100/-
0983 1660 2258 2511 3608 5701 8529
9747 9954 9991
6th Prize Rs.50/-
0031 1437 2991 4822 6102 7111 8606
0089 1519 3101 4858 6113 7134 8611
0288 1858 3128 4883 6119 7279 8654
0323 2093 3270 4980 6226 7329 8813
0417 2200 3674 5071 6240 7374 8818
0582 2277 3680 5144 6298 7649 8977
0619 2406 3706 5156 6317 7777 8993
0649 2510 3885 5259 6379 7828 9326
0758 2586 4082 5327 6408 7833 9450
0811 2685 4293 5401 6487 8186 9700
0913 2687 4348 5580 6565 8202
1109 2768 4529 5840 6647 8204
1186 2818 4541 5921 6790 8282
1253 2935 4585 5976 6966 8427
1266 2937 4795 6089 6981 8452

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:02/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 929890
2nd Prize Rs.7000/- 64302
3rd Prize Rs.3500/-
18505 29413 31307 42208 53510
64908 75748 86611 86827 97107
4th Prize Rs.200/-
0077 0100 2569 3138 3540 3576 4483
7170 8226 9719
5th Prize Rs.100/-
0309 1557 1580 1676 2956 5894 6557
6972 7161 8838
6th Prize Rs.50/-
0046 1073 2449 4287 5165 6384 8842
0335 1127 2552 4296 5208 6463 8957
0382 1162 2585 4312 5242 6476 8999
0419 1252 2680 4433 5302 6640 9326
0440 1321 2702 4445 5346 6786 9407
0504 1346 2782 4544 5541 7054 9474
0521 1423 2843 4587 5556 7469 9760
0637 1446 2960 4685 5663 7516 9773
0641 1849 2981 4862 5723 8033 9780
0644 1916 3082 4883 5755 8241 9982
0705 2033 3141 4916 5799 8353
0772 2084 3378 4923 5807 8417
0823 2221 3407 4937 5850 8491
0997 2259 3661 4967 6198 8550
1021 2441 3957 5062 6378 8722

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 139626
2nd Prize Rs.7000/- 85132
3rd Prize Rs.3500/-
17610 28106 28408 39274 41444
52917 63671 74352 96286 96842
4th Prize Rs.200/-
1508 2280 4185 5277 5562 6375 6814
6992 7228 8585
5th Prize Rs.100/-
0694 2053 4439 4823 5203 5924 7632
7955 8074 9346
6th Prize Rs.50/-
0138 1948 4134 5354 6983 8216 9359
0184 2023 4265 5628 7026 8234 9412
0205 2174 4359 5928 7033 8240 9427
0234 2179 4379 5962 7056 8327 9562
0462 2357 4432 6150 7181 8431 9570
0533 2467 4512 6249 7287 8462 9644
0646 2540 4709 6296 7303 8465 9663
0671 2732 4743 6316 7346 8509 9761
0782 3095 4832 6391 7354 8548 9915
0864 3140 4884 6430 7570 8628 9969
0926 3171 4968 6471 7666 8682
1046 3281 5094 6773 7746 8895
1050 3316 5107 6811 7920 8985
1109 3775 5218 6883 8028 9195
1476 4008 5250 6922 8152 9217

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 92, పేజీలు : 12 వెల : 6.50

మహాత్మాగాంధీ మనవడు అరుణ్ గాంధీ కన్నుమూత
తీహార్ జైలులో గ్యాంగ్‌స్టర్ టిల్లూ హత్య 9లో

## టిడిపి-జనసేన
# పొత్తు ఖాయమే!



### మారుతున్న సమీకరణాలు
### బిజెపి దారి ఎటో మరి!



**విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెలుగుదేశం-జనసేన మధ్య పొత్తు ఫిక్స్ అయ్యింది. ఇటీవల చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ భేటీ అయిన తర్వాత దీనిపై పూర్తి క్లారిటీ వచ్చేసింది. అందులో భాగంగానే నారాలోకేష్ పాదయాత్రలో జనసేన జెండాలు కనిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు తేలాల్సింది కేవలం బిజెపి కలిసి వస్తుందా లేదా అన్నదే ఇప్పుడు తేలాల్సి ఉంది. ఒకవేళ బిజెపి కలిసి వస్తే...ఆ పార్టీకి కొన్ని సీట్లు ఇవ్వాల్సి వస్తుంది. బిజెపితో సంబంధం లేకుండా? జనసేన తనకు కావాల్సిన సీట్లవిషయంలో గట్టిగానే పట్టుపట్టినట్టు సమాచారం. అలాగే త్వరలోనే రెండు పార్టీలు కలిసి వైసిపి ప్రభుత్వం స్వయంకృతాపరాధాలు, వైఫల్యాలపై పోరాడడానికి నిర్ణయం తీసుకున్నట్టు రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా కానరావడంలేదని, దుబారాగా చేస్తున్న ఖర్చులు చేస్తున్నారనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం ఉంది. ఈ అంశాలను ఉమ్మడిగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని నిర్ణయం తీసుకున్నట్టుచెబుతున్నారు. టిడిపి, జనసేన కలుసుకోకూడదని వైసిపి భావిస్తోంది. ఆమేరకు ఢిల్లీస్థాయిలో జగన్ చేసిన మంతనాలు ఫలించినట్టుగా కనబడటంలేదు. ఇటీవల చంద్రబాబు బిజెపిని ఆశానికెత్తుకున్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా చంద్రబాబును ఎన్డీఎ ప్రభుత్వానికి దగ్గర చేసేందుకు ప్రయత్నాలు చేశారు. ≫2

# గిరిజన సంక్షేమమే లక్ష్యం



### గిరిజనుల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పన
### గిరిజన గ్రామాలకు ఇంటర్నెట్
### శివారు ప్రాంతాలకు సైతం రోడ్లు, రవాణా సదుపాయం: సిఎం జగన్

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో గిరిజన సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తోంది.వారిలో ఆత్మస్థయిర్యాన్ని కలిగించేందుకు చేపట్టిన చర్యలన్నీ పకడ్బందిగా అమలు చేస్తోంది.ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ప్రత్యేక ఆదేశాలను అనుసరించి.గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్య వసతులతో పాటుగా అనేక మౌలిక సదుపాయాలు కల్పినకు నిర్దేశించిన పథకాల అమలుకు ప్రత్యేక కార్యచరణ చేపట్టారు. మావోయిస్టు ప్రభావం పూర్తిగా అదుపుచేసి గిరిజనులకు అండగా ఉండే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.ఈ సందర్భంగా గిరిజన సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆయా శాఖల అధికారులకు ప్రత్యేకాదేశాలు జారీ చేసారు.ఆర్వోఎఫ్ఆర్‌పట్టాలు ఉన్న గిరిజనలకు రైతు భరోసా వర్తింపును ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోంది.ప్రతి గిరిజన గ్రామానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తుంది.రైతు భరోసా కేంద్రాల ద్వారా గిరిజనులకు యంత్రసేవలు,విత్తనాలు,ఎరువులు అందజేత,వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కల్పించేందుకు చర్యలు తీసుకుంది.అటవీ ప్రాంతాల్లోని గిరిజనులకు అన్ని అంశాల్లోను ప్రభుత్వం ఆత్మస్థయిర్యం కలిగిస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు విశేష ప్రభావం చూపుతున్నాయన్నారు.గిరిజన ప్రాంతాల్లో వైద్యసదుపాయాలను మెరుగుపరిచే క్రమంలో పాడేరులో నిర్మిస్తున్న వైద్య కళాశాల ఏర్పాటు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి దృష్టి పెట్టి పని చేయాలన్నారు.ట్రైబుల్ యూనివర్శిటీని త్వరగా ప్రారంభిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆయా ప్రాంతాల్లో మావోయిస్టు కార్యకలపాలు అదుపులోకి వచ్చినట్లు హోంశాఖ నివే దికలు తెలుపుతున్నాయన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ట్రైబల్ ప్రాంతాల్లో గిరిజనులకు పూర్తి రిజర్వేషన్‌ను ఇచ్చినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో గిరిజనులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు,వారి జీవన ప్రమాణాలకు ప్రభుత్వం కచ్చితంగా పెంచుతుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు,పాఠశాలలు,ఇతర మౌలిక వసతుల కల్పనపై కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్ళాల్సిన అంశాలపై సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నామన్నారు.ఇందుకు అధికారులు బాధ్యతాయుతమైన సహకారాన్ని అందివ్వాలన్నారు..ఆర్వోఎఫ్ఆర్‌పట్టాలు ఉన్న గిరిజన రైతులకు రైతు భరోసా వర్తింపచేసామన్నారు.వ్యవసాయానికి సాగుబడికి గిరిజనులకు ఏడాది రూ.13500లు అందిస్తున్నా మన్నారు. దీని ద్వారా వారు సంప్రదాయక పంటల సాగుతో పాటుగా, మార్కెట్ డిమాండ్ వున్న పంటలను ఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు. గిరిజన ప్రాంతాల్లో రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు,విత్తనాన్ని అందించడంతో పాటుగా ఎరువులు,పురుగుమందులు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులోకి వస్తాయన్నారు,గిరిజనుల ఉత్పత్తులతో పాటుగా, పంటలకు గిట్టుబాటు ధరను కల్పిస్తున్నామన్నారు.మార్కెటింగ్ సదుపాయాన్ని పెంచుతున్నామన్నారు. గిరిజన భూముల్లో సాగునీటి వసతిని కల్పిస్తున్నామన్నారు.వారి భూముల్లో బోర్లు వేసి,పంటల సాగుకోసం కార్యచరణకుడా రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తూ ముందుకు వెళ్తామన్నారు.ఆసరా,చేయూత,అమ్మఒడి,విద్యాదీవెన తదితర పథకాలతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామన్నారు.31,155 ఎకరాల డీకెటీ పట్టాలను 19,99మంది ఆదివాసీలకు అందజేసినట్లు వివరించారు.గిరిజనులకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కల్పన చేసామన్నారు.గ్రామ సచివాలయాల్లో ఉద్యోగాలు ≫2



### ఎన్‌సిపి అధ్యక్ష పదవికి
# పవార్ గుడ్‌బై

**ముంబయి, మే 2:** ఎన్‌సిపి అధ్యక్ష పదవికి శరద్‌పవార్ రాజీనామా చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ తాను పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నానని పవార్ స్పష్టం చేశారు. దీంతో, ఆపార్టీ కార్యకర్తలు పవార్‌కు మద్దతుగా పెద్ద పెట్టున నినాదాలుచేశారు. పవార్ రాజీనామా పట్ల ఎన్‌సిపి కార్యకర్తల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాజీనామాను వెనక్కి తీసుకోవాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ దశలో తాను అధ్యక్ష పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నానని, రాజకీయాల నుంచి తప్పుకోవడంలేదని పవార్ వివరణ ఇచ్చారు. 82 యేళ్ల శరద్‌పవార్ తన జీవిత చరిత్ర పుస్తకం రెండో ఎడిషన్ విడుదల సందర్భంగా ఈ ప్రకటన చేశారు.

ఇటీవల ఎన్‌సిపిలో అంతర్గత కుమ్ములాటలు ఎక్కువయ్యాయన్న ప్రచారం జరుగుతోంది. శరద్‌పవార్ సోదరుడి కుమారుడు అజిత్‌పవార్ పార్టీపై తిరుగుబాటుకు ≫2

# ఉత్తరాంధ్రను 'ఉత్తమ ఆంధ్ర'గా మారుస్తాం



### చంద్రబాబువి రాజకీయ శంకుస్థాపనలు : రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్
### రజనీ-చంద్రబాబు విషయంలో చేసిన వ్యాఖ్యలు సబబేనన్న మంత్రి

**విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త :** ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దుతాం, చంద్రబాబు నాయుడు 14యేళ్ల తన పాలనలో ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిద్దానన్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామాయపట్నం పోర్టుకి భోగాపురం ఎయిర్‌పోర్ట్ టుకు తానే శంకుస్థాపన చేశానని డబ్బాలు కొట్టుకుం టున్న చంద్రబాబు ఇవైనా అసత్యాలు మానుకోవాలి అని మంత్రి హితవు పలికారు. 2019లో ఎన్నికల నోటిఫికేషన్‌కు కేవలం నెల రోజులు ముందు శంకు స్థాపన చేసి బాబు చేతులు దులుపుకున్నాడు. భోగా పురం ఎయిర్‌పోర్ట్‌లోని సర్వేకి సంబందించిన 40ఎకరాల భూమి కోర్టు వివాదాల్లో ఉండగా ఆయన ఏవిధంగా శంకుస్థాపన చేశాడని అమర్నాథ్ ప్రశ్నించారు. అలాగే రామాయపట్నం పోర్టుకు ఎటువంటి క్లియరెన్సు రాకపోయినా 40 ఇయర్స్ ఇండస్ట్రీఅని చెప్పుకుంటున్న చంద్రబాబు ఏ విధంగా శిలాఫలకం వేశారని ఆయన ప్రశ్నించారు. శిలాఫ లకం, తాపీ మేస్త్రీ ఉంటే పోర్టు నిర్మాణం జరిగిపో తుందా అని అమర్నాథ్ ఎద్దేవా చేశారు భోగాపురం ఎయిర్‌పోర్టు రన్వేకి సంబంధించిన స్థల వివాదాలు అన్నింటిని పరిష్కరించి శంకుస్థాపన చేసిన మరు సటి రోజు నుంచే పనులు ప్రారంభించే విధంగా జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారంటే ఆయన వాస్తవికతకు ఎంత దగ్గరగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవాలని అమర్నాథ్ అన్నారు. 14ఏళ్లలో ఉత్తరాంధ్రకు ఏ మేలు చేయని చంద్రబాబునాయుడు జరుగుతున్న అభివృద్ధిని చూసి కడుపు మండి ఆర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ కన్నా ఉత్తరాంధ్ర రాయల సీమ జిల్లాలు వెనకబడి ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయాలని శ్రీకృష్ణ కమిషన్ చెప్పింది ఆ సమయంలో ముఖ్యమంత్రి ఆయన చంద్రబాబు ఉత్తరాంధ్రను ఎందుకు పట్టించుకోలేదని అమర్నాథ్ ప్రశ్నించారు.

**చేసేదే చెప్తాం...చెప్పేదే చేస్తాం:** జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రామాయపట్నం పోర్టు భోగాపురం ఎయిర్‌పోర్ట్ మూలపేట పోర్టు ఆదానీ డేటా సెంటర్ వంటి అనేక బృహత్తర ప్రాజెక్టులను ప్రారంభిస్తామని చెప్పారు. ఆ ప్రకటనలకు జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు వాస్తవ రూపం కల్పిస్తున్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులను మానవ వనరులను సద్వినియోగంచేసుకుంటూ, 4,265 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మూలపేట పోర్టుకు ≫2

# సిఎం జగన్‌తో బాలినేని భేటీ

### తిరిగి కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీలో కీలకమైన పదవికి రాజీనామా చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని సీఎం జగన్ తన కార్యాలయానికి పిలిపించారు. బాలినేనికి రెండవ దశ మంత్రివర్గంలో చోటు దక్కని దగ్గర నుంచి అసంతృప్తితో ఉంటున్నారు.అయితే సీఎం జగన్ ఆయనతో సంప్రదింపుల అనంతరం తిరుపతి, కడప, నెల్లూరు జిల్లాల వైకాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ కోఆర్డినేటర్ బాధ్యతలను అప్పగించారు.ఆ తరువాత ఆయన మిన్నకున్నా పార్టీలో తనపై కొన్ని ప్రతికూలశక్తులు పనిచేస్తున్నాయనే అసహనంతో ఉన్నారు.ఇటీవల సీఎం జగన్ మార్కాపురం పర్యటన సందర్భంలో స్వాగతం చెప్పేందుకు వచ్చిన ఆయన వాహనాన్ని సెక్యూర్టీ సిబ్బంది నిలిపివేసి, నడిచి వెళ్లాలని సూచించారు.దీంతో ఆయన తీవ్ర అసంతృప్తి వెనుదిరిగి వెళ్లిపోయారు.దీంతో సీఎం జగన్ ఆయనను తిరిగి సభకు రప్పించారు.ఈ క్రమంలో బాలినేని ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలపై బహిరంగంగానే మండిపడుతున్నారు. ఉన్నట్లుండి మూడు రోజుల కితం బాలినేని ప్రాంతీయ కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేసారు. ఆయనను తాడేపల్లి రావాలని పార్టీ వర్గాలు రావాలని పిలిచినా స్పందించలేదు.ఈ నేపథ్యంలో స్వయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిలుపు మేరకు ఆయనతో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం సమావేశమయ్యారు.పార్టీలో తన ప్రాధాన్యతను తగ్గించే రీతిలో కొందరు చేస్తున్న ప్రయత్నాల పట్ల బాలినేని ఈ సమావేశంలో సీఎం జగన్ వద్ద తీవ్రఆవేదనతో చెప్పినట్లు సమాచారం.



ఉమ్మడి ప్రకాశంజిల్లాల్లో, పార్టీలో తన ప్రాధాన్యతను తగ్గించే విధంగా ఎవరు చేస్తున్నారనే అంశంపై సీఎం జగన్‌కు బాలినేని ఫిర్యాదు చేసారంటున్నారు.ఈ ప్రయత్నాలన్ని మీకు తెలిసి జరుగుతున్నాయా? మీ దృష్టిలో ఉండి పట్టించుకోవడం లేదా? అని బాలినేని సీఎం జగన్‌తో వ్యాఖ్యానించినట్లు సమాచారం. వ్యతిరేక వర్గాలను ప్రోత్సహిస్తున్నారనే బాలినేనిపై వ్యతిరేక వర్గాలు ఫిర్యాదు చేయడం వెనుక ఎవ్వరు ఉన్నారని ఆయన సీఎంతో జగన్ దగ్గర ప్రస్తావించినట్లు సమాచారం.అయితే బాలినేని సీఎంజగన్ సముదాయించి,మీరు ఈ నిర్ణయం తీసుకోవడం సరికాదని,పరిస్థితులు చక్కదిద్దుతానని ఆయనకు నచ్చచెప్పినట్లు ≫2



# రాహుల్‌కు గుజరాత్ హైకోర్టు షాక్

### పరువు నష్టం కేసులో తాత్కాలిక స్టేకు తిరస్కృతి

**న్యూఢిల్లీ, మే 2:**రాహుల్‌గాంధీకి క్రిమినల్ పరువు నష్టంకేసులో గుజరాత్ హైకోర్టు షాక్ ఇచ్చింది.మోడీ ఇంటిపేరుతో చేసిన వ్యాఖ్యలపై నమోదయిన పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్ష తీర్పుపై స్టేవిధించాలని కోరుతూ దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు తాత్కాలిక స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. సూరత్‌లోని దిగువకోర్టు రాహుల్‌పై పూర్ణేష్ మోడీ అనే బిజెపినేత దాఖలుచేసిన క్రిమినల్ పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంగతి తెలిసిందే. దీనిపై జిల్లాకోర్టు, ఆపై హైకోర్టులో అప్పీలు దాఖలుచేసిన రాహుల్ గాంధీకి హైకోర్టు తాత్కాలిక స్టే మంజూరుకు నిరాకరించింది. గాంధీ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ అత్యవసర విచారణ జరిపి తుది ఉత్తర్వులు జారీచేయాలని లేదా తాత్కాలిక స్టే ఉత్తర్వులు అయినా మంజూరుచేయాలని కోరారు. అయితే జస్టిస్ హేమంత్‌ప్రచ్ఛక్ తన ఉత్తర్వుల్లో ఈపరిస్థితుల్లో ఎలాంటి తాత్కాలిక ఉత్తర్వులు జారీచేయలేమన్నారు. రికార్డులు, ప్రొసీడింగ్స్ పరిశీలన తర్వాత ≫2

### మూడంచెల తనిఖీలు ఉన్నా..
# భద్రతపై అనుమానాలేనా!?

### తిరుమలకొండపై ఉగ్రవాదుల కదలిక పుకార్లు మాత్రమే!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల క్షేత్రంపై దేవదేవుడు వేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతతో బాటు, ప్రతిరోజూ కొండపైకి వస్తున్న లక్షమంది భక్తుల రక్షణకు మూడంచెల తనిఖీలు చేస్తున్నా అనుమానితుల కదలికలపై వచ్చే పుకార్లు భద్రత విభాగాలను ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. మన భద్రతపై మనవాళ్ళల్లోనే ఉన్న అనుమానం వీడటంలేదు. తిరుపతి అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం నుంచి జిఎన్‌సి టోల్‌గేట్, ఆనందనిలయం పరిసరాల వరకు వేలసంఖ్యలో ఉన్న నిఘానేత్రాలు, అదనంగా వేలసంఖ్యలో ఉన్న పోలీసు,నిఘాభద్రత విభాగం,ఆక్టోపస్ బలగాలు, ఎస్‌పిఎఫ్ సిబ్బందితోబాటు టిటిడి సెక్యూరిటీ సిబ్బంది అనుక్షణం అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నా చిన్నపాటి అలజడి జరిగితే హడావిడి కనిపిస్తుంటుంది. సోమవారం రాత్రి తిరుపతి జిల్లా పోలీసువిభాగానికి చేరిన మెయిల్‌కు తిరుమలలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో ఉన్నఫళంగా భద్రత విభాగాలు మరింత అప్రమత్తమయ్యాయి. భక్తులు బసచేసే యాత్రికుల వసతి సముదాయాలు(పిఎసి 1,2,3) చోట్ల, సిఆర్ఒ, ఆలయం పరిసరాలు, ఆలయానికి సమీపంలోని అర్చకనిలయం పరిసరాలను జల్లెడపట్టారు. కొండపై 24గంటలూ అప్రమత్తంగా వ్యవహరించే కమాండ్ కంట్రోల్ కేంద్రంలో కెమెరాల పనితీరును గమనించారు. ఏకధాటిగా ఏప్రిల్ 30వతేదీ ఆదివారం రాత్రి నుంచి మే 1వతేదీ సోమవారంరాత్రి వరకు జిఎన్‌సి టోల్‌గేట్ ,సిఆర్ఒ,ఆలయం ముందు భాగం, మాఢవీధుల్లోని పరిసరాలు, అన్నప్రసాద భవనం ప్రాంతాల్లోని సిసికెమెరాల ఫుటేజీలను మరోసారి



డిఐజి అమ్మిరెడ్డి

వెనక్కుతీసి నిశితంగా గమనించారు. అయితే ఎక్కడా కూడా అనుమానితుల కదలికలు లేరనే నిర్ధారణకు వచ్చి భద్రత దళాలు బెదిరింపు మెయిల్ సమాచారంగా ధృవీకరించారు. కొంతసేపటికే తిరుమలలోని భక్తులు, భద్రత బలగాలు ఉత్కంఠ నుంచి తేరుకున్నారు. ఈ నకిలీ మెయిల్ ఉత్తరభారతదేశం నుంచి పోలీ సులకు అందినట్లు తెలుస్తోంది. అయితే ఈ మెయిల్ ఎవరు, ఎందుకు పంపారనేకోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.2018లో శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో తమిళనాడు చెన్నై నుంచి తీసుకువచ్చిన గొడుగులఊరేగింపులో ఉగ్రవాదులు కదలికలుండటం,అప్రమత్తమైన తమిళనాడు, చిత్తూరుజిల్లా పోలీసులు పుత్తూరులో ఉగ్రవాదులను పట్టుకోవడం జరిగిన విషయం తెలిసిందే.

**అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్నా...** ≫2

# 16 మంది అంతర్‌రాష్ట్ర ఎర్రస్మగ్లర్లు అరెస్టు

### రూ.40లక్షల విలువైన ఎర్రదుంగలు స్వాధీనం

**చిత్తూరు, మే 2 ప్రభాతవార్త:** చిత్తూరు వెస్ట్ సర్కిల్ పోలీసులు సోమవారం అక్రమంగా తరలివెళ్తున్న 40 లక్షల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలను పట్టుకొని 16 మంది అంతర్‌రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లింగ్ ముఠా సభ్యులను అరెస్టు చేశారు. తిరుపతి శేషాచలం అడవుల నుండి భారీ ఎత్తున ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని వచ్చిన సమాచారంతో ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎస్ఇబి ఎఎస్పీ శ్రీలక్ష్మి పర్యవేక్షణలో చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తి నేతృత్వంలో చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్‌ఛార్జీ ఇన్స్‌పెక్టర్ భాస్కర్, గుడిపాల ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది ఎర్రదుంగలు, దొంగలను పట్టుకొన్నారు. చెన్నై-బెంగళూరు రోడ్డులో ఎంసిఆర్ క్రాస్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా చిత్తూరు నుండి చైన్నై వైపుకు అతివేగంగా ఒక వాహనం ≫2



మంగళవారం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న వైవి సుబ్బారెడ్డి, అధికారులు

# నేడు ముఖ్యమంత్రి భోగాపురం పర్యటన

### అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన

**విజయనగరం (భోగాపురం), మే2 ప్రభాతవార్త:** జిల్లా చరిత్రలో మరుపురాని రోజు ఇది. జిల్లాను ప్రగతి పథాన పరుగులు పెట్టించే, అత్యంత ప్రతిష్టాత్మకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి బుధవారం ఉదయం శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటుగా తారకరామ తీర్థసాగర్ జలాశయ ప్రాజెక్టు పెండింగ్ పనులకు, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు. వీటికి సంభందించి భోగాపురం సమీపంలోని సవరవల్లి వద్ద శిలాఫలకాల ఆవిష్కరణ అనంతరం,అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి పర్యటనకోసం జిల్లాయంత్రాంగం విస్తృత ఏర్పాట్లుచేసింది.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ≫2



# మీడియాకు స్వీయ నియంత్రణ అవసరం

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

10లో

వార్త

వ్యక్తి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు, హృదయం.

-గాంధీజీ

# భాగ్యనగర వాసుల బాధలు!

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని పాలకులు శక్తివంచన లేకుండా కృషిచేస్తుంటే మరోపక్క కొందరు రాజకీయనేతలు మరికొందరు దళారులు, ఇంకొందరు అవినీతి అధికారులవల్ల పరిస్థితి రాను రాను దారుణంగా తయారవుతున్నది. దక్షిణాదిదేశంలోనే స్థానికసంస్థలకు ఆదర్శంగా ఉండాల్సినకార్పొరేషన్ పరిస్థితి రానురాను దిగజారుతున్నదనే ఆవేదన వ్యక్తమవుతున్నది. ఒకపక్క రోడ్లు వెడల్పు పేరుతో ఇళ్లు కూలగొడుతుంటే మరోపక్క రోడ్లను ఆక్రమించుకుంటూ ఇష్టానుసారంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. కార్పొరేషన్ నుంచి అనుమతి పొందిన ప్లాన్‌లో నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఎన్నో చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లుచేసి అమ్ముకున్నారు. చివరకు మురికికాల్వలను కూడా వదిలిపెట్టలేదు. డ్రైనేజీ సైజులు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇస్తున్నారు. దీంతో మురుగునీరు పట్టక పైపులుపగిలి రోడ్లపైకి ప్రవహిస్తుంది. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, ఫ్లూవంటి అంటువ్యాధులకే కాకుండా డెంగ్యూలాంటి విషజ్వరాలు కూడా పెరిగిపోతున్నాయి. వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు చెప్పుకున్నప్పటికీ ఏమేరకు క్షేత్రస్థాయిలో చేరుకుంటున్నాయో ఒకసారి నగరపరిస్థితి పరిశీలిస్తే చెప్పకనే చెబుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా మారిన వాతావరణ పరిస్థితుల్లో ఒకేసారి ఒక ప్రాంతంలో కొన్ని నిమిషాల్లోనే కుండపోత వర్షంకురవడం,జలమయం కావడం,చకచకా జరిగిపోతున్నది. ఈ పరిస్థితికి అను గుణంగా అధికారులు తమప్రణాళికను మార్చుకొనిఅమలు చేయలేకపోతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా మ్యాన్‌హోల్స్ సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయి.మొన్న, నిన్న పడినవర్షాలకు ఇద్దరుప్రాణాలు కోల్పోయారు.పాలకొను వెళ్లినవారేదిల్లీ చిన్నారి మ్యాన్‌హోల్‌లోపడి ప్రాణాలు వదిలింది. అలాగే మరొక కానిస్టేబుల్ విద్యుత్ స్తంభానికికున్న కరెంట్ షాక్‌తో అసువులు బాశారు. మ్యాన్‌హోల్స్‌లో ఇలాప్రాణాలు కోల్పోవడం మొదటిసారికాదు. వర్షంపడుతుందంటేనే మ్యాన్‌హోల్స్ సమస్యలతో నగరవాసులు బెంబేలెత్తుతున్నారు. మురుగునీరు నిర్వహణకు యేటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. ప్రత్యేకంగా మ్యాన్‌హోల్స్ శుభ్రపరిచేందుకు మినీ,భారీ ఎయిర్‌టెక్ యంత్రాలను అద్దెకు తీసుకొని నడుపుతున్నారు. వీటికి దాదాపు యేడాదికి పదికోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నట్లు అధికార వర్గాలే చెబుతున్నాయి. ఇక నాలాలపై ఆక్రమణల గూర్చి ఎంత తక్కువగా వర్ణిస్తే అంతమంచిదేమో. ఈ నాలాలపై దాదాపు పదివేలవేల ఆక్రమణ నిర్మాణాలు జరిగినట్లు అధికారులే గుర్తించాయి.వీటిని తొలగించడం కంటే కొత్తగా నాలాలను నిర్మించడం మంచిదని అనేక తర్జన భర్జనల అనంతరం నిర్ణయానికివచ్చారు. నిధుల కొరతతో అది ఏమాత్రం ముందుకు సాగలేదు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు కూడాపెరిగిపోతున్నాయి. నగరంలో ప్రస్తుతందాదాపు రెండువేల ఎమ్ఎల్డీ మురుగునీరు ఉత్పత్తి అవుతున్నది. ఇందులో ప్రస్తుతం యాభైశాతం కూడా శుద్ధిచేయలేకపోతున్నట్లు అధికారిక సమాచారం. నగరంలో అనేకప్రాంతాల్లో నాలాలు, డ్రైనేజీలు కలిసిపోయాయి. ఫలితంగా చిన్నచిన్నవర్షాలకే నగరవాసుల జీవనం అస్తవ్యస్తమవుతున్నది. హైదరాబాద్ నగరపాలన సంస్థకు సుదీర్ఘ చరిత్రఉంది.1859వరకు హైదరాబాద్‌కు ప్రత్యేక పరిపాలనసంస్థ అంటూ ఏమీలేదు.మొదటిసారిగా మహమ్మద్ కులీకుతుబ్ షాహీ కాలంలో పదివరకు కిలోమీటర్ల విస్తీర్ణంలో చార్మినార్‌ప్రాంతంలో పన్నెండు మహల్లాలు (మండలాలు) విభజించారు. ఒక్కొక్క మహల్లాలో వీధికి ఇరువైపులా వెయ్యి ఇళ్లచొప్పున పన్నెండువేల ఇళ్లు నిర్మించారు.నగరపాలనకు అవసరమైన ఉద్యోగాలు,పాఠశాలలు,ప్రార్థనా మందిరాల నిర్మాణంతోనే ప్రారంభమైంది. నగరపోలీసు కమిషనర్‌కు ఛీఫ్‌మెజిస్ట్రేట్ మున్సిపల్ కమిషనర్ అధికారాలు అప్పగించారు. 1934లోప్రజలు పాలకమండలిని ఎన్నుకునే అవకాశం కల్పించారు.దీంతో సిటిజన్ కౌన్సిల్ ఆవిర్భవించింది.కానీ 1942లో ప్రభుత్వ అధికారులకు, పాలకమండలికి మధ్య వివాదం ఏర్పడడంతో కౌన్సిల్‌ను రద్దుచేసిపాలనా బాధ్యతలను అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత 1957లో సికింద్రాబాద్‌ను హైదరాబాద్‌లో కలిపి మున్సిపల్ డివిజన్‌తో కార్పొరేషన్ అవతరించింది.అలా అంచెలంచెలుగా ఎదుగుతూ 150 డివిజన్‌లతో దేశంలోనే పెద్ద కార్పొరేషన్‌గా గుర్తింపు తెచ్చుకున్నది. అయితే భాగ్యనగర అభివృద్ధికి ఆదినుంచి ఎప్పటికప్పుడు కొందరు దళారులు మోకాలొడ్డుతూనే ఉన్నారు. సమర్థులైన అధికారులను పాలకులు నియమించినా వారిని క్షణాలమీద బదిలీ చేయించగలిగిన సందర్భాలున్నాయి.అక్రమ నిర్మాణాలు,నాలాల ఆక్రమణలు ఒక్క రోజులో మూడోకంటికి తెలియకుండా జరిగేవికావు. కళ్లెదుట అంతంత భవనాల నిర్మాణం అవుతుంటే వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏంచేస్తున్నట్లు? వారిపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకంజవేస్తున్నారో అర్థంకాదు. ఇప్పటికైనా పాలకులు ఉన్నవాళ్లను, 'హెచ్చరికలతో' కాకుండా ఈ ఆక్రమణలను అడ్డుకట్టవేసేందుకు చర్యలుచేపట్టాలి. గ్రామాల్లో నెలకొన్నపరిస్థితుల దృష్ట్యాహైదరాబాద్‌కు వలసబాటలు పెరిగిపోతున్నాయి.2011జనాభా లెక్కలప్రకారందాదాపు రెండు లక్షలవరకు ఉంది.ఇప్పుడది అనధికారకంగా కోటి యాభై లక్షలవరకు ఉండవచ్చని అంచనా. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యుడిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



హైసెన్‌బర్గ్

# ప్రజావాక్కు



## సున్నితత్వం చూపిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రభుత్వానికిసమస్యపట్ల అవగాహన,పరిష్కారంపట్ల చిత్తశుద్ధి, స్పందించేగుణంలో సున్నితత్వంఉంటేనే సుపరిపాలనసాధ్యం. నేడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఒక నూతన విధానం ఎంతో ప్రశంసనీయం. పదవ తరగతి దాటిన విద్యార్థులకు దరఖాస్తుతో సంబంధం లేకుండానే కులధ్రువీకరణ పత్రాలు అందచేయడం ఒకమంచి ప్రయత్నం. సున్నితమైన స్పందనకు నిదర్శనం.పైకిచిన్నవిషయంగా కనబడుతున్నా, కులధ్రువీకరణ పత్రాలుసంపాదించడానికి ఆయా వర్గాలు, ప్రత్యేకించి పేదలు, ఆదివాసీలు, దళితులు ఎంత కష్టపడాల్సి వస్తుందో చెప్పనలవి కాదు. పదవ తరగతి, ఇంటర్మీడియేట్, డిగ్రీ పూర్తి చేసి పై చదువు కోసం దరఖాస్తు చేస్తే కులధ్రువీకరణ పత్రం జత చేయడం తప్పనిసరి. ఒకవైపు జాయిన్ అవ్వాల్సిన సమయం దాటిపోతోంది. మరోవైపు ఎప్పటికీ సంబంధిత కార్యాలయం నుండి ఉలుకూపలుకు ఉండదు. ఫైల్ సులభంగా కదలదు. కదలించుకోగల శక్తిపేద కుటుంబానికి ఉండదు. వెరసి పాస్ అవ్వడం కన్నా ఆయా పత్రాలు పొందడం పెద్ద గగనం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## ఉద్యోగాల రోస్టర్ జాబితాల్లో వ్యత్యాసాలు!

గురుకుల నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించి 9210 పోస్టులకు9రకాలపరీక్షలకు గురుకులనోటిఫికేషన్ జారీ చేశారు. గత సంవత్సరం నుండి జాప్యం చేసి ఏప్రిల్ ఐదో తేదీన ప్రకటనలు జారీచేశారు. ఏప్రిల్ 12నుండి వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ 17నుండి గురుకుల డిగ్రీకళాశాల, జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులకు, 24నుండి ఆర్ట్,క్రాఫ్ట్, లైబ్రరీ, మ్యూజిక్,పి.డి, పి.జి టిపోస్టులకు 28 నుండి టి.జి.టి పోస్టులకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది. అన్ని రకాల ఉద్యోగ పరీక్షలకి భిన్నంగా బాలికల గురుకుల బాలుర గురుకుల అని వేర్వేరు కళాశాలలు, పాఠశాలలు ఉండడం వల్ల సర్వీస్ సబార్డినేట్ రూల్స్ 22ఏ ప్రకారం బాలిక గురుకులాల్లో స్పెషల్ కోటాలో కేవలం మహిళా అభ్యర్థులకు అవకాశం కల్పించారు.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

## తస్మాత్ జాగ్రత్త

ఏఆదాయం లేని వారికి, వయోవృద్ధులకు, ఒంటరి మహిళలకు కెసిఆర్ పెన్షన్ రూపంలో డబ్బులు ఇస్తుంటే నిత్యావసర ధరలను పెంచుతూ కెసిఆర్ ఇస్తున్న డబ్బులని మోడీ తీసేసుకుంటున్నారు.కెసిఆర్ ఇచ్చేవారయితేమోడీ తీసుకునే వారు. తీసుకునే వారికి ఓటువేస్తే కెసిఆర్ పథకాలన్నీ రద్దు అవుతాయి. ప్రజలు మళ్లీ పేదరికంలోకి వెళిపోతారు.

-మిథునం, హైదరాబాద్

## పిల్లలకు విలువలు నేర్పండి

వేసవి సెలవుల్లో పిల్లలందరూ సేద తీరేందుకు బావులు, చెరువులలో ఈతకు వెళ్లేటప్పుడు ప్రమాదాలు జరిగేఅవకాశం ఉండడంవలన తల్లిదండ్రులందరూ అప్రమత్తంగా ఉండండి. అలాగే మైనర్ పిల్లలకి వాహనాలు ఇవ్వకండి.చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంచండి. సెల్‌ఫోన్లలో ఆటలు కాకుండా, శారీరక శ్రమకలిగించే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వం డి. తద్వారా క్రీడాస్ఫూర్తి పెరిగి ఒత్తిడికి దూరంగా ఉండేటట్లు నేర్పండి. సంబంధాలుతెలియచేయడానికి నాన్నమ్మ,అమ్మమ్మలుఉండేగ్రామాలకు తీసుకువెళ్లండి.మంచి విలువలు తెలి యచేసే పుస్తకాలు చదివించండి. విహార యాత్రలకు తీసుకు వెళ్లండి.వీలైనంత వరకు పిల్లలతో గడపడానికి ప్రయత్నించండి. జీవితం అంటే కేవలం డాక్టర్లు, ఇంజినీర్లు అనే భావననుండి ముందు తల్లిదండ్రులు గ్రహించి పిల్లలకి మంచి వ్యక్తిత్వం నేర్పండి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

## పడకేసిన పురపాలన!

చేసిన పనులకు బిల్లులు రాక కొన్ని పట్టణాల్లో అసలు పనులే చేయక కొన్ని పట్టణాల్లో పురపాలక మండలి సమావేశాలు రసాభసగా మారుతున్నాయి. ప్రజలకు మొహం చూపించలేకపోతున్నామని వార్డ్ కౌన్సిలర్లు సమావేశాల్లో వాపోతున్నారు. పాలకపక్షం సభ్యులే గళంవిప్పితే మీడియా ద్వారా వాస్తవాలు తెలుస్తున్నాయి.అదే ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నిస్తే నిబంధనలకు వ్యతిరేకంగాపోలీసుల చేతబయటకు గెంటేస్తున్నారు. గ్రామపంచాయతీల్లో పరిస్థితి మరింత అధ్వానంగాఉంది.నిధులు లేక చాలా గ్రామాల్లో వీధి దీపాలు కూడా వెలగని దుస్థితి నెలకొంది. తాగునీటి సరఫరావ్యవస్థకూడా అస్తవ్యస్తంగా మారింది. ఎమ్మెల్యేలు గ్రామాలకు వస్తే ప్రజలు ఛీ కొడుతున్నారు. అంటించిన స్టిక్కర్లు కుక్కలు పీకుతున్న ఘటనలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. పరిస్థితి చేయిదాటిపోవడంతో మంత్రులు బెదిరింపులకు దిగుతున్నారు. బాధ్యతలేని పాలకులతో ప్రజలకు నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కల్వర్ట్‌ల నిర్మాణాలు చేపట్టాలి

చాలాచోట్ల కల్వర్ట్‌ల నిర్మాణాలు నత్తనడకన కొనసాగుతున్నాయి. కల్వర్ట్‌ల నిర్మాణం ఆలస్యంగా జరగడం వల్ల ఇలాంటి మార్గాలగుండా ప్రయాణం చేసేవారు అవస్థలకు గురవుతున్నారు. నిదానంగా పనులు జరుగుతున్న కల్వర్ట్‌ల పనులు వేగంగా జరిగేటట్లు గుత్తేదారులను ఆదేశించాలి. ప్రజలకు జరుగుతున్న అసౌకర్యాన్ని సంబంధిత అధికారులు గ్రహించి, కల్వర్ట్‌ల పనులలో నాణ్యతతో శరవేగంగా జరిగేటట్లు చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అలంకార ప్రాయంగా బిసి కమిషన్‌లు!

**బిసి సంక్షేమం, అభివృద్ధిపై బేరీజు వేయడానికి జనాభా లెక్కల సేకరణలో భాగంగా ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి బిసి జనాభా గణన నిర్వహించాలి. బిసిలపై దాడులు జరిగినప్పుడు బిసి కమిషన్‌లు సుమోటోగా కేసు నమోదు చేసి విచారించి, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. రిజర్వేషన్ ఫలాలు బిసిలలోని అన్ని కులాలవారికి సమానంగా అందించడానికి గాను బిసికులాల కేటగిరిల విభజనకు నియమించిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను త్వరితంగా తెప్పించి అమలు చేయాలి.**



అన్నవరపు బ్రహ్మయ్య

కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలలో ఏర్పాటు చేసిన బిసి కమిషన్‌లు అలంకారప్రాయంగా, అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు బిసిలను మోసగించడానికి ఉపయోగపడే కేంద్రాలుగా పనికి వస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు మేరకు కేంద్రప్రభుత్వంతోపాటు రాష్ట్రాలలో శాశ్వత బిసి కమిషన్‌లు ఏర్పడినా ఆచరణలో ఆయా కమిషన్లు బిసిలకు ఎటువంటి ప్రయోజనాన్ని కలిగించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం బిసి కమిషన్‌లు బిసిల సంక్షేమానికి సంబంధించి చేసే సిఫార్సులకు చట్టబద్ధత లేకపోవడమే. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బిసిల సంక్షేమానికి సంబంధించి 1950లో కాకా కలేల్కర్ కమిషన్, 1970లలో బి.పి మండల్ కమిషన్ అనే రెండు వెనుకబడిన తరగతుల కమిషన్‌లు ఏర్పాటయ్యాయి. మొదటి బిసి కమిషన్ కాకా కలేల్కర్ కమిషన్‌ను 1953లో కాకా కలేల్కర్ అధ్యక్షతన ఏర్పడింది.ఈకమిషన్ 1955,మార్చి 30వ తేదీన నివేదిక అందచేసింది. దేశవ్యాప్తంగా 2,399వెనుకబడిన కులాలుండగా, అందులో జనజీవన స్రవంతిలో సంప్రదాయ వృత్తులు నిర్వహించే కులాలు 837 ఉన్నట్టు పేర్కొంది. బిసి సంక్షేమానికి సంబంధించి అనేక సూచనలు చేసింది.ప్రధానంగా అన్నిరకాల వృత్తి, ఉద్యోగాలలో బిసిలకు 70రిజర్వేషన్లు కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వపరమైన ఉన్నత ఉద్యోగాలలో అంటే క్లాస్-1ఉద్యోగాలలో 25శాతం, క్లాస్-2లో 33.5 శాతం, క్లాస్ 3-4 ఉద్యోగాలలో 40 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నివేదికను అందచేసింది. అయితే ఆ నివేదికలో కనీసం ఒక్కసిఫార్సును కూడా అమలు చేయకుండా ఆ కమిషన్ నివేదికను ప్రభుత్వాలు బుట్టదాఖలు చేశాయి. రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ 1979లో బి.పి మండల్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది. ఈ కమిషన్ ఒబిసిలకు ఉద్యోగాలు, విద్యలో 27శాతం రిజర్వేషన్‌తోపాటు రాజకీయంగా కూడా చట్టసభలలో ఒబిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని, ప్రమోషన్లలో బిసిలకు రిజర్వేషన్ అమలు చేయాలనే తరహా అనేక సూచనలు చేసింది. 1990లో కేంద్రప్రభుత్వం కమిషన్ ప్రతిపాదనలను అమలు చేయాలని నిర్ణయించింది. మండల్‌కమిషన్‌ను అమలు చేయాలనే నిర్ణయంపై భారతదేశం అంతటా నిరసనలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత ఈ అంశాన్ని సుప్రీంకోర్టులో లేవనెత్తారు. ఈ కేసును తరచుగా ఇందిరా సాహ్నీ తీర్పు అని పిలుస్తారు. ఈ తీర్పులో సుప్రీంకోర్టు ఒబిసిలకు 27 శాతం రిజర్వేషన్‌ను సమర్థించింది. మండల్ కమిషన్ చేసిన సూచనల్లో కేవలం విద్యా, ఉద్యోగాల్లో మాత్రమే అమలు చేస్తూ మిగిలిన సూచలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బిసిలకు రక్షణ, సంక్షేమానికి సంబంధించి భారత రాజ్యాంగంలో నిర్దిష్టంగా ప్రస్తావించలేదు. కానీ దేశవ్యాప్తంగా వివిధ కులాలకు చెందిన నాయకులు, ప్రజలు తమను బిసి కులాల జాబితాలో చేర్చాలని, తమ విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేయడం, ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎటువంటి నిబంధనలు పాటించకుండానే ఆయా కులాల విజ్ఞప్తులను అంగీకరించడం చేస్తున్నాయి. ఆ తర్వాత బిసి కులాలకు చెందిన నేతలు ప్రభుత్వాల నిర్ణయాలను కోర్టులో సవాలు చేయడం,ఆ తర్వాత ఆయా కులాలను బిసిలుగా పరిగణించవచ్చునా? లేదా అనే విషయాన్ని నిర్ధారించడానికి కమిషన్‌లు నియమించడం ఆనవాయితీగా మారింది.ఇటువంటి స్థితిలో 1992లో సుప్రీంకోర్టులో దాఖలైన ఇంద్ర సాహ్నీ కేసు తీర్పు సందర్భంగా వెనుకబడిన తరగతుల ప్రయోజనాలు,రక్షణ, సంక్షేమం కోసం శాశ్వత సంస్థను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వెనుకబడిన తరగతుల జాబితాలో కొత్త కులాలను చేర్చడం, తొలగించడం వంటి అంశాలను కూడా ఈ సంస్థ పరిశీలించాలని కోర్టుపేర్కొంది. ఈ ఆదేశాలకు అనుగుణంగా పార్లమెంటు 1993లో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చట్టాన్ని ఆమోదించింది. నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌ని ఏర్పాటు చేసింది.వెనుకబడిన తరగతుల ప్రయోజనాలను





మరింత ప్రభావవంతంగా కాపాడేందుకు 2017లో 123వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టారు. రాజ్యాంగం (102, సవరణ చట్టం), 2018 ఎన్‌సిబిసిని రాజ్యాంగబద్ధం చేసింది. రాజ్యాంగంలోని కొత్త ఆర్టికల్ 338-బిని చేర్చింది. ఈ బిల్లు ఆగస్టు 2018లో రాష్ట్రపతి ఆమోదం పొంది నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి రాజ్యాంగ హోదాను అందించింది. ఈ కమిషన్ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేస్తుంది. నేషనల్ కమిషన్ ఫర్‌బ్యాక్‌వర్డ్ క్లాసెస్ రాజ్యాంగపరమైన విధుల విషయానికివస్తే సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడం, వారివెనుకబాటు పరిస్థితులను అర్థంచేసుకోవడం, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి సిఫార్సులు చేయడం వంటి అంశాలను ఆర్టికల్ 340లో ప్రస్తావించారు. 102వ రాజ్యాంగ సవరణ చట్టం కొత్త ఆర్టికల్ 338బి-342ఎలను చొప్పించింది. సవరణ ఆర్టికల్ 366లో కూడా మార్పులను తీసుకువస్తుంది. ఎన్‌సిబిసికి రాజ్యాంగపరంగా విస్తృత అధికారులు ఉన్నప్పటికీ అవి రికార్డులకే పరిమితం అవుతున్నాయి. చట్టం ప్రకారం సామాజికంగా భద్రతపరంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల వారికి సంబంధించిన అన్ని విషయాలలో కమిషన్‌కు దర్యాప్తు చేసే అధికారం ఉంది. పాత కాకా కలేల్కర్, బి.పి మండల్ బిసి కమిషన్‌కు బిసిలకు సంబంధించిన కేసులను విచారించే అధికారంలేదు. కానీ కొత్త కమిషన్ బిసిలకు సంబంధించి రిజర్వేషన్లతోపాటు అభివృద్ధి, ఇతర అంశాలకే సంబంధించి విచారించే అధికారం ఉంది. కొత్త ఎన్‌సిబిసికి వెనుకబడిన తరగతుల ఫిర్యాదుల విచారణ, పరిష్కారం చేయగల అదనపు విధిని అప్పగించారు.కమిషన్ బిసిల బాగోగులకు సంబంధించి రాష్ట్రపతికి ప్రతియేటా లేదా అవసరమైన సమయాలలో కమిషన్ నివేదికలను అందచేయాలి. రాష్ట్రపతి అటువంటి నివేదికలను పార్లమెంటు ముందు ఉంచుతారు. అటువంటి నివేదిక లేదా దానిలోని ఏదైనా భాగం,ఏదైనా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఏదైనా విషయానికి సంబంధించిఉంటే అటువంటి నివేదిక కాపీని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలి.సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి,పురోగతికి సంబంధించిన విధులను ఎన్‌సిబిసికి నిర్వర్తించాలి. ఆయా అంశాలకు సంబంధించిన కేసులకు కమిషన్ విచారించాల్సి ఉంటుంది. కేసులను విచారిస్తున్నప్పుడు కమిషన్‌సివిల్ కోర్టుకున్న అన్ని అధికారాలను కలిగి ఉంటుంది. కాని ఇప్పటివరకు ఆయా అంశాలకు సంబంధించిన కేసులను కమిషన్ విచారించడంలో శ్రద్ధ చూపడం లేదు. ఆర్టికల్ 342-ఎ ప్రకారం ఏదైనకులం వెనుకబడిన జాబితాలో చేర్చడానికి లేదా తొలగించడానికి కమిషన్ సిఫార్సు చేయవచ్చు. అయితే ఆ సిఫార్సులకు పార్లమెంటు సమ్మతిని తీసుకోవడం తప్పనిసరి. దాంతో ఈ అంశానికి సంబంధించి కమిషన్ నిర్ణయం చేసినా, పార్లమెంటు ఆమోదం లభించకపోతే కమిషన్ నిర్ణయంవల్ల ప్రయోజనం లేకుండాపోతున్నది.చట్టసభల అనుమతి తీసుకోవాలనే నిబంధన వల్లే రిజర్వేషన్లు అనేవి రాజకీయ పార్టీల ఎత్తుగడలకు వేదికగా మారాయి.కొత్త ఎన్‌సిబిసి చట్టంలో వెనుకబడిన తరగతులకు సంబంధించిన సామాజిక న్యాయం, విద్యా, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై కమిషన్ చేసే సిఫార్సులను ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధన లేదు. దాంతో కమిషన్ ఎంతో ఉన్నతంగా సిఫార్సులు చేసినప్పటికీ ప్రభుత్వాలు అమలు చేయకపోతే ఆ సిఫార్సులన్నీ బూడిదలో పోసిన పన్నీరు మాదిరి అవుతుంది. అంతేకాకుండా కమిషన్‌లో కూడా నిరాశ ఏర్పడుతుంది. ఎన్‌సిబిసి పేరుకు మాత్రమేరాజ్యాంగ హోదా. ఈహోదా కారణంగా కమిషన్ ఛైర్మన్,సభ్యులకు మర్యాదలు లభించడం మినహా ఆచరణలో బిసిలకు ఎటువంటి ప్రయోజనం లేదు. సుప్రీంకోర్టు తీర్పుతో ఏర్పడిన నేషనల్ బిసి కమిషన్ తోపాటు వివిధరాష్ట్రప్రభుత్వాలు కూడా రాష్ట్రస్థాయి బిసి కమిషన్‌లను ఏర్పాటు చేశాయి. వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన కమిషన్‌లు ఆయా రాష్ట్రాలలోని బిసిల సంక్షేమం, విద్యా, ఉద్యోగ, ఉపాధి అభివృద్ధికి కృషి చేయాలి. ఆయా రాష్ట్రాలలో ఏదైన కులం బిసి జాబితాలో చేర్చాలన్నా లేదా తొలగించాలన్నా రాష్ట్రాలలోని బిసి కమిషన్‌ల సూచనలు చేయవచ్చు.అయితే కమిషన్‌లు చేసే సిఫార్సులను కచ్చితంగా అమలు చేయాలన్న నిబంధన లేకపోవడం వల్ల రాష్ట్రాలలోని బిసి కమిషన్‌లు కూడా అలంకారప్రాయంగానే ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో బిసి కులాలకు నిజమైన ప్రయోజనం కలగాలంటే బిసికమిషన్లు చేసే సిఫార్సులను అధికారపార్టీల దయపై ఆధారపడి కాకుండా స్వేచ్ఛగా అమలు చేయాలి. బిసి కమిషన్‌ల సిఫార్సులకు చట్టసభల ఆమోదం పొందాలనే నిబంధన తొలగించాలి.బిసి కమిషన్‌లు అలంకారప్రాయంగా లేదా అధికారంలో ఉన్నరాజకీయ పార్టీలకుఆయుధంగా మారకూడదు. ●

# ప్రజల సమస్యలను పరిష్కరించే పాలనాక్షేత్రం!

డాక్టర్ తిరునహరి శేషు

హుస్సేన్‌సాగర్ తీరాన ఒకవైపు బుద్ధుడు మరొకవైపు అంబేద్కర్ మధ్యలో ఇండోపర్షియన్ శైలితో నిర్మాణమైన తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం ఏప్రిల్ 30న కొలువు తీరింది. చార్మినార్, బిర్లామందిర్, గోల్కొండ తర్వాత హైదరాబాద్ శిఖలో రాష్ట్ర సచివాలయం మరొక మణిహారంగా కనువిందు చేయబోతోంది. 28 ఎకరాల ప్రాంగణంలో 635 గదులు 30 సమావేశ మందిరాలు 24 చాంబర్‌లు ఆరు బ్లాక్స్‌తో దేశ పార్లమెంటు భవనానికి (సెంట్రల్ విస్టా) దీటుగా కొలువుతీరనున్న శ్వేతసౌధం తెలంగాణ ఆత్మగౌరవ కీర్తిపతాకంగా రాష్ట్ర సచివాలయం నిలవబోతుంది. పాత సచివాలయాన్ని కూల్చివేసి 617 కోట్ల రూపాయల వ్యయంతో అదే ప్రదేశంలో కొత్త సచివాలయాన్ని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించిన సమయంలో వచ్చిన విమర్శలను తోసిరాజని విమర్శలకు వెరవక 26నెలల్లోనే నిర్మాణం పూర్తిచేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరుతో రాష్ట్ర సచివాలయాన్ని అందుబాటులోకి తెచ్చి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు కృషికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయి. 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాత సచివాలయంలోకి సమతా బ్లాక్‌కి హైదరాబాద్‌లో ఉన్న ప్రతిరోజు వచ్చి తన విధులు నిర్వర్తించేవారు. సచివాలయానికి రావడం తన విధి బాధ్యతగా వైఎస్ భావించేవారు. రాజశేఖర్ రెడ్డితోపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు సచివాలయానికి వచ్చే తమ విధులను నిర్వర్తించేవారు. కానీ ఇందుకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కె.చంద్రశేఖర్ రావు మాత్రం సచివాలయానికి రాకుండా ముఖ్యమంత్రి అధికారిక నివాసం ప్రగతిభవన్ నుండే ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం ప్రభుత్వ అధికారులను ప్రగతిభవనకే పిలిపించుకోవడం ప్రగతి భవన్ నుండి ఫైళ్లక్లియరెన్స్ చేయడం విమర్శలకు గురైంది. ఒక ప్రధాన



ఉపాధ్యాయుడు పాఠశాలకి ఒక ప్రిన్సిపాల్ కళాశాలకి రాకపోతే పాఠశాల కళాశాల నిర్వహణ ఎలాఉంటుందో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయానికి రాకపోతే అది అధికారుల ఉద్యోగుల పనితీరుపై ప్రభావం చూపెడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమైనాయి. సచివాలయానికి వెళ్లకపోవడంపై తనపై వస్తున్న విమర్శలకు సమాధానంగా ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే సచివాలయం అని చెప్పిన ముఖ్యమంత్రి మరి ఇప్పుడు ప్రారంభమైన కొత్త సచివాలయానికైనా వస్తారా లేదా తన అధికారిక నివాసమైన ప్రగతి భవన్ నుండే విధులు నిర్వర్తిస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వందలాది మంది సామాన్య ప్రజలు తమ సమస్యలను మంత్రులకి అధికారులకి విన్నవించుకోవడానికి ప్రతిరోజుసచివాలయం గడప తొక్కేవారే. కానీ రాష్ట్రవిభజన తరువాత గతంతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రసచివాలయానికి సామాన్య ప్రజలరాక గణనీయంగా తగ్గిపోయిందనే చెప్పాలి. దీనికి ప్రధాన కారణం మంత్రులు, అధికారులు అందుబాటులో ఉండకపోవడం.ఉన్నా ఆ సమస్యల వినతులపట్ల సరిగా స్పందించకపోవడం రాజప్రసాదాన్ని తలపిస్తున్న కొత్త సచివాలయం అయినా ప్రజాక్షేత్రంగా పనిచేయబోతుందా, ప్రజల సమస్యలకి వినతులకు పరిష్కారం చూపిస్తుందని వచ్చే ప్రజల ఆశల సౌధంగా పనిచేస్తుందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కోట్ల రూపాయల ప్రజాధనంతో చాలా వేగంగా ప్రగతి భవన్ రాష్ట్రసచివాలయం సమీకృత జిల్లాకలెక్టరేట్లు ఎంఎల్‌ఏల క్యాంపు కార్యాలయాలు నిర్మించిన ప్రభుత్వం అంతేవేగంగా పేదప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేకపోయిందనే ప్రశ్నలు సాధారణ ప్రజల నుండి ఎదురవుతున్నాయి. కాబట్టి ప్రభుత్వాల ప్రాధాన్యతాక్రమంలో ప్రజల సమస్యలు అవసరాలు ప్రధాన అజెండాగా ఉండాలనేదే తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష. ఆ ఆకాంక్షల మేరకు తెలంగాణ ప్రభుత్వం పనిచేయడమే కాదు సచివులు ఉండే సచివాలయం ప్రజల సమస్యలను పరిష్కరించే ఆలయంగా ప్రజాక్షేత్రంగా పనిచేస్తే అది తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రభుత్వ భవనంగా కాకుండా ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే ఒక సౌదంగా మిగిలిపోతుంది. ●

# జనాభానిధితోనే దేశ ఆర్థికాభివృద్ధి



డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

మనదేశం జనాభా నిధితో లేదా డెమోగ్రాఫిక్ డివిడెండ్‌తో ఆర్థికాభివృద్ధి జరిగితే దేశం సంక్షేమ రాజ్యంగా ఉంటుంది. వయసుపరంగా శ్రామిక జనాభా 15 నుంచి 64సంవత్సరాల మధ్య ఉన్నవారి శాతం మొత్తం జనాభాలో ఎక్కువగా ఉంటే పిల్లలు, వృద్ధుల శాతం తక్కువగా ఉంటే దానినే జనాభా నిధి లేదా డెమోగ్రాఫిక్డివిడెండ్ అనిఅంటారు. మనదేశంలో శ్రామికజనాభా 15నుంచి 64సంవత్సరాల వయస్సువారు జనాభాలో 68 శాతంగా ఉంది. అందుకే మన దేశాన్ని యంగ్ ఇండియా అని కూడా అంటారు. అంతేకాకుండా ఈ శ్రామిక జనాభా ఇంకా మనదేశంలో 35 సంవత్సరాల వరకు ఇదే శాతంలో ఉంటుందని ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన అభివృద్ధి నిధిగా ఉంటుందని నిపుణుల అభిప్రాయం. ఆర్థికాభివృద్ధికి శ్రామికులే మూలాధారమని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తులు పెరిగినా ఉద్యోగితఉపాధి లేనిదే వస్తూత్పత్తికి డిమాండ్ ఉండదు. అప్పుడు దేశంలో ఆర్థిక వృద్ధి ఉంటుంది కానీ ఆర్థికాభివృద్ధి ఉండదని మన అందరికి తెలిసిందే. శ్రామిక జనాభాకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించగలిగితే వీరు తక్కువవేతనాలకే ఉత్పత్తిప్రక్రియలో ఉన్నందువలన మన శ్రామికుల ద్వారా రాబోయే 30 సంవత్సరాలలో దేశంలో స్థూల జాతీయోత్పత్తిని రెండు రెట్లు చేయవచ్చునని ఒక అంచనా. అందుకే జనాభానిధిని ఆర్థికాభివృద్ధిలో మమేకం చేయాలి. వారికి ఉపాధి కల్పించాలి. అంతేగాని ఉచితాలవైపు వీరు ఎగబడేలా చేయకూడదు. నేడు దేశంలో 85కోట్ల మంది ఉచితాలు పొందుతున్నారనేది మరువరాదు. వీరిని ఆర్థికాభివృద్ధిలో మమేకం చేయనందు వలన ఉచితాలవైపు పరుగులు తీస్తున్నారు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2023లో మనదేశ జనాభా 142.86 కోట్లతో చైనా కన్నా 2.9 మిలియన్లు జనాభా ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రపంచంలో మొదటిస్థానంలోకి వస్తున్నజనాభాను జనాభా నిధిగా మార్చుకోగలమా? దేశానికి భారంగా ఉంటుందా? అనేది మన ఆర్థికాభివృద్ధిలో ఉపాధి కల్పన విధానాలపై ఆధారపడి ఉంటుంది. వారి విద్యనైపుణ్యాలలో ఆరోగ్య, ఉపాధి అవకాశాలు జనాభాను నిధిగా మార్చుకునే విధంగా కల్పించాలి. ఉచితాలపై ఆధారపడి బతికే విధంగా ప్రభుత్వ విధానాలు ఉంటాయనేది ముఖ్యమా? మానవాభివృద్ధి రీత్యా దేశం 191దేశాలలో 132గా ఉన్నదంటే మనదేశ పౌరులు విద్యా వైద్యం ఉపాధి అవకాశాల రీత్యా వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడంలేదని తెలుస్తున్నది. హ్యాపీనెస్ ఇండెక్స్ రీత్యా భారత ప్రజలు 153 దేశాలలో 144వ స్థానంలో ఉన్నారు. లోపభూయిష్టమైన ఆర్థిక వృద్ధి ఫలితం ఇది. 122 దేశాలలో మంచినీళ్లు లభించిన వాటిలో 120వ దేశం మనదే అంటే ఆశ్చర్యమేస్తుంది. పరిశుభ్రమైన ఆహారం స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యం లేకపోవడం వలన ప్రజల ఉత్పాదకతను ఆరోగ్యాన్ని వారి అభివృద్ధిని ప్రభుత్వాలు కుంటుపరుస్తున్నాయని చెప్పకతప్పదు. ఆరోగ్య సంరక్షణలో 66వ స్థానంలో మనదేశం ఉన్నది. అయితే మూడవ అతిపెద్ద మందుల తయారీ దేశం మనదే. ఇదే ఆర్థికపరమైన వైపరీత్యం. పేరుకేమో స్థూల జాతీయ ఉత్పతిరీత్యా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మనది. ఈ పెరుగుతున్నదాయాలు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో పాలకులకు తెలియదా? అంతర్జాతీయ శ్రామిక సంస్థప్రకారం 2016-17లో 22.58 శాతం యువత నిరుద్యోగంలో ఉండగా 2020-21 నాటికి 28.26 శాతానికి పెరిగి ఆగస్టు 2021లో 32.03 శాతానికి పెరిగింది. ఇది నేడు 37 శాతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రకారం 13-35 మధ్య వయసు ఉన్నవారు యువత. వీరే దేశానికి వెన్నెముక. అటు ప్రభుత్వాలు ఇటు పెట్టుబడిదారులు మన యువశక్తిని ఉపయోగించుకోలేక జనాభా నిధిని దుర్వినియోగం చేస్తున్నారని ఇప్పటికైనా గ్రహించాలి. ప్రభుత్వం ప్రజల నుండి గడిస్తున్న ఆదాయాలు ఎవరి ప్రయోజనాల కోసం ఖర్చు చేస్తున్నారు. 2014లో స్థూల జాతీయోత్పత్తిలో కేవలం 1.2 శాతం ఆరోగ్యంపైన ఖర్చుపెట్టగా 2022 నాటికి 2.1 శాతానికి మాత్రమే పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో విద్యపైన మన ప్రభుత్వాలు ఖర్చు పెట్టేది మూడు శాతం కన్నా తక్కువ. ప్రపంచ దేశాలలో విద్యపైన ఆరోగ్యంపైన అతి తక్కువగా ఖర్చుపెట్టుతున్నది మనదేశంలో మాత్రమే. సెంటర్ ఆఫ్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 2024 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగిత ఉన్నది. పనిచేసే వయసులో ఉన్నవారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేది వారు. అటువంటి వారే నిరాశనిస్పృహలతో ఉంటే ఇక దేశానికి దిక్కెవరు? మన పాలకులు నమ్మినట్లుగా ఆర్థికాభివృద్ధి జరిగితే చాలదు. మనదేశ జనాభా ఉత్పత్తికారకంగానో వినియోగకారకంగాను సంపూర్ణంగా వినియోగించలేకపోవడం వలన జనాభా నిధిని దుర్వినియోగం చేస్తున్నాం. అసంఘటిత రంగంలోనే 94 శాతం శ్రామికులు జీవనోపాధి పొందుతున్నారు. వీళ్లందరూ తాత్కాలిక శ్రామికులు వీరికి ఉద్యోగ భద్రతగాని కనీస వేతన సదుపాయాలు గాని లేనందువలన తక్కువ జీవన ప్రమాణాలతో వస్తుసేవల వినియోగం ఆశించిన మేరకు చేయలేని వారిగా మిగిలారు. వీరి వినియోగం తక్కువగా ఉన్నప్పుడు వస్తు సేవలను డిమాండ్ లేనప్పుడు ఇంకా ఉత్పత్తి జరిగే అవకాశాలు తక్కువ. ఇది మరలా నిరుద్యోగానికి దారితీస్తుంది. కావున మనం జనాభా నిధిని దేశ భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకోవాలి. ●



మంగళవారం ఉదయం గుంటూరు పట్టణానికి విచ్చేసిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును ఆర్అండ్బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# గుంటూరు వార్త

## తెదేపా పాలనలోనే పాస్టర్ల సంక్షేమం: 'డేగల'

**గుంటూరు, మే 2, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీతోనే పాస్టర్లకు తగిన గుర్తింపు ప్రాధాన్యత లభించిందని తెదేపా గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు.. సిటీలోని పలు డివిజన్‌లకు సంబంధించి పాస్టర్లలు మంగళవారం ఆయన్ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.. రానున్న రోజుల్లో డేగల ప్రభాకర్ ఉన్నత పదవుల్లో ఉండాలని పాస్టర్లు ప్రత్యేక



ప్రార్ధనలుచేశారు..అనంతరం డేగలను ఘనంగా సన్మానించారు,. ఈసందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ, తెదేపాతోనే పాస్టర్లకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. పాస్టర్లకు ఇస్తామని చెప్పిన గౌరవ వేతనాలు కూడ వైకాపా పాలనలో అందటం లేదన్నారు. చర్చిల అభివృద్ధికి నిధులు, క్రిస్మస్ కానుకలు నిలిపివేశారని విమర్శించారు.వైకాపా పాలనలో దళితులకు న్యాయం జరగటం లేదన్నారు. దళితులను వైకాపా కేవలం ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటోందని మండిపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోనే దళితులకు తగిన న్యాయం జరుగుతుందన్నారు. రాబోయేది తెదేపా ప్రభుత్వమేనని, రానున్న రోజుల్లో వైకాపా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు.

## ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లొఖాండే

గుంటూరు విద్య,మే 2, ప్రభాతవార్త : భారత దేశంలో మొట్టమొదట కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన మహానుబావులు నారాయణ్ మేఘజీ లొఖాండే అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు.స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ మేడే సభ జరిగింది.కార్యక్రమానికి భీమ్ భారత్ జిల్లా నాయకులు యరగుట్ల సుజాతరావు అధ్యక్షత వహించగా పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ లొఖాండే ట్రేడ్ యూనియన్ నాయకుడిగా 1884 సెప్టెంబర్ 23న జరిగిన కార్మిక సమావేశంలో ఆదివారం శెలవు పెట్టుబడిదారీ విధానానికి తోపాటు అనేక హక్కుల కోసం పనిచేశారు . అంబేడ్కర్ తెలిపారని, 1942-46సంవత్సరాల కాలంలో గవర్నర్ జనరల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో అంబేడ్కర్ లేబర్ మెంబర్‌గా పనిచేశాడు.ఈ కాలంలో అంబేడ్కర్ తనదృష్టిని ప్రధానంగా భారతీయ కార్మిక సామాజిక భద్రత అనే అంశంపై కేంద్రీకరించాడు.తన పదవి కాలంలో జరిగిన లేబర్ సమావేశాలకు అంబేడ్కర్ అనేకసార్లు అధ్యక్షత వహించారు.



## పీహెచ్‌డి అందుకున్న కన్నా మాస్టారుకు సత్కారం

గుంటూరు కల్చరల్, మే 2, ప్రభాతవార్త : స్థానిక వల్లూరివారితోట లోని కన్నామాస్టారు స్వగృహంలో గుంటూరు జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు మద్దు వెంకటస్వామి,కార్యవర్గం వారు కన్నా మాస్టారు నాగార్జున యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి అందుకన్న సందర్భంగా చిరు సత్కారంతో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మద్దు వెంకటసా ్వమి మాట్లాడుతూ తనతోపాటుగా కమర్షియల్ ట్యాక్స్ అఫీసర్‌గా పనిచేస్తూ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని తాను స్థాపించి కన్నా కాన్సెప్ట్ స్కూల్ ్స ద్వారా అనేకమంది విద్యార్థులకు విద్యాదానం,అనేక సంఘసేవలు చేస్తున్న కన్నా మాస్టారు గుంటూరు జిల్లా కళాకారుల సంఘానికి కార్యదర్శిగా ఉండడం మా అదృష్టంగా భావిసు ్తన్నామని వారు ఇంకా అభ్యున్నతి చెందాలని కోరుకుంటూ అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో సంఘ సభ్యులు వివిఎస్‌ఎన్ మల్లేశ్వరరావు,జేమ్స్ పాండే,డి.బి.బాలసా ్వమి,కె.బాబురావు,కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నేడు జూబ్లీ వేడుకలు

గుంటూరు విద్య, మే 2, ప్రభాతవార్త : గుంటూరు మేత్రాసన పీఠాధిపతులు బిషప్ మోస్ట్ రెవ.డాక్టర్ చిన్నాబత్తిని భాగ్యయ్య గురువుగా అభిషిక్తులై 40ఏండ్లు పూర్తయిన సందర్భంగా గుంటూరు మేత్రాసనం ఆధ్వర్యంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా గుంటూరు డాన్‌బాస్కో స్కూల్ ప్రాంగణంలో రూబీ జూబ్లి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ కన్వీనర్ అల్లం శౌరీరెడ్డి కమిటీ సభ్యులు కొచ్చర్ల జ్యోతిరాజు, కనపాల జోసఫ్,మన్నవ కిరణ్ తెలియజేశారు..తొలుత దివ ్యబలి పూజ కార్యక్రమాల అనంతరం పెద్దఎత్తున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలనుంచి 200మంది గురువులు,300మంది మఠకన్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల నుండి 10వేల మంది విశ్వాసులు పాల్గొంటారని వారందరికీ అవసరమైన మౌలిక సదుపాయాలు అన్ని రకాల భోజన వసతిఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## నేడు ఇంజనీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 2, ప్రభాతవార్త : వర్సిటీలోని డాక్టర్ వైఎస్సార్ ఇంజనిరీంగ్ అండ్ టెక్నాలజీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే,వవార్షికోత్సవం వేడుకలు బుధవారం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ డాక్టర్ ఎం గోపికృష్ణ,డాక్టర్ పుణ్యశేఖర్,తౌసిఫ్ అహ్మద్‌లు తెలిపారు. వేడుకలకు యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ చీఫ్ పాటర్న్‌గా పాల్గొంటారని,ముఖ్య అతిధిగా బెంగళూరులోని ఇస్రోకు చెందిన కేపాసిటీ బిల్డింగ్ పబ్లిక్ అవుట్ రీచ్ సెంటర్ డైరెక్టర్ ఎన్ సుధీర్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు.

## వీధి దీపాల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ



**గుంటూరు నగరపాలక సంస్థ, మే 2, ప్రభాతవార్త :** నగరంలో వారం రోజులపాటు వీధి దీపాల పై స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు,విద్యుత్ లైన్ ఉండి స్థంభాలకు ఉన్న వీధి దీపాలు వెలగని వాటిని వెంటనే పునరుద్దరించనున్నామని కమీషనర్ తెలిపారు.పలు ప్రాంతాల్లో వీధి దీపాలువెలగడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని,బుధవారం నుండి ప్రత్యేకంగా వీధి దీపాల సమస్యల పరిష్కారం కొరకు వారం రోజులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామన్నారు.ప్రజలు తమ ప్రాంతంలో ఉండే స్థంబాలకు ఉండే లైట్లు వెలగకుండా నగరపాలక సంస్థ కాల్ సెంటర్ 0863-2345103, 104 లేదా 9849908391కు వాట్సాప్ చేయవచ్చని తెలిపారు.కాల్‌సెంటర్ లో వీధి దీపాలపై అందే ఫిర్యాదులు,వాటి పరిష్కారంపై ప్రత్యేకంగా వివరాలు నమోదుచేయాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో నగరపాలక సంస్థ లైన్‌మెన్‌లు తమ పరిధిలోని వీధి దీపాలపై నివేదిక ఇవ్వాలని,విద్యుత్ విభాగ ఏఈ,డీఈఈ,ఈఈలు పెట్రోలింగ్ చేసి ప్రజల నుండి అందే ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కారం చేయాలని ఆదేశించారు.

## అకాల వర్షాలతో కుదేలైన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### --భారాస ఏపి అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్

**గుంటూరు కలెక్టరేట్, మే 2, ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించి చేతికొచ్చిన పంట అకాల వర్షాలతో నష్టపోయినా రైతాంగాన్ని వైసీపీ సర్కార్ ఆదుకోవడంలో విఫలమైందని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర విమర్శించారు.హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ ఏపి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తోట మాట్లాడుతూ ఓ వైపు పండించిన పంటకు మద్దతు ధరల్లేక రైతులు అల్లాడుతున్నారన్నారు.ఈ క్రమంలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచాయని వాపోయారు.రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ప్రచార ఆర్భాటాలకే పరిమితమైన సీఎం జగన్ అకాల వర్షాలకు కుదేలైన రైతులను ఆదుకుంటామని రైతులకు




ఇప్పటివరకు భరోసా కల్పించకపోవడం ఆయనకు రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎద్దేవ చేశారు.ముఖ్యంగా పల్నాడు,గుంటూరు,కృష్ణాజిల్లాల్లో కల్లాల్లో ఉన్న మిర్చి,మొక్కజొన్న పంటలు వర్షార్పణం అయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు.కుండపోతగా కురుస్తున్న వర్షానికితోడు భారీ ఈదురు గాలులతో పిందె రూపంలో ఉన్న మామిడి కాయలు రాలిపోయి వేల ఎకరాల్లో వేసిన మామిడి తోటలు,ఉద్యాన పంటలు నేలపాలయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు.అలాగే దళారీలు రైతుల పండించిన టమాటాను కేజి రూ.2లకు కొంకొంటూ బహిరంగ మార్కెట్లో రూ.16లకు విక్రయిస్తున్నా అసమర్థ వైసీపీ ప్రభుత ్వం మొద్దునిద్ర నటిస్తూ తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు.ఓవైపు తెలంగాణాలో నష్టపోయిన రైతులకు అక్కడి సిఎం కేసిఆర్ ఎకరాకు రూ.10వేలు నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకుంటే ఇక్కడి సీఎం జగన్ మాటలకే పరిమితమవుతున్నారు కానీ చేతల్లో ఏమి చేయడం లేదని ఆరోపించారు.అలాగే కల్లాల్లో కొట్టుకుపోయిన పంటను సందర్శించి రైతులకు భరోసా కల్పించలేని స్థితిలో సీఎం జగన్,వ్యవసాయశాఖమంత్రి ఉన్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రజలకు వ్యవసాయ శాఖమంత్రి ఎవరో తెలియని అయోమయ స్థితిలో రాష్ట్ర ప్రజానీకముందని విమర్శించారు.ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం మేల్కొని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.తొలుత మచిలీపట్నానికి చెందిన పసుపులేటి సాయి,సునీత,పి.రాజేష్,వరలక్ష్మి తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## మంచినీరు,పారిశుద్ధ్యం అమలులో చిత్తశుద్ధి అవసరం

### -ది గుంటూరు సిటీ మునిసిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓరుగంటి నారాయణరెడ్డి

గుంటూరు కల్చరల్, మే 2, ప్రభాతవార్త : గుంటూరు నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉండే పది లక్షల మంది ప్రజల దాహార్తి శుద్ధమైన మంచినీరు సరఫరాతో పాటు,ఇంటి పన్నుల పారదర్శకత,మురికి నీటి పారుదల వ్యవస్థ తదితర అంశాల్లో ప్రజాప్రతినిధులు అధికారుల



సమన్వయంతో పనిచేసే ప్రజల హృదయాలను దోచుకోవాలని ది గుంటూరు సిటి మున్సిపల్ రేట్ పేయిర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి పేర్కొన్నారు.స్థానిక రెండేళ ్ళపేట సాలిపేట నండూరి కోటేశ్వరరావు కళ్యాణమండపంలో ది గుంటూరు సిటి మున్సిపల్ రేట్ పేయర్ ్స అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సభకు అధ్యక్షత వహించిన అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ 67సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో దశాబ్దాల పాటు నగరపాలక అధికారులు ప్రజాప్రతినిధులతో పారదర్శకమైన పాలన అమల్లో కృషిచేశామని చెప్పారు. ప్రస్తుత నగర కమీషనర్ కూడా తమ అసోసియేషన్ సభ్యుల సూచనలు సలహాలను సానుకూలంగా తీసుకున్నారని తెలిపారు.రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ అధ్యక్షులు సిహెచ్ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో సినియర్ సిటిజన్స్,రేట్ పేయర్స్ సమస్యల పరిష్కారానికి నగరపాలక సంస్థ సచివాలయ స్థాయిలో అధికారిని నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మానవతా స్వచ్ఛంద సంస్థ నగర అధ్యక్షులు ఎన్ రామారావు మాట్లాడుతూ అన్ని డివిజన్‌లో రేట్ పేయర్స్ సంఘాలను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక సమస్యలపై ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని నేర ్పవచ్చని తెలియజేశారు.లోక్ సత్తా నాయకులు వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులైన,అధికారులైన, ప్రజల్లో ఒకభాగమేనని ప్రజల హితం కోసం తమ సేవలు,ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించాలని కోరారు.అత్యధిక సభ్యులను చేర్చిన సందర్భంగా టిఆర్ రమేష్‌ను అభినందించారు.కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పి.పరందామయ్య,ప్రధాన కార్యదర్శి మది రాధాకృష్ణ,కార్యదర్శులు ఆర్ అంజిరెడ్డి,ఆర్ రామ్‌కుమార్,సహాయ కార్యదర్శి డాక్టర్ నూతలపాటి అరవింద,ప్రత్యూష సుబ్బారావు,దాసరి రామ్మోహనరావు,ఆడిటర నండూరి ఆనంద్ కృష్ణ,కోశాధికారి సాయిరాం ఎం.తదితరులు పాల్గొన్నారు

## జిఎంసీ టిపిబిఓ సస్పెన్షన్

**గుంటూరు నగరపాలక సంస్థ, మే 2, ప్రభాతవార్త :** విధుల్లో నిర్లక్ష ్యవైఖరి కనబరిచి,నిబంధనలకు విరుద్దంగా నోటీసులు జారీ చేసిన టిపిబిఓ రసూల్ ని విధులు నుండి సస్పెండ్ చేసినట్లు నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో నిర్మాణానికి నగరపాలక సంస్థ ఉన్నతాధికారుల ఎటువంటి అనుమతులు లేకుండా నోటీసులు జారీ చేయడమే కాకుండా,నోటీసు ప్రకారం గడువు వరకు వేచి ఉండకుండా సదరు నిర్మాణాన్ని ప్రణాళిక అధికారుల పూర్తిస్థాయిలో తొలగించారన్నారు.నిబంధనలకు విరుద్దంగా విధుల్లో నిర్లక్ష్య వైఖరి కనబరచడం పై స్థానిక టిపిబిఓ రసూల్ ని విధుల నుండి సస్పెండ్,ఏసిపి కాలేషాను,డిసిపి కోటయ్యలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు.నగరపాలక సంస్థ అధికారులు కేటాయించిన విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ జిఎంసికి మంచిపేరు తేవాలని,నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు.

## పోలీసుస్టేషన్లలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ: రికార్డుల పరిశీలన

**గుంటూరు క్రైమ్, మే 2, ప్రభాతవార్త:** గుంటూరు ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ మంగళవారం ఈస్ట్ సబ్ డివిజన్లలోని పలు పోలీసుస్టేషన్లలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా స్టేషన్లలో రికార్డులను పరిశీలించారు.. అనంతరం పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.. పోలీసు స్టేషన్‌లో సిబ్బంది పనితీరును సిఐ సుబ్బారావును అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఎస్పీ ఆరిఫ్



హఫీజ్ మాట్లాడారు.. విధి నిర్వహణలోన అలసత్వం వలదని, పోలీసుస్టేషన్‌లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని స్టేషన్ పరిధిలో రాత్రి సమయాల్లో బ్లూ కోట్స్ సిబ్బంది , రక్షక్ వాహన సిబ్బంది గస్తీ తిరుగుతూ ఉండాలని అన్నారు. నేరాలు తగ్గుముఖం పట్టేలా కష్టపడి పనిచేయాలన్నారు. అదవిధంగా స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీట్లుపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదు చేయటానికి వచ్చిన ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు.. స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసు నిర్వహిసుత్న్న సిబ్బంది వాహనాలు నడుపుతున్న ఆకతాయిల పట్ల నిఘా ఉంచి అట్టి వాహనాలను సీజ్ చేసేలా చూసుకోవాలని స్టేషన్ సిబ్బందిని ఆదేశించారు.. ఈ సమావేశంలో లాలాపేట సిఐ సుబ్బారావు, ఎస్‌లు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ మెగా ఈవెంట్

**గుంటూరు విద్య, మే 2, ప్రభాతవార్త :** ఇంపాక్ట్ మెగా ఈవెంట్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,మాస్టర్ మైండ్స్ డైరెక్టర్ ఎం.మోహన్,ఇంపాక్ట్ గుంటూరు ఇన్‌చార్జీ చల్లా రవి డాక్టర్ యద్దనపూడి ఆరుద్రలు గుంటూరు,వ్యక్తిత్వ వికాసం,సామాన్యుల జీవితాలను మార్చేదిశగా గుంటూరు నగరంలో ఇంఫాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యాన గంపా నాగేశ్వరరావు నేతృత్వంలో అధు ్భతమైన మెగా ఈవెంట్ జరగనుంది.స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరంలో ఈనెల 10,11తేదీల్లో జరగనున్న ఈ మహాయజ్ఞానికి సుమారు 2000మంది విద్యార్థులు, ఉపాధ్యా యులు, నిరుద్యోగులు, వ్యాపారవేత్తలు తదితర రంగాలకు చెందిన ప్రజలు ఈ మహా కార్యక్రమానికి హాజరవుతారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఈవెంట్ పోస్టర్ను విడుదల చేశారు.మాస్టర్ మైండ్ ్స డైరెక్టర్ మట్టుపల్లి మోహన్,ఈవెంట్ ఇన్‌చార్జీ చల్లా రవి,స్థానిక వైద్యులు డాక్టర్ యద్దనపూడి ఆరుద్ర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉచిత రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 94944 66389 మరియు ఉచిత రిజిస్ట్రేషన్ కొరకు హెచ్‌టిటిపిఎస్://గంపా.ఇన్/ఈవెంట్‌ను సందర్శించగలరు

## సాంకేతిక విద్యతో ఉపాధి అవకాశాలు

### --నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు

గుంటూరు విద్య, మే 2, ప్రభాతవార్త : సాంకేతిక విద్యతో మెండుగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు పేర్కొన్నారు.స్థానిక గుజ్జనగుండ్ల లోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవంతోపాటు ఉద్యోగ విజయోత్సవం నిర్వహించారు.ముఖ్యఅతిధిగా హాజరై మేయర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో మెరుగైన సదుపాయాలను రాష్ట్ర ప్రభుత ్వం కల్పిస్తుందని




పేర్కొన్నారు.రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ .జాయింట్ డైరెక్టర్ వెలగా పద్మారావు , అపెక్స్ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శరణం నరేంద్రకుమార్, తెనాలి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ తోట రాఘవరావు ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ఉషారాణి , ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ తాళ్ళూరి రాజశేఖర్,అధ్యాపక సిబ్బంది,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, V PADMAWATI, Mother of JC-671291M Sub V Satyanarayana Charyulu, resident of H.No-22, Kuchipudi (Village), Guntur (District), Andhra Pradesh, PIN-522313 have changed my name from V PADMAWATI (existing name as per service documents of my son) to VEDANTAM PADMAVATI (proposed name) and also have corrected my date of birth from 01.07.1958 (existing Date of Birth) to 10.11.1957 (correct date of birth) vide Affidavit dated 18.04.2023 before Shri Pilli Pothu Raju, Advocate & Notary at Guntur Andhra Pradesh.

(Ro.No.4803)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# దేవుని సేవలో పాల్గొనండి...ఆశీస్సులు పొందండి

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్**

**పొన్నూరు,మే 2,ప్రభాతవార్త:** దేవుని సేవలో పాల్గొనడం ద్వారా భగవంతుని ఆశీస్సులు పొందవచ్చని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ చెప్పారు. స్థానిక శ్రీ సాక్షి భావనారాయణస్వామి బ్రహోత్సవాలలో భాగంగా దాత అంబటి వెంకటేశ్వరరావు సమకూర్చిన ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భగవంతునికి మంచి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా లోకమంతా సుభిక్షంగా ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ప్రతి భక్తునికి స్వామివారి కృపా కటాక్షాలు ఉంటాయన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం దాత వెంకటేశ్వరరావు ముందుకు వచ్చి ప్రసాదాన్ని సమకూర్చడం, అందులో తనను భాగస్వామిని చేయడం సంతోషంగా ఉందన్నారు. వెంకటేశ్వరరావు ప్రసాద వితరణ చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న తడవుగా తాను కూడా ఏదో ఒక సేవ కార్యక్రమం చేయాలని తలంచానని, అందులో భాగంగా ఉడుతా భక్తితో భక్తులకు చక్కెరకేళి పండును పంపిణీ చేయడం జరిగిందన్నారు. స్తోమత కలిగిన భక్తులంతా వెంకటేశ్వరరావును ఆదర్శంగా తీసుకొని తిరునాళ్ళ జరిగినన్ని రోజులు ప్రసాదాన్ని వితరణ చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. తిరునాళ్ళ సందర్భంగా దేవాలయం ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పిస్తే బాగుంటుందని, అందుకు దేవాలయం, దాతలు ముందుకు వచ్చి వచ్చే ఏడాదైని ప్రవచనాలను చెప్పిస్తే బాగుంటుందన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలన్నారు. అలాంటి నిలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత భక్తులు, దాతలపై ఉందన్నారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంపాదించిన ధనమునకు త్యాగమే రక్షణ అని పెద్దలు చెప్పినట్లుగా తాను కూడా ప్రసాదాన్ని వితరణగా ఇవ్వాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుంటానన్నారు. ఈ సందర్భంగా నారాయణ రాంబాబు, అర్చకులు పరాశరం రఘునాథబాబు, గోవర్ధనం రామకృష్ణ, పరాశరం కిషోర్‌లు దాతలకు వేదాశీర్వచనం చేశారు.



# కళాశాల అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు,మే 2,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి సిబ్బంది చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సూచించారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న తొమ్మిది మందికి వివిధ కంపెనీలలో ఉద్యోగాలు లభించాయి. కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపాల్ కేదారి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి ఫలితంగా పొన్నూరుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వచ్చిందన్నారు. నాటి నుండి నేటి వరకు కళశాలకు ప్రభుత్వ భవనం లేక మునిసిపల్ పురపాలక పాఠశాలలో జరుగుతుందన్నారు. గత పాలకులు పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణం కోసం కృషి చేయలేదన్నారు. ఇక్కడ కళాశాల ఏర్పడకుండా ఉండేందుకు ప్రతిపక్షాలు రాజకీయాలు చేశారన్నారు. ఈ కళాశాల ఇక్కడ కాకుండా చేబ్రోలు, వెనిగండ్ల తదితర చోట్లకు తరలించేందుకు కూడా చూశారన్నారు. అయితే వారి ఆలోచనలను తిప్పికొడుతూ దాసరి నారాయణరావు ముందుకు వచ్చి ఐదెకరాలు పొలం ఇవ్వడం, ప్రభుత్వం కూడా రూ.6కోట్లు నిధులు కేటాయించడం కూడా జరిగిందన్నారు. త్వరలో కళాశాల భవన నిర్మాణాలకు శంఖుస్థాపన చేయబోతున్నట్లు చెప్పారు. పాలిటెక్నిక్ కోర్సులు అభ్యసించడం ద్వారా కొలువులు సులువుగా, తొందరగా సంపాదించవచ్చన్నారు. మార్చిలో ఒంగోలులో జరిగిన జాబ్ మేళాలో 11మంది విద్యార్థులు పాల్గొంటే వారిలో తొమ్మిది మంది ఉద్యోగాలు పొందడం అభినందనీయమన్నారు. అవగాహనా సదస్సులు నిర్వహించడం, నిర్వహించే కోర్సుల ప్రాధాన్యతను తెలియజేసి కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. కొలువులు పొందిన విద్యార్థులకు నియామకపత్రాలు అందజేశారు. సివిల్ గ్రూపులో సిహెచ్ రాజేష్, మెకానికల్ బ్రాంచిలో బి.జోయల్‌కుమార్(అంగలకుదురు), సిహెచ్ పురుషోత్తం(విజయనగరం), కె.నవీన్(విజయనగరం), కె.సాయిబాబా(గుంటూరు),ఎం.శశికుమార్, ఆర్.భాస్కర్(నల్లపాడు), షేక్ ఫయాజ్ అహ్మద్(గుంటూరు),టి.మహేష్‌బాబు ఉన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైపుల్లా, పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొఠారు వెంకటరమణ, వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, సర్పంచి భవనం వంశీరెడ్డి, వైకాపా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు, కళాశాల అధిపతులు గుప్తా, మాణిక్యరావు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదలను దోచుకోవడమే వైకాపా నైజం

**- మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్**

**పొన్నూరు,మే 2,ప్రభాతవార్త:** మాయ మాటలతో పేద ప్రజలను దోచుకోవడమే ప్రధాన ఎజెండాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలన సాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పేద ప్రజలకు వైఎస్సార్ అర్బన్ హౌసింగ్ కార్పోరేషన్ ద్వారా జరిగిన అవినీతిని వెలుగెత్తి చాటుతూ పురపాలక సంఘ కార్యాలయం ఎదుట మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశంచి నరేంద్రకుమార్ మాట్లాడుతూ పేద ప్రజలను దోచుకొన్న ప్రభుత్వ పెద్దలు, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోపిడి రాజ్యం...దొంగల రాజ్యం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. గత కొద్ది రోజులుగా టిడిపి ఆధ్వర్యంలో ఇదేమి కర్మ రాష్టానికి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రతి తలుపును తట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భాటం తప్ప అభివృద్ధి ఎక్కడా లేదన్న విషయాన్ని గ్రహించినట్లు చెప్పారు. నిజమైన లబ్ధిదారులకు సరియైన లబ్ధి చేకూరడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణంలో 900ఇళ్ళను మంజూరు చేస్తే అందులో 550పైగా ఇళ్ళు నిర్మాణం పూర్తయిందన్నారు. బిల్లుల కూడా ఇవ్వడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత మిగిలిన 350ఇళ్ళకు వైఎస్సార్ అర్బన్ పేరుతో శిలా ఫలకాలు వేసి లబ్దిదారులకు మూడున్నర లక్షలు ఇచ్చినట్లు దానిపై ముద్రించారని, వారికి గత ప్రభుత్వం మంజూరు చేసిన రెండున్నర లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన లక్ష రూపాయలు ఎక్కడి వెళ్ళాయని ప్రశ్నించారు. విషయాలను గృహనిర్మాణశాఖాధికారులను అడిగితే సరైన సమాధానం చెప్పలేక పోతు న్నారన్నారు. ఈ నేరానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందు కు బాధ్యులుపై చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కళలను బ్రతికించడమే కళాపరిషత్‌ల ధ్యేయం

**పొన్నూరు,మే 2,ప్రభాతవార్త:** కళలను, కళాకారులను బ్రతికించడమే ధ్యేయంగా కళాపరిషత్ పనిచేస్తోందని పరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులు నాయుడు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని డాక్టర్ నన్నపనేని జ్ఞానేంద్రనాథ్ కళా వేదిక వద్ద మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత 22సంవత్సరాల నుంచి ఈ నాటిక పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. తమకు దాతలు సహకరించి ఎంతో ప్రోత్సహిస్తుండడం వల్లే ఈ పోటీలను నిర్విరామంగా కొనసాగిస్తున్నామన్నారు. కళాపరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆకుల సాంబశివరావు మాట్లాడుతూ సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చేవిధంగా జరుగుతున్న ఆహ్వాన నాటిక పోటీలలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో సంఘమిత్ర సమాజ సేవా కేంద్రము, ఆకుల సాంబశివరావు,సుభద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కూడా ఇందులో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. ఈ నెల 4వ తేదీ నుంచి8వ తేదీ వరకు నాటిక పోటీలు జరుగుతాయన్నారు. నాల్గవ తేదీ రాత్రి 7.30గంటలకు ప్రేమతో నాన్న నాటిక, 9.30గంటలకు కొత్త పరిమళం నాటిక ప్రదర్శించబడతాయన్నారు. ఐదవ తేదీన రాత్రి 7.30గంటలకు ప్రక్షాళన నాటిక, 9గంటలకు నానాన నేనొచ్చేస్తా నాటిక, 10.15గంటలకు వెండి అంచులు నాటికలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఆరవ తేదీ రాత్రి 7.30గంటలకు గుర్తు తెలియని శవం నాటిక, 8.45.గంటలకు అతీతం నాటిక, 10గంటలకు వ్యవసాయం నాటికలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 7వ తేదీన 7.30గంటలకు మృత్యు పత్రం, 9గంటలకు పక్కింటి మొగుడు నాటిక, 10గంటలకు నాటిక పోటీల విజేతల ప్రకటన సభ జరుగుతుందన్నారు. 8వ తేదీ రాత్రి 7.30గంటలకు బహుమతి ప్రదానోత్సవ సభ జరుగుతుందన్నారు. రాత్రి 9గంటలకు ఘంటసాల నాటకం ప్రదర్శించడం జరుగుతుందని చెప్పారు. కళాకారులు, కళాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ, షేక్ యాసిన్‌బాబా, తాతారావు, నన్నపనేని రఘునాథ్, సిహెచ్‌వి రామకృష్ణారావు, విజయ్‌కుమార్‌రెడ్డి, డి.నరసింహారావు, ఆలమూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ఆశావర్కర్లుకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**కొల్లిపర,మే 2 ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆశావర్కర్లుకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయు జిల్లా నాయకులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.మంంగళవారం మండల పరిధిలోని మున్నంగి ఆరోగ్య కేంద్రం వద్ద మే డే వారోత్సవాల్లో భాగంగా ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు జయప్రదతో కలసి సీఐటీయు జెండాను ఆవిష్కరించారు.ఆశావర్కర్స్ ఐక్యలత వర్ధిల్లాలంటూ ఆశావర్కర్స్‌తో పాటు సీఐటీయు నాయకులు నినాదాలు చేసారు.ఈ సందర్భంగా ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ఆశావర్కర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.ఆశావర్కర్‌లు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆశావర్కర్స్ నాయకురాలు సిద్దెల రత్నకుమారి,విజయకుమారి, శకుంతల,పిశేషారత్నం,శివలీల,తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రైతు పండించిన ధాన్యానికి ప్రభుత్వమే మద్దతు ధర కల్పిస్తుంది

- -తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- -రైతు సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- -కౌలు రైతులను అధికారులు విస్మరించరాదు

**బాపట్ల.మే02,ప్రభాతవార్త :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో 40 వేల మెట్రిక్ టన్నులు కోనుగోలు చేసే అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెలతామని రా ష్ట్ర ఉప ముఖ్యమంత్రి,దేవాదాయశాఖమంత్రి,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం మంగళవారం స్థానికజిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో నిరుపేదా ఎస్సీ,ఎస్టీ,బీసి,ఓసిలకు 255 ఎకరాల భూమిని పంపిణి చేయడానికి ఎసైడ్ కమిటి అధికారికంగా అమోదించిందన్నారు. ఎస్సీలలో 367,ఎస్టీలలో 90,బిసి 15,ఓసిలలో 27 మందికి అసైన్‌డ్‌మెంట్ భూములను అందించటం జరుగుతుందన్నారు. ధాన్యానికి ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే మంచి ధర లబిస్తుందన్నారు. లక్ష్యం మేరకు జిల్లాలో ధాన్యం సేకరణ పూర్తయిందన్నారు. మరో 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కోనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా జిల్లాలో పండిన పసుపు పంటను కొనుగోలు చేయాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సాగునీటి కాలువల పూడికతీత పనులు,మరమత్తులు చేపట్టాలన్నారు. దెబ్బతిన్న మొక్కజోన్న పంటను గుర్తించడానికి సర్వే చేయాలన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా రోగ్యం పై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. నాడు నేడు కార్యక్రమంతో వైద్యశాలల్లో ఖాలీపోస్టులన్ని భర్తీ చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు.రెండవ ధశలో 543 పాఠశాలలను రూ.192 కోట్లతో అభివృది చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే ఇటువంటి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడా జరుగలేదన్నారు. మే 15వ తేది లోగా ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలకు పెండ్డింగ్ బిల్లులన్ని చెల్లిస్తామన్నారు. అభివృద్ధిలో బాపట్ల జిల్లాను ప్రధమస్ధానంలో నిలపడానికి కృషి చేయాలన్నారు. వేసవిలో నిరుపేదలకు ఉపాధి కల్పించేలా ఎన్ఆర్‌జిఎస్‌పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు.సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్లద్వారా నీటి రవాణాకు చర్యలు తీసుకోవాలన్నారు. వేమూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బ ందులు పడుతున్నారన్నారు. ఆర్అండ్‌బి రహదారుల నిరా ్మణానికి ఎస్సీ.ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు మంజూరు చేసినప్పటికి పనులు ప్రారంబించక పోవడాన్ని ఆయన ప్రశ్నించారు.జాప్యం చేసే గుత్తే దారుల పై చర్యలు తీసుకోవాలన్నారు. మురగునీటి పంట కాలువల మరమత్తులు పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. దొనెంపూడిలో వైద్యశాల నిర్మానం మొదలు కాకపోవడంపై అధికారులను అడిగితెలుసుకున్నారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న మొక్కజోన్న పంటను తక్షణమే ప్రభుత్వం కోనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ చీఫ్,ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు ఎదుర్కోంటున్న సమస్యను అధికారులు క్షేత్రస్ధాయిలో తెలుసుకుని పరిష్కరించాలన్నారు. రైతులు సమస్యలు,శాస్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంట కాలువలోకి సముద్రపు నీరు వస్తున్నందున రైతులు నష్టపోతున్నారన్నారు. భూగర్భ జలాలు పెరగానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ లేటు ఖరీఫ్‌లో వచ్చిన ధాన్యాన్ని అధికారులు కోనుగోలు చేయాలన్నారు. అకాల వర్షంతో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతున్నారన్నారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ అక్కాయపాలెం,పాపాయపాలెం గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారానికి ఎత్తుపోతల పధకం ఏర్పాటు చేయాలని ఇన్‌చార్జ్ మంత్రిని కోరారు. చీరాల వేటపాలెం మండలాలల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి మాట్లాడుతూ వ్యవసాయ అధారిత ప్రాంతమైన బాపట్లలో రైతులు పండించిన పంటలను పూర్తిస్ధాయిలో ప్రభుత్వమే మద్దతు ధరతో కోనుగోలు చేయాలన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి ప్రధాన మైన పంట కాలువలు,మురుగు కాలువలు 25 ఏళ్ళుగా శుభ్రం చేయలేదని వాటివలన రైతులకు నష్టం కల్గుతుందన్నారు. చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ చీరాల పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చర యలు తీసుకోవాలన్నారు.రైతులకు నష్టం కల్గకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. శాసన మండలి సభ్యులు లక్ష్మణరావు మాట్లాడుతూ వ్యవసాయంలో 70 శాతంగా శ్రమించే కౌలు రైతులను అధికారులు విస్మరిస్తున్నారన్నారు. సీసి ఆర్‌సి కార్డుల ద్వారా అధికంగా రుణాలు ఇవ్వాలన్నారు. బ్రీటీష్ కాలంలో నిర్మించిన గుంటూరు చానల్‌ను పత్తిపాడునుంచి బాపట్ల జిల్లాలోకి విస్తరింప చేయాలన్నారు. కేవలం రూ.120కోట్లు వెచ్చిస్తే 50వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు.జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలోని చెరులన్నింటిని పూర్తి స్ధాయిలో నింపామన్నారు. గ్రామాలు పట్టణ శివారు ప్రాంతాలకు ట్యాంకర్లద్వారా తాగునీటి రవాణాకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెసి సిహెచ్ శ్రీధర్,ప్రకాశం జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,,డిఆర్‌వో కె.లక్ష్మిశివజ్యోతి,బుడాచైర్మన్ దేవినేని మల్లికార్జున్,ఆర్‌డివోలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



:సమావేశంలో మాట్లాడుతున్న రా ష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయశాఖమంత్రి,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొట్టు సత్యనారాయణ



# కూలిపోయిన డ్రెయిన్‌పై విచారణ జరపాలి

**- మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ డిమాండ్**


**పొన్నూరు,మే 2,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అవినీతి రహిత పాలన అందిస్తున్నామని చెప్తుంటే, ఆ పార్టీ నాయకులు, అధికారులు కుమ్మక్కై ప్రజాధనాన్ని లూఠీ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలో ఇటీవల వర్షానికి కూలిపోయిన నిర్మాణంలో వున్న డ్రెయిన్‌ను మంగళవారం పరిశీలించారు. నరేంద్రకుమార్ మాట్లాడుతూ స్వార్ధ ప్రయోజనాల కోసం పనులు సృష్టిస్తున్నారని, డిజైన్లకు ఉన్నతాధికారులు అనుమతులు లేకుండా పట్టణంలో పనులు జరుగుతన్నాయన్నారు. తద్వారా పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నా పట్టించుకొనే నాధుడు లేకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఉన్నతాధికారులైన పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పురపాలకశాఖ డైరెక్టర్, ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్ తదితరులకు పొన్నూరులో జరుగుతున్న అవినీతిపై అనేకసార్లు ఫిర్యాదులు చేశామన్నారు. అయినప్పటికీ వారు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. పట్టణంలో వైకాపా నాయకులే కాంట్రాక్టర్ అవతారం ఎత్తి పెద్ద ఎత్తున లూఠి చేస్తున్నారన్నారు. నాణ్యతలేని పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ఎవరు? అని ప్రశ్నిస్తే చెప్పే నాధులు కరువయ్యారన్నారు. ఒకరిపేరుతో పనులు శాంక్షన్ చేయించుకొని మరొకరు పనులు చేస్తున్నారని మాకు ఉన్న సమాచారం మేరకు ఈ పడిపోయిన డ్రెయిన్ కాంట్రాక్టును దాసరి నారాయణరావు అనే వ్యక్తి చేస్తున్నట్లు తెలిసిందన్నారు. వాస్తవానికి పనులు శాంక్షన్ అయింది ఆయన పేరుతో కాదన్నారు. కూలిన డ్రెయిన్ అంశంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకొనే వరకు ఊరుకొనే ప్రశ్నేలేదన్నారు. కార్యక్రమంలో పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, మైలా వెంకట రామరాజు, ఎద్దు సోంబాబు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, ఆకుల సాంబశివరావు, తానికొండ లక్ష్మీనారాయణ, పిన్నమనేని కోటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, అలపర్తి చంద్రమోహన్, సిలార్‌బాషా, మొవ్వా వెంకటకృష్ణయ , సుబ్బారెడ్డి, రవి, కత్తుల రవికిరణ్, తోట ప్రసాద్, యన్నం కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనల ప్రకారమే డ్రెయిన్ల నిర్మాణం

**- వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు**

**పొన్నూరు,మే 2,ప్రభాతవార్త:** పట్టణంలోని 26వ వార్డులో నిర్మాణం జరుగుతున్న రోడ్లు, డ్రెయిన్లలలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చేపట్టడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వార్డులో కాలువ నిర్మాణంలో ఉండగా ఒకవైపు కూలిపోవడం జరిగింది. దీనిపై టిడిపి నాయకులు నాణ్యత లేకుండా నిర్వహిస్తున్నారని ఆరోపించడంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. నూతనంగా నిర్మాణం జరిగిన కాలువపై సదరు కాలువ వద్ద నివాసం ఉంటున్న ఒక ఇంటి గోడ కూలి పచ్చిగా వున్నటువంటి కాలువపై పడడంతో కూలిపోయిందన్నారు. టిడిపి నాయకులు వాస్తవాలను కప్పిపుచ్చి అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారన్నారు. కూలిపోయిన డ్రెయిన్ నాణ్యతమై విచారణ చేయమని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కాంట్రాక్టు తప్పిదం ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఆరోపిస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు బినామి పేర్లతో కాంట్రాక్టులు చేయడం లేదన్నారు. టిడిపి అవాస్తవాలను ఖండిస్తున్నట్లు చెప్పారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 20వ వార్డులో నిర్మాణం చేసిన కాలువ పూర్తిగా కొట్టుకుపోయిందని, దానిపై విచారణ చేయాలని నాటి ప్రతిపక్ష కౌన్సిలర్లు డిమాండ్ చేసినప్పటికీ అప్పటి కౌన్సిల్ పట్టించుకోలేదన్నారు. పైగా సదరు కాంట్రాక్టరుకు నాటి ఇన్‌చార్జి కమిషనర్ సాంబశివరావు చౌదరి బిల్లులను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. నాటి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, అధికారులే పనులను బినామీ పేర్లతో చేసుకొన్నారన్నారు. వారు అవలంభించినట్లుగానే ప్రతి ఒక్కరూ అవలంభిస్తారనే అపోహతో కిలారి వెంకటరోశయ్య బినామి పేర్లతో వర్కులు చేయిస్తున్నారని చెప్పడంలో నిజం లేదన్నారు. సమావేశంలో అమిరినేని సాంబశివరావు, యందేటి వెంకటసుబ్బయ్య, మ ంద్రు అనిత, కొల్లేరు శ్రీనివాసరావు, చుండూరు వీరయ్య, బొద్దులూరి రంగారావు, షేక్ మహ్మద్, గేరా సంజీవ్, భవనం వంశీరెడ్డి, వట్టిప్రోలు రంగారావు, షేక్ నయీంబాషా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో ఇంటివద్దకే ఆరోగ్య సేవలు

**-ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రభుత్వం వినూత్నంగా అమలుచేస్తుంది**

**బాపట్ల.మే2,ప్రభాతవార్త :** ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా వైద ్య,ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్వర్యంలో నూతనంగా ఎర్పడిని ఆరోగ్య కేంద్రాలకు ఫా ్యమిలీ డాక్టర్ విధానంను మ్యాపింగ్ చేయడంలో భాగంగా మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో ఆరోగ్య సేవలు ఇంటి వద్దనే అందించటంలో బాగంగా డాక్టర్‌లు,సిబ ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీఠ వేస్తుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు,వ్యాదినిరోధక టీకాల అధికారి,ఫ్రోగ్రామ్ అధికారులు వైద్యాధికారులు,ఆరోగ్య పర్యవేక్షకులు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# రైతు అనందరావుకు ఆర్మీ విజయ్ అపన్నహస్తం

**బాపట్లరూరల్, 2,ప్రభాతవార్త :** పిడుగుపాటుకు వరికుప్ప దగ్ధమైన రైతు అనందరావుకు పారిశ్రామిక వేత్త కాటి విజయ్‌కుమార్ రూ.50వేలు అర్ధిక సహాయాన్ని అందించారు.బాపట్ల మండలం మూలపాలెంకు చెందిన మార్పు అనందరావుకు చెందిన రెండున్నర ఎకరాల వరికుప్ప అదివారం రాత్రి పడిన పిడుగుపాటుకు పూర్తి గా దగ్గమైంది.విషయం తెలుసుకున్న విజయ్ అనందరావు కుటుంబానికి ఆర్ధిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి సాగుచేసి ధాన్యం ఇంటికి చేరే విషయంలో అకాల వర్షం దాటికి పిడుగు పడి వరి కుప్పదగ్ధం అవడం భాదాకరం అన్నారు. రైతు లేనిదే మానవ మనుగడ లేదని ప్రకృతి వైపరిత్యాలు రైతు సహానం ముందు చిన్నపోతున్నాయన్నారు.పంట నష్టపోయినరైతుకు ఏసహాయం కావాలన్నా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు విజయ్‌ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లాయర్ బిళ్ళా కమల్,స్టాన్లీ,జోగి బుల్లాబా ్బయి,గ్రామపెద్దలు వడ్డిముక్కల మోషే,బెజ్జం రాజు,వీరయ ్య,వసంతరావు,అంకాలు,సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధే వైకాపా ధ్యేయం

**పొన్నూరు,మే 2,ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలో వడ్రాణం రవి సుధాకర్ నేతృత్వంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొని ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్దిని వివరించారు. గ్రామంలో నూతనంగానిర్మాణం చేసిన కాలువల నిర్మాణానికి సంబంధించిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. గత ప్రభుత్వాలు గ్రామాలను నిర్లక్ష్యం చేశాయన్నారు.అందుకే గ్రామాల్లో రోడ్లు, కాలువలు సక్రమంగా లేక ప్రజలు అల్లాడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కిలారికి గ్రామ పొలిమేరల నుంచి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ సైఫుల్లా, కొల్లేరు శ్రీనివాసరావు, బొద్దులూరి రంగారావు, భవనం వంశీరెడ్డి, తాళ్ళపాలెం సర్పంచి చుండూరు వీరయ్య, అమిరినేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా మేరీమాత ఆలయ వార్షికోత్సవం

**నకరికల్లు, మే 2 ప్రభాతవార్త :** మండలంలోని తురుకపాలెం గ్రామంలో మాజీ ఎంపిపి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్యఆధ్వర్యంలో ఘనంగా మేరిమాత ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. ఆలయ 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలునిర్వహించారు. చర్చి ఫాదర్ నరిశెట్టి పౌల్‌రాజు, అంథోని బాలతో పాటు 24మంది విచారణ గురువులు ప్రార్ధనలు చేసారు. దివ్యబలిపూజ వైభవంగా జరిగింది. ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా వత్తుల సమర్పణ చేసారు. గ్రామంలో పెరుప్రదిక్షిణ ఘనంగా తెల్లవారుజాము వరకు నిర్వహించారు. గ్రామంలోని అన్ని వీధులలో బాణసంచాకాల్చి, తప్పెట్లతో సందడి చేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమాలను పర్యవేక్షించిన నాగోతు శౌరయ్య మాట్లాడుతూ మేరీమాత ఆశీస్సులతో గ్రామ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రత్యేక కార్యక్రమాలకు సహకారం అందించిన పెద్దలకు, గ్రామస్తులకు కృతఘ్నుతలు శౌరయ్య తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర



**మాచర్ల, మే 2 ప్రభాతవార్తః** మండలంలోని జమ్మలమడక, లింగాపురం గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యాన పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు అధిక పన్నులు వసూలు చేసి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు ద్వేషాన్ని నింపుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ సత్యనారాయణ, నాగరాజు, శ్రీనివాసరావు, సాగరస్వామి పాల్గొన్నారు.

# పిన్నెల్లి సోదరులను కలిసిన డీఎస్పీ పల్లపురాజు



**మాచర్ల, మే 2 ప్రభాతవార్తః** గురజాల డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పల్లపురాజు మంగళవారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వారికి డీఎస్పీ పుష్పగుచ్ఛం అందించారు.

# ప్రతిపక్షంపై వివక్ష తగదు : జేబీఆర్

**రెంటచింతల, మే 2 ప్రభాతవార్తః** నియోజకవర్గంలోని ప్రతిపక్షంపై ఇంతటి వివక్ష తగదని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని పశర్లపాడులో కొలువుదీరిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్లను పురస్కరించుకొని వేడుకలకు హాజరయ్యేందుకు వచ్చిన బ్రహ్మానందరెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. రెంటచింతల ఎంపీడీవో కార్యాలయం వద్ద పోలీసులు ఆయనను పోకుండా అడ్డుగా నిల్చున్నారు. ఈ క్రమంలో పోలీసులకు ఆయన మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ స్వామి వారి తిరునాల్ల సందర్భంగా దైవ దర్శనానికి బయలుదేరిన తనను అడ్డుకోవడం భావ్యం కాదని ధ్వజమెత్తారు. శాంతి భద్రతల సాకుతో మీరు చేస్తున్న ఆకృత్యాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. దైవ దర్శనానికి కూడా మీ అనుమతి అవసరమా..? మీరు మొక్కే దేవుడు ఆర్డర్ వేస్తే నన్ను అడ్డుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. కొంత సమయం తరువాత బ్రహ్మానందరెడ్డి కాన్వాయిని విడిచిపెట్టగా.. ఆయన స్వామి వారి దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చపారపు అబ్బిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుమంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాసరావు, కావూరి నాగయ్య, నల్లబిరుదు నరసింహారావు, నీలం మల్లయ్య, మునినాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గోలి వాగు వద్ద రోడ్డు ప్రమాదం

**రెంటచింతల, మే 2 ప్రభాతవార్తః**

మండలంలోని గోలి వాగు ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొనడంతో ఏడుగురికి గాయాలయ్యాయి. మాచర్ల నుంచి కొందరు తంగెడ సమీపంలోని మదార్సాకు బయలుదేరారు. గోలి వాగు వద్దకు వచ్చే సరికి ఓ వ్యక్తి ఆటో ఆపాలని కోరుతూ చేయి ఎత్తగా డ్రైవర్ ఆటోను నిలిపాడు. వెనుకగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో అల్లాభక్షు, అఫీజ్, అల్లాబి, సైదులు, పేర్రెడ్డి, అల్లాబి దావూదు తదితరులు గాయపడ్డారు. దీనిపై ఎటువంటి కేసు నమోదు కాలేదు.

# అన్ని వర్గాలకు అండగా నిలిచిన ఘనత వైకాపాదే

## ఎమ్మెల్యే పీఆర్కే

**రెంటచింతల, మే 2 ప్రభాతవార్తః** రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రెంటచింతలలోని అల్లం జోసఫ్‌రెడ్డి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి రూ. లక్ష దాకా లబ్ధి చేకూరిందన్నారు. జాతీయ రహదారి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలను కోల్పోయిన వారికి ఆదుకుంటామన్నారు. ఈ సమావేశంలో వైసీపీ కన్వీనర్ పూజల రామయ్య, మాజీ సర్పంచ్‌లు అల్లం పత్రాపరెడ్డి, మర్రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ఎంపీపీ చౌడేశ్వరి, యార్డు వైస్ చైర్మన్ ఇన్నారెడ్డి, జీడీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ మోదుగు శ్రీనివాసరెడ్డి, దాసరి ఆంతోని కొండాటి రాజు, కిరీటిరెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

## శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ జీఎం సైదారెడ్డి



**కారంపూడి, మే 2 ప్రభాతవార్తః** విధి నిర్వహణలో కార్మికులు ప్రమాదాలు జరగకుండా జాగ్రతలు పాటించాలని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సైదారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో మేడే వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మేడే జెండాను ఆవిష్కరించారు. సైదారెడ్డి మాట్లాడుతూ కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. పనికి తగిన వేతనం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ బాలమురళీకృష్ణ, సీఎస్‌వో సత్యలింగమూర్తి, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జనార్ధనస్వామి వార్షిక మహోత్సవాలు

**కారంపూడి, మే 2 ప్రభాతవార్తః** మండలంలోని చింతపల్లి గ్రామంలో జనార్ధనస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. గత నాలుగు రోజులుగా దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మహా పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తులు కోలాహలంగా పాల్గొన్నారు. ధ్వజారోహణ, ధ్వజ ఆరాధన, నివేదన, నిరాజన కార్యక్రమాలను యాజ్ఞీక స్వామి కొండవీటి వేణుగోపాలాచార్యులు, అర్చకులు మారేపల్లి జగదీష్‌బాబు నిర్వహించారు. దీంతో ఉత్సవాలు ముగిశాయి

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# గుండ్లపల్లిలో సచివాలయం, విలేజ్‌క్లినిక్‌లు ప్రారంభం



**నకరికల్లు, మే 2 ప్రభాతవార్త :** మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, విలేజ్‌క్లినిక్‌లను రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబాటి రాంబాబు ఎంపి శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ భవనం రాఘవరెడ్డి పాల్గొని మంత్రి అంబాటి రాంబాబు, ఎంపీలకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీల కమ్యూనిటీ హాల్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి మంత్రి అంబాటి రాంబాబు మాట్లాడారు. తన ఊపిరి ఉన్నంత వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే ఉంటానని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలోని ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో కులం, మతం, రాజకీయాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కొరకు రూ.70కోట్లు వ్యయం చేసామని పేర్కొన్నారు.ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేసామని ఈ సందర్భంగా మంత్రి అంబాటి రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**నరసరావుపేట టౌన్, మే 2 ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిరంగిశెట్టి రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. జూపూడి గ్రామంలో శివాజి విగ్రహం ధ్వంసం చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో హిందూ సమాజంపై దాడులు పెరుగుతున్నట్లు వారు ఆందోళన వ్యక్తం చేసారు. అదే విధంగా శాంతి,భద్రతాలు పూర్తిగా క్షిణిస్తున్నట్లు ఆందోళన వ్యక్తంచేసారు. హిందూ దేవాలయాలకు, దేవతామూర్తులకు కనీసం ప్రభుత్వం రక్షణ కల్పించలేక పోవటం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి జరిగిన సంఘటనపై చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా ఏర్పాటు చేయాలని నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జి రంగిశెట్టి రామకృష్ణ కోరారు.

# వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుంది



**రొంపిచర్ల, మే 2 ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మండలంలోని అన్నారం, తుంగపాడు గ్రామాలలో రచ్చబండ కార్యక్రమాని ్న ఆయన పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రజలలో సానుభూతి పొందేందుకు వైకాపా నాయకులు ఎన్నో ప్రయత్నాలు చేసారని తెలిపారు. ప్రజలు వాటిని నమ్మి మోసపోయారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోవటం మానివేసారని, లంచాలు, కమీషన్లతో దోచుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది అధికారపార్టీకి చెప్పారని డాక్టర అరవిందబాబు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకు పోరాటం



**నరసరావుపేట టౌన్, మే 2 ప్రభాతవార్త :** విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకు నిరంతరం పోరాటం చేస్తామని సిపిఐ, సిపియం నాయకులు అన్నారు.మంగళవారం స్దానిక సిపిఐ కార్యాలయంలో నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, షీలార్, ఉప్పలపాటి రంగయ్య, ఆంజనేయులు విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పోరాటానికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా ఉదయం రాస్తారోకో జరుగుతుందన్నారు. గుంటూరు రోడ్డు వై జంక్షన్ వద్ద నిర్వహించే రాస్తారాకో కార్యక్రమానికి వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు నాయకత్వం వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ వంతు సంఘీభావం తెలపాలని ప్రజలకు నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, సీలార్, ఉప్పలపాటి రంగయ్య తదితరులు కోరారు.

# మాజీ స్పీకర్ డాక్టర్ కోడెలకు ఘన నివాళి



**నకరికల్లు, మే 2 ప్రభాతవార్త :** మాజీ సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు మాజీ ఎంపిపి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నివాళి తెలిపారు. స్థానిక కమ్మ విద్యార్ధుల వసతిగృహంలో ఉన్న డాక్టర్ కోడెల విగ్రహానికి పూలమాలలు వేసి నివాలి అర్పించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఎన్నో సంవత్సరాల పూర్వమే పేద విద్యార్ధులు చదువు కొరకు హాస్టల్ ఏర్పాటు ఆయన ఆధ్వర్యంలో జరిగిందన్నారు. అదే విధంగా కోటప్పకొండ వంటి ప్రసిద్ద శైవక్షేత్రానికి అందించిన సేవలు, అభివృద్ధికి కోడెల చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని గుర్తుచేసారు. తెలుగుదేశం పార్టీ స్థాపన నుండి అన్న ఎన్టీఆర్, చంద్రబాబు వెంట నడిచి ప్రజల కోసం ఎన్నో ఉన్నతమైన కార్యక్రమాలు నిర్వహించారన్నారు. అభివృద్ధి అ ంటే కోడెల అని నానుడి ఇప్పటికి ప్రజల గుండెల్లో ఉందని నాగోతు శౌరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ నాగోతు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ విద్యార్ధులకు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు

**నరసరావుపేట, మే 2 ప్రభాతవార్త :**

ఈశ్వర్ కళాశాల విద్యార్ధులకు 2022-23 విద్యా సంవత్సరంలో ప్రముఖ కంపెనీలలో మంచి వేతనాలతోఉద్యోగాలు లభించాయని కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగాలు సాధించినవిద్యార్ధులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కార్యదర్శి కరీం, డైరెక్టర్ షరీఫ్‌లు వివరాలు తెలిపారు. వివిధ బ్రాంచీల నుండి 198విద్యార్ధులకు గాను 171మంది విద్యార్ధులకు ఉద్యోగాలు లభించాయని పేర్కొన్నారు. టిసియస్, జెన్‌పాక్ట్, హెచ్‌సిఎల్, సదర్లాండ్, టివిఎస్ వంటి ప్రతిష్టాత్మక సంస్దలలో భారీ వేతనలతో ఉద్యోగాలు తమ విద్యార్ధులు సాధించారని తెలిపారు. ఈ ఏడాది విద్యా సంవత్సరంలో 95శాతం విద్యార్ధులకు ఉద్యోగాలు లభించటం జరిగిందన్నారు. నూరు శాతం ఉద్యోగాల కల్పన తమ ధ్యేయంగా కళాశాల కార్యదర్శి కరీం, డైరెక్టర్ షరీఫ్‌లు వివరాలు తెలిపారు.

# ప్రజలంతా వైకాపా వైపే ఉన్నారు

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



**నూజెండ్ల,మే2,ప్రభాతవార్త:** వైకాపా పాలనలో అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి జగన్ న్యాయం చేస్తున్నారని ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ఏపీలో అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. ఇప ్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు తెలియజేశారు. వైకాపాను 2024లో జరగనున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని విజ ్ఞప్తి చేశారు. వైకాపా తప్ప రా ష్ట్ర ప్రజలకు ఏ పార్టీ కూడా న్యాయం చేయలేదని తెలిపారు. ప్రతిపక్షాలు కుట్రలు, కుతంత్రాలతో ఎన్ని ఎత్తులు వేసినా ప్రజలు తమ వైపు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మార్కెట్‌యారు చైర్మన్ చిన్నబ్బాయియాదవ్, ఎంపిపి జయరాంరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సతీష్, సీనియర్ నాయకులు జడ్డా రామయ్య, ఒంగూరి ప్రసాద్, కొమ్మిరిశెట్టి రామారావు, పశుపులేటి కొండలు, జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తుపాకుల బ్రహ్మారెడ్డి, హనుమ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ స్పీకర్ కోడెల జయంతి



**వినుకొండ,మే2,ప్రభాతవార్త:** తెదేపా నేత దివంగత మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు జయంతి వేడుకలు స్థానిక తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి నాయకులు, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోడెల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా నాయకులు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతం నుంచి రాష్ట్ర స్థాయి నేతగా కోడెల ప్రస్థానం యువ నేతలకు ఎంతో ఆదర్శప్రాయం అన్నారు. వైద్యునిగా, రాజకీయ నాయకునిగా ప్రజలకు కోడెల చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. తెదేపాలో కోడెల బలమైన నేతగా స్థానం సంపాదించుకున్నారని అటువంటి నేత వైకాపా వేధింపులవల్ల ప్రాణాలు కోలో ్పయారని కోడెల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గన్నమనేని వెంకయ్య, పి.వి సురేష్‌బాబు, పి. సైదారావు, పెమ్మసాని నాగేశ్వరరావు, వి. పేరయ్య, సొదాగర్‌జానీ, పత్తి పూర్ణ, రోడ్డా వీరాంజనేయరెడ్డి, సోమేపల్లి బ్రహ్మయ్య, బత్తుల గోవిందరాజులు, బొట్ల అంజయ్య, మోటమర్రి నరసింహారావు, గట్టుపల్లి శ్రీనివాసరావు, పెసల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్ర కరపత్రాలు విడుదల



**వినుకొండ, మే2, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేది ఆదివారం ఉదయం 8 గంటలకు స్థానిక గుంటి ఆంజనేయస్వామి ఆలయం నుంచి పుర వీధులగుండా వివిధ ఆలయాలను కలుపుతూ హనుమాన్ శోభాయాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహక బృందం తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ప్రచార కపపత్రాలు గుంటి ఆంజనేయస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు అనంతరం విడుదల చేశారు. కార్యక్రమంలో కొత్త రామకృష్ణ, గజవల్లి నాగపవన్‌కుమార్, భాగవతుల రవికుమార్, ఇమ్మిడిశెట్టి మల్లిఖార్జున, కాశి, అయ్యప్ప, రాజేష్, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎన్‌ఎస్‌పిలో పది ఎకరాలు కేటాయించాలి



**వినుకొండ,మే2,ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని ఐదు మండలాల క్రైస్తవ సమైక్య ఐక్యత సమావేశం స్థానిక రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న యేసయ్య కోట ఏఐసిసి వినుకొండ అధ్యక్షులు క్రొత్త డేవిడ్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులను గుర్తించి స్థానిక ఎన్‌ఎస్‌పి స్థలంలో పది ఎకరాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై త్వరలో ప్రజాప్రతినిధులను, అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఆర్ రోషన్‌కుమార్, తెలుగు బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు పందుల సాల్మన్ రాజ్, సిపిఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలల్లో ఆకస్మిక తనిఖీ



**బొల్లాపల్లి, మే2, ప్రభాతవార్త:**

మండలంలోని వెల్లటూరు, నాయుడు పాలెం, పేరూరుపాడు గ్రామ సచివాల యాలను డిఎల్‌డివో ఎం. వెంకటరెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు పౌర సేవలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక ్కరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా విధులు సక్రమంగా నిర్వర్తించాలని చెప్పారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా తగిన మౌళిక సదుపాయాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.

# ఘనంగా డాక్టర్ కోడెల 75వ జయంతి

## - పాల్గొన్న టిడిపి శ్రేణులు

**నరసరావుపేట, మే 2 ప్రభాతవార్త :** పట్టణంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవిందబాబు ఆధ్వర్యంలో మంగళవారం మాజీ సభాపతిడాక్టర్ కోడెల శివప్రసాద్‌రావు 75వ



జయంతి కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఉన్న ఎన్టీఆర్, డాక్టర్ కోడెల విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ డాక్టర్ కోడెల మంచి మనసున్న వైద్యులు అని తెలిపారు. పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించేవారని పేర్కొన్నారు. పేద వారికి సేవ చేసేందుకు ఎన్టీఆర్ పిలుపుతో ఆయన రాజకీయాలలోకి వచ్చారని అన్నారు. తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని నిర్వహించిన ప్రతి మంత్రి పదవికి వన్నె తీసుకుని వచ్చారని గుర్తు చేసారు. డాక్టర్ కోడెల బాటలో, ఆయన చూపిన మార్గంలో నడుస్తామని ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లపాటి రాము, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, కొట్టా కిరణ్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, జనార్ధన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

త్రికోటేశ్వరునికి ప్రత్యేక పూజలు..

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో వేంచేసియున్న త్రికోటేశ్వరస్వామి ఆలయంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అరవిందబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి తొలి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కోటప్పకొండకు చేసిన అభివృద్ధి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతిని పురస్కరించుకుని స్వామివారికిప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగిందని డాక్టర్ అరవిందబాబు ఈ సందర్భంగా తెలిపారు. ఆయన పార్టీ నాయకులు ఉన్నారు.

# టిడిపి కార్యాలయంలో డాక్టర్ కోడెల చిత్రపటానికి ఘన నివాళులు

**చిలకలూరిపేట,మే2,ప్రభాతవార్త:** నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి, మాజీమంత్రి దివంగత నేత డాక్టర్ కోడెల శివప్రసాద్ 75వ జయంతి సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు డాక్టర్ కోడెల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా నందమూరి తారకరామారావు వి గ్రహనికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల రాజకీయ అనుభవంలో మంత్రిగా, శాసనసభ స్పీకర్‌గా నిరుపమానంగా సేవలు అందించారని ఆయన చిరస్మరణీయుడని అన్నారు. ప్రజలకోసం పోరాడేతత్వం, ఆపన్నులకు అండగా నిలిచి భరోసా ఇచ్చే గుండెధైర్యం డాక్టర్ కోడెల సొంతమని తెలిపారు. డాక్టర్ కోడెల ఎంతటి ఉన్నతపదవులు అధిరోహించినా ఒక వైద్యునిగా తన వృత్తిని వదలకపోవడం ఆయనలోని సేవా దృక్పదానికి నిదర్శనం అని కోనియాడారు. అటువంటి వ్యక్తి డాకర్ కోడెల జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను అందరం మననం చేసుకుందామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ పార్టీ కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, రాష్ట్ర టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, నియోజకవర్గ టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు కొండా వీరయ్య, పట్టణ బీసి సెల్ నాయకులు గుమ్మా ప్రసాద్, టిడిపి నాయకులు షేక్ అబ్దుల్ ఖుమీర్, షేక్ జానీభాషా, నియోజకవర్గ టిడిపి మహిళా నాయకురాలు పోపూరి లక్ష్మి, షేక్ జమాల్‌భాష, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొని డాక్టర్ శివప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.



# ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమం

**చిలకలూరిపేట,మే2,ప్రభాతవార్త:** నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోఉన్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నరసరావుపేట నియోజకవర్గ ఐటిడిపి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి మారెళ్ల అప్పారావు పాల్గొని మైటిడిపి యాప్, సోషల్‌మీడియాపై అవగాహన, ఓటరు వెరిఫికేషన్, హౌస్‌మ్యాపింగ్, ఆర్టిఎస్‌లపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు పిల్లికోటి, నరసరావుపేట ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

**నాదెండ్ల,మే2,ప్రభాతవార్త:** గణపవరం గ్రామానికి చెందిన కంభాల శివనాగేశ్వరరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.విషయం తెలుసుకున్న ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్‌నాయుడు శివనాగేశ్వరరావుకు మంగళవారం తమ ఫౌండేషన్ ప్రతినిధి ద్వారా రూ10వేలు ఆర్ ్ధక సహాయం అందచేశారు. ఈ కార ్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ తులం సుధాకర్, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. శివనాగేశ్వరరావు కుటుంబ సభ్యులు మల్లెల రాజేష్‌నాయుడుకు ధన ్యవాదాలు తెలిపారు.

# పట్టణంలో కుక్కలదాడిలో ప్రతిరోజు ఒకరికి గాయాలు

**చిలకలూరిపేట,మే2,ప్రభాతవార్త:** పట్టణంలో ప్రతిరోజు కుక్కలదాడిలో ఎవరోఒకరు గాయపడుతూనే ఉన్నారు.కాగా ఈ విషయంపై గత నెల చివరిలో జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో ఆరోపించారు. దానిమీద మున్సిపల్ చైర్మన్, కమీషనర్, అధికారులు మాట్లాడుతూ వెంటనే కుక ్కల విషయంలో తగు చర్యలు తీసుకుంటామని సభ్యులందరికి హమీ ఇచ్చారు. కానీ దానిమీద ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు.ఈ కాస్త సమయంలోనే కుక్కల దాడికి పట్టణంలోని వడ్డెర కాలనీలో మంగళవారం ఆంజనేయస్వామి గుడి సమీపంలో నివసిస్తున్న కుంచాల పరమేశ్వరరావు ఒక సంవత్సరం వయసు కలిగిన చిన్నారి పావని ఆడుకుంటుండగా కుక్క దాడిచేయటంతో పాప కంటివద్ద తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రక్కనే ఉన్నవారు ఆ కుక్కను తరిమివేసి పాపను రక్షించారు. కాగా ఆ పాపకు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ఈ కుక్కల విషయంలో యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకోకపోతే మరికొంతమంది కుక్కల బారిన పడే అవకాశం ఉంది. ఈ సంఘటనలపై ప్రజా ప్రతినిధులపై, మున్సిపల్ అధికారులపై ప్రజలు తీవ్రస్థాయిలో విమర ్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రజలు కోరుతున్నారు.

# ప్రారంభమైన రంగనాయకస్వామి కళ్యాణోత్సవాలు

**యడ్లపాడు, మే 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సొలస గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీభూసమేత రంగనాయక స్వామి వారి అలయంలో కళ్యాణోత్సవ కార్యక్రమం ప్రారంభమైందని అలయ అర్చకులు పర్చూరి రామకృష్ణమాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ స్వామివారికి పంచామృత అభిషేకాలు, విశేష అలంకరణలు చేయటం జరిగిందని, ధర్మకర్తలు అర్వపల్లి మనోహర్ దంపతులు, అర్వపల్లి బ్రదర్స్ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించటం జరిగింది. ఉత్సవ మూర్తులను ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన కార్యక్రమాన్ని నిర్వహించామని, తొలిరోజు విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షణబంధనం, దీప మండపారాధనలు, అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణ, గరుడ ముద్దలు, తీర్ద ప్రసాదాలను వితరణచేయటం జరిగిందన్నారు. మహిళలు స్వామివారి పసుపు కొట్టేకార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. రెండవ రోజు మంగళవారం స్వామివారికి బిందెతీర్ధం, నిత్యపూజ, హోమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాలను ఈవో సిహెచ్ శివయ్య పర్యవేక్షించారని, కార్యక్రమంలో భక్తులు, గ్రామపెద్దలు పాల్గొనటం జరిగిందన్నారు.



# అలోకం సేవలు మరువలేనివి

**యడ్లపాడు, మే 2, ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీకి అలోకం సత్యన్నారాయణ ఎనలేని సేవచేసారని, వారి సేవలు మరువలేనివని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఎమ్ నాగేశ్వరరావు కొనియాడారు. మండలంలోని లింగారావుపాలెం గ్రామంలో అలోకం సత్యన్నారాయణ స్వగృహ ంలో అయన మొదటి వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన సంస్మరణ సభలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో టీడీపీ నాయకులు కుర్రా అప్పారావు, పావులూరి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు పుల్లగూర భక్తవత్సలరావు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు పుల్లగూర జాన్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పుల్లగూర సునీల్, తిమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్ ఎలికా రాఘవులు, గ్రామస్థులు అలోకం పెద్దబ్బాయి, కట్టా శ్రీహరిరావు, నంబూరి కృష్ణారావు, తోకల రాజేష్, అలోకం హనుమంతరావు, చిలకలూరిపేట మండల టీడీపీ నాయకులు కొండ్రగుంట శ్రీనివాసరావు పాల్గొన్నారు.



**నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి**
(ఎస్టాబ్లిష్‌డ్ ఇన్ : 1967. Regd. No. 56 of 1967) "జె.కె.సి. కాలేజ్ క్యాంపస్", గుంటూరు - 6.
**విద్యాసంస్థల అభివృద్ధికై విరాళముల కొరకు విజ్ఞప్తి**

గుంటూరులో సాధారణ, సాంకేతిక మరియు ఉన్నతవిద్య ప్రధానోద్దేశ్యంగా నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి 1967వ సంవత్సరములో స్థాపించి, అదే సంవత్సరము భారత సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం క్రింద రిజిస్టర్ చేయబడినది. నేడు నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి, గుంటూరు వారి ఆధ్వర్యములో విజయవంతంగా నడుపబడుచున్న (1) జె.కె.సి. కాలేజి, గుంటూరు (2) డా.కె.ఎల్.పి. పబ్లిక్ స్కూలు, గుంటూరు (3) ఆర్.వి.ఆర్.ఆర్. కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, గుంటూరు (4) ఆర్.వి.ఆర్. & జె.సి. కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, చౌడవరము (5) జె.సి. కాలేజి ఆఫ్ లా, గుంటూరు (6) చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, చౌడవరము (7) మాదల శకుంతల భాస్కర్ కాలేజి ఆఫ్ నర్సింగ్, గుంటూరు విద్యాసంస్థల అభివృద్ధికి (అదనపు పి.జి. కోర్సులు, అదనపు తరగతులు ప్రారంభించుటకు మరియు అదనంగా వసతి ఏర్పాట్లు, నూతన ప్రయోగశాలలు, ఎక్విప్ మెంట్, హాస్టల్స్, నూతన తరగతి గదులు ఇతరములైన సౌకర్యములు కల్పించుటకు) విరాళములు అందజేయవలసినదిగా పారిశ్రామికులు, వ్యాపారసంస్థలకు, సేవా ట్రస్ట్ లకు, వితరణ శీలురైన ప్రజలకు, మా విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, విద్యావ్యాప్తికి దోహదము చేయతలచిన ప్రతి ఒక్కరికి వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

విరాళములు అందచేయువారు తమ విరాళములను "నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి, గుంటూరు" పేరున అకౌంట్ పేయి డిమాండ్ డ్రాఫ్ట్ / బ్యాంకర్స్ చెక్ / పే ఆర్డరు / చెక్ ల ద్వారా కవరింగ్ లెటరుతో అందజేయవలసినదిగా మనవి.

వీటిపై ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80-జి క్రింద మినహాయింపు లభిస్తుంది.

గుంటూరు
తేది : 02-05-2023
నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి యాజమాన్యము

# జీవితాన్ని చదివిన జ్ఞానశీలి రజనీకాంత్ విమర్శించే స్థాయి మీకు లేదు

ఈదర వెంకట పూర్ణచంద్



**తెనాలి,మే 2, ప్రభాత వార్త :** జీవితాన్ని చదివిన జ్ఞానశీలి ప్రపంచ దేశాల్లో తనదైన నటనతో అభిమానులను ఏర్పర్చుకున్న మహానటుడు రజనీకాంత్‌ను విమర్శించే స్థాయి వైఎస్ఆర్‌సిపి నాయకులకు లేదని ఆయనపై అవాకులు, చవాకులు పేలిన నాయకులు తగు మూల్యం చెల్లించుకోక తప్పదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ వైసిపి నేతల తీరును దుయ్యబట్టారు. మంగళవానం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇటీవల విజయవాడలో ఎన్టీఆర్ లెజెండరీ అవార్డు అందుకునేందుకు వేంచేసిన రజనీకాంత్ సభావేదిక ముందు ఎన్టీఆర్ గొప్పతనాన్ని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు తన విజన్‌తో సాధించిన అభివృద్ధిని వాస్తవ అంశాలను ప్రస్తావిస్తే వైసిపి నాయకులు ఓర్వలేక పోవడానికి కారణం ఏమిటన్నారు. కోట్లాది రూపాయలు ఆస్తులు ఉన్నా అసాధరణ వ్యక్తిగా గుర్తింపు ఉన్న సాధారణ జీవితాన్ని గడిపిన ఎంతో మందికి ఆదర్శంగా ఉన్నటువంటి రజనీకాంత్ పట్ల వైఎస్ఆర్‌సిపి విమర్శలకే పనికివచ్చే వ్యక్తులు తమ పరిస్థితి ఏమిటో తెలియని వారు మాట్లాడిన మాటలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. ఆకాశంపై ఉమ్మి వేసే ప్రయత్నం చేస్తే తిరిగి వారిపైనే పడుతుందన్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడికి రజనీకాంత్‌కి ఉన్న స్నేహ బంధం క్రమంలో రజనీకాంత్ మాట్లాడిన మాటల్లో కూడా ధ్వందార్ధలను తీసే నీచ సంస్కృతి గల వైసిపి నాయకులు తగు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఆ రోజున వైశ్రాయ్ హోటల్‌లో చంద్రబాబుతో రజనీకాంత్ కూడా ఉన్నారని, పేపరు కట్టింగులు చూపిస్తూ వైసిపి నాయకులు విమర్శించే తీరు విడ్డూరంగా ఉందన్నారు. సమాజం పట్ల బాధ్యతగా ఉండే వ్యక్తులను ఇష్టమొచ్చినట్లు విమర్శిస్తే సహించేది లేదన్నారు.

# అనాధ ఆశ్రమ చిన్నారులకు అన్నదాన సేవలు

**తెనాలి,మే 2, ప్రభాత వార్త :** స్థానిక 28వ వార్డు కౌన్సిల్ యాతాటి అనిల్ తండ్రి ప్రసాదరావు సంస్మరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ ఐక్యవేదిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమ చిన్నారులకు మంగళవారం అన్నదాన సేవలు నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు అక్కిదాసు కిరణ్‌కుమార్ అన్నదాన సేవలను ప్రారంభించారు. కార్యక్రమంలో 26వ కౌన్సిలర్ షేక్ నూర్ ఇస్మాయిల్, విలియమ్స్, ఉన్నవ స్మాలన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆస్తమా అవగాహనకు ఆచరణ నియమాలు

**విజయవాడ, మే 2, ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా ఆస్తమాతో బాధపడుతున్న 262 మిలియన్ల మంది ప్రజలకు ప్రపంచ ఆస్తమా దినం సందర్భంగా ఈ ఏడాది "ఆస్తమా కేర్ ఫర్ ఆల్" సంస్త నాణ్యమైన మందులు ఆరోగ్య సంరక్షణ వనరులను అందించడం ద్వారా వ్యాది తీవ్రతను తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆ క్రమంలో ఎస్‌వి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 70శాతం తీవ్రమైన ఆస్తమా కేసులు వైద్యపరంగా గుర్తించబడక, ప్రాధమికంగా రోగులకు వైద్యం అందకుండా ఉంటోందని, పరిస్థితిని అర్థంచేసుకొని ముందుగానే నియంత్రించాలని అన్నారు. పల్మోనాలజిస్ట డాక్టర్ జి.గోపికృష్ణ మాట్లాడుతూ ఇన్‌హిలేషన్ థెరపి అనేది ఉబ్బసం నిర్వాహణకు మూలస్తంబం అయినప్పటికి భారతదేశంలో ఇన్‌హెలర్‌లతో ఇబ్బందులు తప్పవనే సామాజిక రుగ్మత వ్యాది నిర్ధారణకు అడ్డుగా నిలుస్తోందన్నారు.

# స్మృతివనం ఆవరణలోని వర్షపు నీటిని డ్రెయిన్‌లకు మళ్ళించాలి

: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,మే 2,ప్రభాతవార్త**

అంబేద్కర్ స్మృతి వనంలో వర్షపు నీటిని యుద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టి వాటిని డ్రెయిన్ లోకి మళ్ళించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. స్వరాజ్య మైదనంలో నిర్మాణం జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఆయన మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు నిర్వహించాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. కారిడార్ మొత్తంలో గ్రైనైట్ ఫుట్‌పాత్,ల్యాండ్ స్కెప్,కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన అన్ని భాగాలు కలిపి జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయం లోపు ప్రధాన విగ్రహంతో పాటు మిగిలిన పనులు సైతం పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆయనతో పాటు క్వాలిటీ కంట్రోల్ అధికారులు,ఎపీఐఐసి అధికారులు,కెపిసి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయద్దు

: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,మే 2,ప్రభాతవార్త**

బహిరంగ ప్రదేశాల్లో,డ్రైన్ల కాల్వల్లో చెత్తను వేయవద్దని,అలా వేయడం వలన దోమల వ్యాప్తి పెరిగి అనారోగ్యాలు కలుగుతాయని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజలకు హితవు పలికారు. తూర్పు నియోజక వర్గంలో సర్కిల్-3 పరిధి లోని 13,14 డివిజన్లలో ఆయన మంగళవారం క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 13వ డివిజన్ లోని జెడి నగర్‌లో,14వ డివిజన్ లోని శాంతినగర్,ఎన్ఎస్ఎం స్కూలు ప్రాంతం,దర్శిపేటలో పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా డివిజన్లలో జరుగుతున్న చెత్త సేకరణ పనులను ఆయన పర్యవేక్షించారు. డివిజన్ పరిధి లోని శానిటేషన్ సిబ్బంది హాజరును ఆయన పరిశీలించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణ యూజర్ ఛార్జీలను క్రమం తప్పకుండా చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. స్థానిక ప్రజలతో ఈ సందర్భంగా ఆయన ప్రత్యక్షంగా మాట్లాడుతూ తడి,పొడి చెత్తను విడివిడిగా చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గృహ వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధిస్తామని,చెత్తను రీ సైక్లింగ్ చేయడం ద్వారా సేంద్రియ ఎరువులుగా మార్చి తిరిగి ప్రకృతి లోకి తీసుకురాగలమని ఆయన ప్రజలకు వివరించారు.బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని అవగాహన కల్పిస్తూ సచివాలయాల పరిధి లోని ప్రతి ఇంటికి నోటీసులనంటించాలని కార్యదర్శులను ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ పర్యటనలో 14వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబశివరావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరీముల్లా,శానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు,సచివాలయ,ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్యుడిగా ప్రజా సేవకుడిగా కోడెల సేవలు చిరస్మరణీయం

వీరవల్లి మురళి

**తెనాలి, మే 2, ప్రభాత వార్త :** వైద్యుడిగా, ప్రజా సేవకుడిగా సుదీర్ఘకాలం కోడెల శివప్రసాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని గణేష్‌యూత్ కన్వీనర్, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరవల్లి మురళి అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాద్ 76వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక జెఎంజె స్వధార్ హోమ్‌లో మంగళవారం గణేష్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత కోడెల శివప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వధార్ హోమ్‌లోని నిరాశ్రయులకు పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన కోడెల శివప్రసాద్ అంచలంచలుగా ఉన్నత స్థాయికి ఎదిగారని, వైద్యుడిగా, రైతు నాయకుడిగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. రూపాయికే వైద్యం అందించడం ద్వారా పేదల హృదయాల్లో రూపాయికి వైద్యం చేసే డాక్టర్‌గా నిలిచిపోయారని అన్నారు. ఎన్నో ఆదర్శభావాలు ఉన్నటువంటి డాక్టర్ కోడెల ఆశయ సాధనకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మారౌతు సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాద్ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. స్పీకర్‌గా ఉన్నప్పటికి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. అంగలకుదురు ఉప సర్పంచ్ కనగాల భూషణం మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పల్నాడు ప్రాంతమే కాకుండా రాష్ట్రం నలుమూలల అభివృద్ధికి మంత్రిగా తనదైన శైలిలో కృషి చేసి పది మందిలో తన ప్రత్యేకతను చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొద్దులూరి వేణు, గొల్లపూడి సాయిగిరి, ఆలపాటి వెంకట్రామయ్య, విష్ణు, ఎల్.ఎం.ఖాదర్, మన్నెం వాసుదేవరావు, ముక్కాముల వెంకట సుబ్బయ్య, నిజాముద్దీన్, విఠల్, దాసరి సత్యనారాయణ, చిన్న తదితర కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# స్టిక్కర్ల ప్రచారం ఆపండి...పంట చేజారిన రైతులను ఆదుకోండి

జనసేన జిల్లా అధ్యక్షులు గాదె

**తెనాలి, మే 2, ప్రభాత వార్త :** అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు సంచులు భుజాన తగిలించుకుని ప్రతి గడపకు వెళ్ళి స్టిక్కర్లు అంటించడం మానేసి పంట చేజారిన రైతులను పరామర్శించి ఆదుకోవాలని పాలకులను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొలకలూరు గ్రామ పొలాల్లో వర్షాల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న పంటను జనసేన నాయకులు పరిశీలించి రైతులను పరామర్శించారు. జరిగిన పంట నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెనాలిలో జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విత్తునుండి పంట కొనుగోలు చేశారని, పాలకులు ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు అకాల వర్షాలకు పంట నష్టం జరిగి అల్లాడుతున్న రైతాంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాలకు అద్దె చెల్లించే పరిస్థితి కూడా లేదన్నారు. రైతు పంట కాపాడుకోవడానికి కనీసం టార్పాలిన్ పట్టాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో వ్యవసాయశాఖ వ్యవహరిస్తుందన్నారు. తడిసిన పంట గురించి కొలకలూరు రైతు భరోసా కేంద్రంలో విచారిస్తే పంట కొనుగోలు ఉత్తర్వులు ఇంకా రాలేదని ఇక్కడి అధికారులు చెబుతున్నారని, దీన్ని బట్టి రైతులపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ద ఏపాటిదో గ్రహించాలన్నారు. ఓట్ల కోసం బటన్ నొక్కడం, ఓట్లు ఎలా రాబట్టాలి అనే ఆలోచన తప్ప పంటకు గిట్టుబాటు రూ.2,150లు అయితే దళారీలు రూ.1560కొనుగోలు చేస్తున్నారని, దీన్ని అరికట్టే రైతులకు లాభసాటిగా ఉండే విధంగా సరుకును భద్రపర్చుకునే పరిస్థితి లేదన్నారు. పార్టీ జాయింట్ సెక్రటరీ బండారు రవికాంత్ మాట్లాడుతూ గడప గడపకు శాసన సభ్యులు వచ్చిన్నపుడు సమస్య ఆయన దృష్టికి తీసుకువెళ్ళనీయకుండా స్థానిక నాయకులు అడ్డుకుంటున్నారని, అస్థవ్యస్థ విధానాల వల్ల విద్యుత్ కోతలు, ముఖ్యంగా పల్లెల్లో అనధికార విద్యుత్ కోతలు పెరిగాయన్నారు. సగుట ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఇబ్బందుల్లో ఉన్న రైతులను ఆదుకునే కార్యచరణను కాలయాపన చేస్తూ నాయకులు పబ్బం గడుపుకుంటున్నారని జనసేన నాయకులు ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, మండల అధ్యక్షుడు మధుబాబు, కె.సీతారామరాజు, బెల్లపు యశ్వంత్, జాకీర్ హుస్సేన్, తోటకూర రమణరావు, అమ్మిశెట్టి హరికృష్ణ, గుంటూరు కృష్ణమోహన్ పాల్గొన్నారు.



# థాయిలాండ్ సదస్సులో పాల్గొన్న డాక్టర్ కిరణ్‌నాగ్

**వేమూరు,మే 2, ప్రభాత వార్త :** థాయిలాండ్‌లో జరిగిన యునైటెడ్ కాన్ఫరెన్స్ సదస్సుకు సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున తనయుడు డాక్టర్ డాక్టర్ కిరణ్‌నాగ్ హాజరయ్యారు. గత నెల 28వ తేది నుండి మే 1వ తేది వరకు థాయిలాండ్‌లో యునైటెడ్ నేషన్స్ న్యూయార్క్ వారు ఈ సదస్సు నిర్వహించారు. షుమారు 75దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సంవత్సరంలో పాల్గొనగా మన దేశం నుంచి డాక్టర్ మెరుగ కిరణ్‌నాగ్ హాజరయ్యారు. ఈ సదస్సులో పారిశ్రామిక రంగ అభివృద్ధికి యువత తీసుకోవాల్సిన చర్యలు మరియు యువ పారిశ్రామిక వేత్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సదస్సు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమాన్ని అకాడమిక్ లీడ్ పాలిన్ జి ఎగ్లేర్ మరియు డైరెక్టర్ జనరల్ ఫవాద్ ఆలీ నిర్వహించినట్లు మెరుగు కిరణ్‌నాగ్ వివరించారు.



# జిల్లా స్థాయి పదవులు పొందిన వారిని అభినందించిన ఎమ్మెల్యే శివకుమార్

**తెనాలి,మే 2, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా వైఎస్ఆర్ సిపి రైతు విభాగం అధ్యక్షులు నియమితులైన ఉడుతూరి ఓం ప్రకాష్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులుగా నియమితులైన ఉద్దగిరి మురళి, జిల్లా సాంస్కృతిక శాఖ అధ్యక్షులుగా నియమితులైన చేకూరి సాంబశివరావు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా నియమితులైన ఆవుల సుందర్‌రెడ్డిలు మంగళవారం స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ నూతనంగా జిల్లా స్థాయి పదవులు పొందిన నాయకులకు అభినందనలు తెలియజేస్తూ పార్టీ పురోభివృద్ధి కోసం సమిష్టి భాగస్వామ్యంతో పని చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. నూతనంగా పదవులు పొందిన నాయకులను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు ఎన్‌సిసి శ్రీను, పెసర్లంక రమణ, ఆవుల కోటయ్య, బూరెల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# తారు రోడ్డు నిర్మాణానికి మహర్ధశ ఎన్నడో..?

ప్రతిపాదనలు పంపినా మంజూరు కాని నిధులు

**కారంపూడి, మే 2 ప్రభాతవార్త:** రహదారులన్నీ గుంతల మయంగా మారాయి. తారు రోడ్డు నిర్మాణ పనులు జరగక సంవత్సరాలు గడుస్తున్నాయి. కొత్త రోడ్ల నిర్మాణానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసకోవడం లేదు. మండలంలోని నరమాలపాడు గ్రామం నుంచి ఒప్పిచర్ల వరకు ఒప్పిచర్ల నుంచి పేటసన్నిగండ్ల గ్రామం వరకు ఆర్‌అండ్‌బి అధికారులు రూ. 3 కోట్లకు గతేడాది ప్రతిపాదనలు పంపారు. ప్రతిపాదనలు పంపినా నిధులు మంజూరు కాకపోవడంతో రహదారులు గుంతలు మయంగా మారాయి. ఆరు నెలల క్రితం రూ. 10 లక్షలతో ప్యాచ్ వర్క్‌లు, మరోసారి రూ. 5 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. వర్షాలకు రోడ్లు గుంతలమయంగా మారాయి. ఒప్పిచర్ల నుంచి నరమాలవరకు తారు రోడ్డు అధ్వాన్నంగా ఉంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడంతో ప్రమాదాలు సంబవిస్తున్నాయి. అధికారులు తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**ఆర్‌అండ్‌బి డీఈ గోపి కృష్ణ**

నూతన రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆర్‌అండ్‌బి డీఈ గోపీకృష్ణ తెలిపారు.



ప్రభుత్వం నుంచి ఆర్‌అండ్‌బి శాఖకు ఎటువంటి నిధులు మంజూరు కాలేదన్నారు. నిధులు మంజూరు కాగానే పనులకు శ్రీకారం చుడతామన్నారు.


# అనవసర చట్టాలన్నింటినీ రద్దు చేస్తాం

## బజరంగ్‌దళ్, పిఎఫ్ఐలను నిషేధిస్తాం

### కేబినెట్ మొదటిసమావేశంలోనే హామీలన్నింటి అమలుకు సంతకం

### కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదలచేసిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

**బెంగళూరు, మే 2:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని అసహజ చట్టాలను, ప్రజావ్యతిరేక చట్టాలన్నింటినీ రద్దుచేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వెల్లడించింది. మంగళవారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదలచేసారు. వ్యక్తులు,సంస్థలపై విద్వేషప్రసంగాలుచేసేవారిపైనా చర్యలు తీసుకుంటుందని, కులం, మతం ఆధారంగా కాదని మేనిఫెస్టోలో రూపొందించారు. భజరంగ్‌దళ్, పాపులర్‌ఫ్రంట్ ఆఫ్ ఇండియా వంటి మతపరమైన సంస్థలను నిషేధిస్తామని ప్రకటించింది. చట్టం, రాజ్యాంగాన్ని ఎవ్వరూ అతిక్రమించేందుకు వీలులేదని, భజరంగ్‌దళ్, పిఎఫ్ఐ లేదా ఇతర విద్వేషప్రచార సంస్థలపై ఆంక్షలు విధించాల్సిన అవసరం ఉందన్నారు. మెజార్టీ, లేదా మైనార్టీ మతాల్లో ఏసంస్థలయినా విద్వేషప్రచారంచేస్తే నిషేధానికి గురవుతాయని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలిస్తే గృహజ్యోతి, గృహలక్ష్మి, అన్నభాగ్య, యువనిధి,యువశక్తి, మహిళాశక్తి పథకాలుకొనసాగిస్తామని ప్రకటించింది. మేనిఫెస్టోను సర్వజనగడ శాంతీయ తోట అంటే అన్ని మతాలకు శాంతియుత ఉద్యానవనంగా వెల్లడించింది. శక్తి పథకం కింద మహిళలందరికీ రాష్ట్రంలో కెఎస్ఆర్టీసి, బిఎంటిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని గృహలక్ష్మి స్కీం కింద ప్రతి మహిళకు కుటుంబలో ఒకరికి నెలకు రెండువేల ఆర్థికసాయం అందుతుందన్నారు. ప్రభుత్వం పాలనకు వచ్చిన మొదటి కేబినెట్‌సమావేశంలో, ప్రభుత్వం ఏర్పాటయిన మొదటిరోజునే అమలుకు తీసుకువస్తామని ఖర్గే చెప్పారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కెపిసిసి అధ్యక్షుడు డికెశివకకుమార్, ప్రతినిధి పవన్‌ఖేరాలు ఈ



కార్యక్రమంలో పాల్గొన్నారు. 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, నిరుద్యోగభృతి మూడువేల రూపాయలు పట్టభద్రులు, 1500 డిప్లొమా హోల్డర్లకుఇస్తామన్నారు.
పదికిలోల ఉచిత బియ్యం, మహిళలకు రెండువేల సాయం, మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం వంటివి కీలకంగా హామీలిచ్చింది.

## విడాకులను వేడుకగా చేసుకున్న మహిళ!

**న్యూఢిల్లీ, మే 2:** ఓ విషాదకర వివాహ బంధాన్ని విడిచి పెట్టేందుకు విచారించక్కర్లేదు. ఎందుకంటే సంతోషంగా ఉండడానికి మీరు అర్హులు. మీ జీవితంపై నియంత్రణను మీ చేతుల్లోకి తీసుకోండి. మీకు మీ పిల్లల మెరుగైన భవిష్యత్తుకు కావాల్సిన మార్పులు తీసుకురండి. విడాకులు వైఫల్యం కానే కాదు! మీ జీవితాన్ని మలుపు తిప్పేది. మీ జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చేది. వైవాహిక బంధాన్ని వదిలి పెట్టి ఒంటరిగా ప్రయాణిం చేందుకు ఎంతో సాహసం కావాలి. కావున ధైర్య వంతులైన మహిళలు అంద రికీ నేను దీన్ని అంకిం



చేస్తున్నాను అంటూ పెళ్ళయి ఒంటరి జీవితాన్ని ఎంపిక చేసుకున్న షాలిని అనే మహిళ ఇతర మహిళలకు ఇచ్చిన సందేశం ఇది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఈ మేరకు ఓ పోస్ట్ పెట్టింది. విడాకులను ఓ వేడుకలా జరుపుకుని అందుకు సంబంధించి ఫొటో షూట్ చేయించుకుంది. ఆ ఫొటోలతో ఇన్‌స్టా ఖాతాను నింపేసింది. తనకు 99 సమస్యలు ఉన్నాయంటూ, వాటిల్లో భర్త కూడా ఒక సమస్య కాకూడదని ఆమె కొటేషన్ పెట్టింది. ఎర్రటి డ్రెస్ ధరించి డైవర్స్‌డ్ అనే లెటర్స్‌ను పట్టుకుని దిగిన ఫొటోను షేర్ చేసింది. తన పెళ్లి సమయంలో భర్తతో దిగిన ఫొటోను మధ్యకు చింపేస్తూ మరో ఫొటోని షేర్ చేసింది. భర్త ఫొటోని కాలి కింద తొక్కి తనలో తానే ఆనందాన్ని అనుభవించింది. మొత్తానికి వైవాహిక బంధాన్ని తెంపుకోవాల్సి వస్తే విచారించడం వల్ల లాభం లేదని దాన్ని సంతోషంగా స్వీకరించడంటూ ఆమె సందేశాన్ని పంచింది.

## తండ్రి పేరు పాస్‌పోర్టులో అవసరం లేదు

### ఒంటరి మహిళ కేసులో ఢిల్లీ హైకోర్టు తీర్పు

**న్యూఢిల్లీ, మే 2:** బిడ్డ జన్మించకముందే వదిలి వెళ్లిపోయిన తండ్రి పేరును పాస్‌పోర్టులో చేర్చాల్సిన అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఒక ఒంటరి మహిళ చేసుకున్న అభ్యర్థనను పరిశీలించిన కోర్టు ఈమేరకు పాస్‌పోర్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అమె మైనర్ కుమారుడి పాస్‌పోర్టులో నుంచి తండ్రి పేరును తొలగించాలని స్పష్టం చేసింది. బిడ్డ కడుపులో ఉండగానే తనను భర్త విడిచి వెళ్లిన కేసులో ఓ మహిళ ఢిల్లీ హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. తన మైనర్ కుమారుడి పాస్‌పోర్టులో తండ్రిపేరు అవసరం లేదని, ఆమేరకు పాస్‌పోర్టు అధికారులను ఆదేశించాలని ఆమె కోర్టును అభ్యర్థించారు. తన కొడుకు పెంపకం బాధ్యతలు పూర్తిగా తానే చూసుకున్నానని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, అప్పటికే తన కుమారుడికిరీ చేసిన పాస్‌పోర్టులో తన భర్త పేరు ఉండటంతో..దానిని తొలగించి కొత్తది జారీ చేసేలా ఆదేశాలివ్వాలని ఆమె కోరారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ ప్రతిభా ఎం సింగ్ ఈమేరకు తీర్పు ఇచ్చారు. ీ తండ్రి బిడ్డను పూర్తిగా వదిలివెళ్లిన కేసు ఇది. మైనర్ కుమారుడి పాస్‌పోర్టు నుంచి తండ్రి పేరు తొలగించి కొత్తది జారీ చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాం. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో తండ్రి పేరును తొలగించడంతోపాటు ఇంటిపేరునూ మార్చుకోవచ్చు అని కోర్టు ఆదేశించింది.

# భారీ హిమపాతంతో కేదార్‌నాథ్ యాత్రకు బ్రేక్



**డెహ్రాడూన్, మే 2:** చార్‌ధామ్ యాత్రకు ప్రతికూల వాతావరణం ఆటంకం కలిగిస్తోంది. రాబోయే రెండు మూడు రోజుల్లో ఉత్తరాఖండ్‌లోని భారీ హిమపాతం, వర్షాలు కురవనున్నట్లు భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ముఖ్యంగా కేదార్‌ఘాట్‌లో ఈ వారంలో వాతావరణం ప్రతి కూలంగా ఉంటుందని హెచ్చరికలు చేసింది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం అప్రమత్త మయింది. హిమాలయాల్లో భారీ వర్షంతో పాటు మంచు కురిసే అవకాశం ఉన్నందున రానున్న రెండు మూడు రోజుల్లో కేదార్‌నాథ్ ధామ్ సందర్శనకు వచ్చే యాత్రికులు జాగ్రత్తలు తీసుకోవాలిన రుద్రప్రయాగ్ జిల్లా మెజిస్ట్రేట్ మయూర్ దీక్షిత్ కోరారు. ప్రస్తుతం కేదార్‌నాథ్ ధామ్‌లో విపరీతంగా మంచు కురుస్తోందని, దీంతో సోన్‌ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్ వెళ్లేందుకు ప్రయాణికులకు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణికులందరు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం జారీ చేసిన సూచనలు పాటించాలి అని సూచించారు. అటు, కేదార్‌నాథ్‌సందర్శనకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్లను నిలిపివేసింది. భారీ హిమపాతం, వర్షం కారణంగా బద్రీనాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల చుట్టూ సూచికలు ఏర్పాటు చేయాలని, రోడ్డుపై అడ్డంకులు వీలైనంత త్వరగా క్లియర్ అయ్యేలా తగిన సంఖ్యలో యంత్రాలను, కూలీలను ఏర్పాటు చేయాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఉత్తరాఖండ్ ప్రభుత్వం కోరింది. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లో సైతం రాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి హెచ్చరించింది. భారీ వర్షాలు, హిమపాతం సంభవిస్తాయని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గత 24 గంటల్లో హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. కాంగ్రా జిల్లాలో అత్యధికంగా 58 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3318, మృతులు 10

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,52,996

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే2:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3318 కేసులు నమోదయ్యాయి. మృతి 10 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,52,996కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,77,257మంది కోలుకోగా 44,175 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,564చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,66,068కి చేరగా,80,13,621మంది వరకు కోలుకున్నారు.1,48,515మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,96,152కి చేరింది. అందులో 68,14,192మంది కోలుకున్నారు. 71,838మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,446కి చేరింది.అందులో 40,45,003మంది కోలుకున్నారు.40,349మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,08,892కి చేరింది.అందులో 35,68,324మంది కోలుకున్నారు. 38,070మంది మరణించారు.



## మహాత్మాగాంధీ మనుమడు అరుణ్‌గాంధీ కన్నుమూత

**కొల్హాపూర్, మే 2:** మహాత్మాగాంధీ మనుమడు అరుణ్‌గాంధీ 89వ ఏట పరమపదించారు. నవలారచయితగాను, సామాజిక రాజకీయ కార్యకర్తగాను పనిచేసిన అరుణ్‌గాంధీ అంత్యక్రియలను కూడా మంగళవారమే జరపించాలనినిర్ణయించారు. అరుణ్‌గాంధీ కుమారుడు తుషార్‌గాంధీ అరుణ్‌గాంధీ మరణవార్తను ధృవీకరించారు. 1934 ఏప్రిల్ 14వ తేదీ దక్షిణాఫ్రికాలోని దర్బన్‌లో మోనిలాల్‌గాంధీ, సుశీలా మష్రువాలాలకు జన్మించారు. స్వాతంత్ర్య సంగ్రామం పరంగా ఆయన తాత అడుగుజాడల్లోనే అరుణ్‌గాంధీ నడిచారు. కస్తూర్‌బా ది ఫర్గాటెన్ వుమన్, గ్రాండ్‌ఫాదర్ గాంధీ వంటి పుస్తకాలను కూడా ఆయన రచించారు. అరుణ్‌గాంధీకి కుమారుడు తుషార్‌గాంధీ, కుమార్తె అర్చనలతోపాటు నలుగురు మనుమలు కూడా ఉన్నారు. అలాగే మరో ఐదుగురు మునిమనుమలు కూడా గాంధీ కుటుంబలో ఉన్నారు. కొల్హాపూర్‌లోనే ఆయన అంత్యక్రియలను ఈరోజే నిర్వహిస్తున్నట్లు తుషార్‌గాంధీ తెలిపారు.

## దివాలా ప్రక్రియకు 'గోఫస్ట్' ఎయిర్‌లైన్స్

**న్యూఢిల్లీ, మే 2:** దేశీయ విమానసేవలు అందించే గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ దివాలాప్రక్రియకు చేరుకుంది. విమానసేవలన్నింటినీ బంద్‌చేయడంతో సుమారు 60వేలమంది ప్రయాణీకులపై ప్రభావంపడుతోంది. నిధుల కొరత ఎదుర్కొంటున్నట్లు వెల్లడించిన గోఫస్ట్ ఈనెల 3,4 తేదీల్లో అన్ని విమానసర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఈ రెండురోజుల్లోనే సుమారు 60వేలమంది ప్రయాణీకులకు ఎఫెక్ట్‌పడిందని మార్కెట్ వర్గాలుచెపుతున్నాయి. వాడియా గ్రూప్‌కు చెందిన ప్రముఖ ఎయిర్‌లైన్స్ గోఫస్ట్ నిధుల కొరతతో ఉంది. ఈ సమస్య తీవ్రతరం కావడంతో మే 3,4 తేదీల్లో సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించి జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ వద్ద స్వచ్ఛంద దివాలాపరిష్కారంకోసం దరఖాస్తుచేసినట్లు ఎయిర్‌లైన్స్ సిఇఒ కౌశిక్‌ఖోనా వెల్లడించారు. ప్రాట్ అండ్ విట్నీసంస్థనుంచి ఇంజన్ల సరఫరాలో జాప్యం కారణంగా సమస్యలు వచ్చాయని, నిధులకొరతకు అదే కారణమని సిఇఒ వెల్లడించారు. గోఫస్ట్‌వద్ద ఉన్న ఎ320 నియో విమానాలన్నీ ప్రాట్ అండ్ విట్నీ ఇంజన్లతోనే ఉన్నాయి. ఇండిగోవద్ద మాత్రం ఇతర కంపెనీల ఇంజన్లు ఉన్నాయి. అందువల్లనే సమస్యలు లేవని తెలుస్తోంది. నిధులకొరతకారణంగా 28 విమానాలు నిలిచిపోయాయయని కౌశిక్ తెలిపారు. సంస్థ ప్రయోజనాలమేరకే దివాలా పక్రియకువెళ్లాల్సివచ్చిందని సిఇఒ తెలిపారు. గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ ఈ ఏడాది మార్చినెలలో 8.95 లక్షలమందిప్రయాణీకులను వివిధ రూట్లలో తీసుకు వెళ్లింది. ఏప్రిల్ డేటా ఇంకా రాలేదు. ఇపుడు రెండురోజులపాటు విమానాలు నిలిపివేస్తే సుమారు 60వేలమంది ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవుతాయి.వేసవిలో ప్రతిరోజు 220 విమానసర్వీసులు నడిపేందుకు గోఫస్ట్‌కు అనుమతులున్నాయి. రద్దయినసేవల్లో టికెట్లు బుక్‌చేసుకున్నవారికి సంస్థనుంచి సందేశాలు వస్తాయి. ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటుచేస్తుంది. డిజిసిఎ నిబంధనలప్రకారం ఫ్లైట్ రద్దుచేస్తే టికెట్ వాపసుచేయాలి.



## కర్ణాటక కాంగ్రెస్ సభలో శివరాజ్‌కుమార్!



**బెంగళూరు, మే 2:** కన్నడ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. సీనియర్ హీరో శివరాజ్‌కుమార్ కాంగ్రెస్ సభలో దర్శనమిచ్చారు. చిత్రదుర్గలో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో శివరాజ్‌కుమార్ పాల్గొన్నారు. తాను రాహుల్ గాంధీ అభిమానిగా ఈ రోజు ఇక్కడికి వచ్చానని చెప్పారు. రాహుల్ ఇటీవల భారత్ జోడో యాత్రతో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారని, ఈ యాత్ర తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. కాంగ్రెస్ సభలో శివరాజ్‌కుమార్ కనిపించడానికి ఒక కారణముంది. ఆయన భార్య గీత మూడు రోజుల కిందట కాంగ్రెస్ పార్టీలో చేరారు. గీతా రాజ్‌కుమార్ సోదరుడు మధు బంగారప్ప ప్రస్తుతం సోరబ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బిజెపి తరఫున వీరి సోదరుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే కుమార్ బంగారప్ప బరిలో నిలవడం గమనార్హం. వీరంతా మాజీ ముఖ్యమంత్రి సారెకొప్ప బంగారప్ప పిల్లలు కావడం విశేషం. ఇక కర్ణాటక ఎన్నికల ప్రచార పర్వం క్లైమాక్స్‌కు చేరింది. ప్రధాన పార్టీల తరఫున అగ్రనేతలు, స్టార్ క్యాంపెయినర్లు సుడిగాలి ప్రచారంతో రాష్ట్రాన్ని చుట్టేస్తున్నారు. బిజెపి తరఫున చాలా రోజులుగా ప్రముఖ హీరో కిచ్చా సుదీప్ ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున రాజ్‌కుమార్ రంగంలోకి దిగారు.

## తీహార్ జైలులోనే గ్యాంగ్‌స్టర్ టిల్లు హత్య

**న్యూఢిల్లీ, మే 2:** దేశరాజధానిని ఒకప్పుడు ఏలిన టాప్ గ్యాంగ్‌స్టర్ సునిల్ అలియాస్ టిల్లు తజ్‌పూరియాను తీహార్‌జైలులో ఆతని ప్రత్యర్థులు పొడిచి హత్యచేసారు. మంగళవారం ఉదయం టిల్లు హత్య జరిగినట్లు జైలు అధికారులు నిర్ధారించారు. ప్రత్యర్థి గ్యాంగ్ స్టర్ జితేందర్ మాన్ అలియాస్ గోగి హత్య కేసులో ప్రధాన నిందితుడు. రోహిణి కోర్టు కాంప్లెక్స్‌లో 2021 సెప్టెంబరులో గోగిని దారుణంగా కాల్పులుజరిపిన హత్యచేసిన కేసులో టిల్లు ప్రధాననిందితుడుగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. గడచిన 15 రోజుల్లో తీహార్‌జైలులో రెండో గ్యాంగ్‌వార్ సంఘటన జరిగింది. గతనెల 14వ తేదీ ప్రమాదకరమైన గ్యాంగ్‌స్టర్‌ప్రిన్స్ తెవాటియాను ఆతని సహచర ఖైదీలే తీహార్‌జైలులో హత్యచేసారు. తేవాటియా గతంలో 16 కేసుల్లో నిందితుడు. హత్య, హత్యాయత్నం వాయవ్య ఢిల్లీలో సంచలనం కలిగించిన మరొక కేసులో నిందితుడుగా ఉన్నాడు. జైలు అధికారుల వివరాలప్రకారం 33 ఏళ్ల తాజ్‌పురియా హైసెక్యూరిటీ జైలువార్డులోనే ఉంచినట్లు తెలిపారు. నలుగురుఖైదీలు ఆతనిపై దాడిచేసారని, అదే వార్డులో మొదటి అంతస్తులో వీరిని ఉంచినట్లు తెలిపారు. సునిల్ టిల్లును అధునాతన పదునైన ఆయుధంతో దాడిచేసారని తెలిపారు. ఇనుపగ్రిల్‌ను కోతకోసి మొదటి అంతస్తునుంచి కిందికి వచ్చి టిల్లును హత్యచేసినట్లు తెలిపారు. వారిని దీపక్ అలియాస్ టిటార్, యోగేష్ అలియాస్ తుండా, రాజేష్, రియాజ్‌ఖాన్‌లుగా గుర్తించారు. వీరంతా గోగి గ్యాంగ్ సభ్యులని తెలిపారు. మొదటి అంతస్తునుంచి వారికి ఇచ్చిన బెడ్‌షీట్లన్నింటినీ తాడుగాచేసుకుని కిందికి దూకి వచ్చారని అన్నారు. సంఘటన జరిగిన వెంటనే టిల్లును సమీపంలోని దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. డిడియు ఆసుపత్రిలో చికిత్సలో ఉండగానే మృతిచెందినట్లు తెలిపారు. మరో నిందితుడు రోహిత్‌కూడా చికిత్సపొందుతున్నాడని, ప్రమాదంలేదని తెలిపారు.



## డికె శివకుమార్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**బెంగళూరు, మే 2:** కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదం నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం కోంస ముళ్‌బాగల్ అనే ప్రాంతానికి వెళ్తుండగా ఆయన హెలికాప్టర్‌ను పక్షి ఢీకొట్టింది. దీంతో హెలికాప్టర్ అద్దం పగిలింది. దీంతో హెలికాప్టర్‌ను బెంగళూరు హెచ్ఎఎల్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఆయనతో పాటు ప్రయాణిస్తున్న ప్రయాణికుడితో పాటు పైలట్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై డికె శివకుమార్ ట్వీట్ చేశారు. ఎన్నికల ప్రచారం కోసం జక్కూరు నుంచి ముళ్‌బాగల్‌కు వెళ్తుండగా హెలికాప్టర్ టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే ప్రమాదం జరిగిందన్నారు. కన్నడ ప్రజల ఆశీర్వాదం వల్ల తాను ప్రమాదం నుంచి బయటపడ్డానని పేర్కొన్నారు. తనతో పాటు ప్రయాణిస్తున్న ప్రయాణికుడికి, పైలట్‌కు స్వల్ప గాయాలయ్యాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పైలట్ అప్రమత్తమై ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో సురక్షితంగా బయటపడ్డామని పేర్కొన్నారు. ప్రస్తుతం రోడ్డు మార్గంలో ఎన్నికల ప్రచారానికి వెళ్తున్నట్లు తెలిపారు.



## జెడ్డానుంచి అహ్మదాబాద్‌కు చేరిన సూడాన్ భారతీయులు

**అహ్మదాబాద్,మే 2:** సూడాన్‌లో కొనసాగుతున్న అంతర్గతపోరులో చిక్కుకున్న భారతీయులను దశలవారీగా స్వదేశానికి విదేశాంగ శాఖ తరలిస్తోంది. జెడ్డానుంచి బయలుదేరిన ప్రత్యేక విమానం 231 మంది భారతీయులతో అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరింది. వీరిలో 208 మంది గుజరాత్ వాసులే ఉన్నారు. కేంద్రం చేపట్టిన ఆపరేషన్‌కావేరి కింద వీరందరినీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుకు తీసుకువచ్చారు. గుజరాత్ హోంశాఖ సహాయ మంత్రి హర్ష్‌సంఘవి వీరందరికీ ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. ఆపరేషన్‌కావేరి కింద భారత్ ఇప్పటివరకూ వివిధ ఉద్రిక్తతలున్న జోన్లనుంచి భారతీయులను ఓడరేవులద్వారాను, విమానాల్లోను తరలిస్తోంది. ఖర్టూమ్ ఇతర ఘర్షణల ప్రాంతాల్లోని భారతీయులను పోర్ట్‌సూడాన్‌నుంచి జెడ్డాకు తరలించింది. ఆ తర్వాత వారిని భారతీయ నౌకలు, ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక విమానాల్లో తీసుకువస్తోంది. జెడ్డానుంచి వారందరినీ వాణిజ్యవిమానాలు లేదా ఎయిర్‌ఫోర్స్ విమానాల్లో తరలిస్తోంది. జెడ్డా, పోర్ట్‌సూడాన్‌లలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటుచేసింది. ఢిల్లీలోని విదేశాంగశాఖ కార్యాలయాలతో ఖర్టూమ్ ఎంబసీ అదికారులు టచ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు నివేదికలిస్తున్నారు. సూడాన్‌లో జరుగుతున్న ఆధిపత్యపోరులో ఇప్పటివరకూ 400 మందికిపైగా మరణించినట్లు తేలింది.



## అభ్యంతరకర ట్వీట్‌పై భారత్‌కు ఉక్రెయిన్ క్షమాపణ

**కీవ్, మే 2:** కాళికాదేవిని కించపరుస్తూ చేసిన ట్వీట్‌పై ఉక్రెయిన్ క్షమాపణలు తెలిపింది. జరిగిన తప్పిదానికి చింతిస్తున్నామని ఉక్రెయిన్ విదేశాంగశాఖ ఉపమంత్రి ఎమిన్ జాపరోవా తెలిపారు. భారతీయ సంస్కృతిని ఉక్రెయిన్ ప్రజలు ఎల్లప్పుడూ గౌరవిస్తారని, భారత్ నుంచి ఉక్రెయిన్‌కు అందుతున్న మద్దతును అభినందిస్తున్నామని ట్వీట్ చేశారు. పరస్పర గౌరవం, స్నేహభావంతో భారత్‌తో సహకారాన్ని మరింత పెంచుకునేందుకు కట్టుబడి ఉన్నామని ఆమె పేర్కొన్నారు. పేలుడు పొగలో కాళీదేవత చిత్రాన్ని అభ్యంతరకరంగా ఎడిట్ చేసి ఉక్రెయిన్ రక్షణశాఖ ఓ ట్వీట్ చేసింది. దానిపై హిందూ సమాజం నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఇప్పటికే తమ ట్వీట్ల నుంచి ఆ చిత్రాన్ని తొలగించింది. గత నెలలో ఎమిన్ జాపరోవా భారత్‌లో పర్యటించారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తర్వాత ఆ దేశం నుంచి ప్రతినిధులు భారత్‌లో అధికారికంగా పర్యటించడం అదే తొలిసారి.



## ప్రపంచదేశాల్లో 68.72 కోట్లకుచేరిన వైరస్ కేసులు

### 68.66 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**జెనీవా, మే 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. కరోనా వేరియంట్లు, ఆపై ఉపవేరియంట్లతోపాటు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడాపెరుగుతుండటంతో తీరప్రాంత దేశాల వాసులు కలవరం వ్యక్తంచేస్తున్నారు. చప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.66 లక్షలమందిచనిపోయారు. మరో 39,389మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో కరోనా బాధితులు 24.88 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.52 లక్షలమందిచనిపోయారు. మరో 6417 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.41 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.62 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.29 లక్షలమందిచనిపోయారు. మరో 6536 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 21.66 కోట్లమందికి వైరస్‌సోకి 15.44 లక్షలమంది చనిపోయారు. మరో 15,657 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,142 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,57,189 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,719 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదయితే మరో 4,75,761మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 27,278 మందిచనిపోయారు. రికవరీలు 1.40 కోట్లకపైగా నమోదుకాగా మరో 1.35,186 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది.

## వలస కార్మికులవల్లనే గోవాలో పెరుగుతున్న నేరాలు!

### ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్

**పనాజి, మే 2:** గోవాలో 90శాతం నేరాలన్నీ వలసకార్మికులవల్లనే జరుగుతున్నాయని ముఖ్యమంత్రిప్రమోద్‌సావంత్ ప్రకటించారు. బీహార్,ఉత్తరప్రదేశ్ ఇతర ప్రాంతాలనుంచి వచ్చి, కార్మికుల వల్లనే నేరాలు పెరిగాయని, వీరిని నియమించుకునేముందు కాంట్రాక్టర్లు విధిగా లేబర్ కార్డు పొందాలని సూచించారు. పనాజిలో మేడే సందర్భంగా ఈ వ్యాఖ్యలుచేసిన సీఎం కేవలం వలసకార్మికులవల్లనే నేరాలు జోరుగా నమోదవుతున్నట్లు వెల్లడించారు. ఇకపై రాష్ట్రంలో పనిచేసే ప్రతి కార్మికుడు కార్మికశాఖ జారీచేసే లేబర్‌కార్డును విధిగా తీసుకోవాలనికోరారు. ప్రైవేటు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న పారిశ్రామిక కార్మికులందరికీ లేబర్‌కార్డులు ఇస్తున్నట్లుప్రకటించారు. అంతేకాకుండా ఈ కేటగిరీ కార్మికులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అమలవుతాయన్నారు. గోవాలో నేరాలుచేసిన వలసకార్మికులు వారి సొంతరాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని దీనివల్ల వారిని పట్టుకోవడం కూడా కష్టం అవుతున్నదన్నారు. ఇందుకోసం రాష్ట్రప్రభుత్వం రెండు ఎన్‌జిఒలను ఎంపికచేసి వారికి కార్డులజారీ బాధ్యతలను అప్పగించిందన్నారు. ఒకసారి కార్డులుజారీచేస్తే వారి డేటాబేస్ ఆధారంగా నేరస్తులను సులువుగా పట్టుకోవచ్చన్నారు. పోలీసులకు కూడా వారిని గుర్తించడం సులువవుతుందన్నారు.



## క్వాడ్‌ను విస్తరించే యోచన లేదు : అమెరికా

### 24న కూటమి అధినేతల సమావేశం

**వాషింగ్టన్, మే 2:** క్వాడ్ కూటమిని విస్తరించే ఉద్దేశం లేదని అమెరికా అధ్యక్ష భవనం ప్రకటించింది. వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరీన్ జీన్‌పియర్ ఈ విషయాన్ని వెల్లడించారు. గత రెండేళ్ల నుంచి దేశాధినేతల స్థాయిలో క్వాడ్ సమావేశాలు నిర్వహించే సంప్రదాయం ప్రారంభమైంది. అందులో భాగంగా మే 24న క్వాడ్ దేశాధినేతల మూడో సదస్సు సిడ్నీలో జరగనున్నది. ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్, జపాన్ ప్రధాని ఫుమియోకిషిదా, భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొంటారు. ఈ అంశంపై వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ మాట్లాడ్తూ..ప్రస్తుతం క్వాడ్ కూటమిని విస్తరించే ఉద్దేశం లేదని, కేవలం కూటమి అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో పర్యావరణం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు లాంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కూటమిలో ఇతర దేశాలను చేర్చుకోకపోయినా. .ఇండోపసిఫిక్ భాగస్వాములతో కలిసి పని చేయడానికి లభించే అవకాశాలను స్వాగతిస్తామన్నారు. ఇండోపసిఫిక్‌లో మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్‌పై అవగాహన కల్పించేందుకు ఇతర భాగ స్వాములతో క్వాడ్ పని చేయాలను కుంటోందని ఆమె పేర్కొన్నారు.



## వృద్ధులకు రాయితీ రద్దు వల్ల రైల్వేశాఖకు రూ.2242 కోట్ల అదనపు ఆదాయం

**న్యూఢిల్లీ, మే 2:** వయోవృద్ధులకు కల్పించిన రాయితీలు తొలగించడం వల్ల రైల్వేశాఖకు 2022..23 ఆర్థిక సంవత్సరంలో రూ.2242 కోట్లు అదనంగా సమకూరిందని అధికారులు పేర్కొన్నారు. దేశంలోకి కరోనా మహమ్మారి ప్రవేశించిన అనంతరం 2020 మార్చి నుంచి వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లకు గతంలో కల్పించిన రాయితీలను రైల్వేశాఖ రద్దు చేసింది. దాంతో, 2020 మార్చి 20 నుంచి 2022 మార్చి 31 వరకు రైల్వేశాఖకు రూ.1500 కోట్ల అదనపు ఆదాయం సమకూరింది. సమాచార హక్కు చట్టం(ఆర్‌టిఐ) కింద మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్రశేఖర్‌గౌర్ చేసుకున్న 60 యేళ్ల పైబడిన పురుషులను, 58 యేళ్ల పైబడిన మహిళలను రైల్వేశాఖ వయోవృద్ధులుగా గుర్తిస్తుంది. మహిళలకు అన్ని రకాల రైల్వే టికెట్లలో 50 శాతం రాయితీ కల్పించేది. పురుషులు, ట్రాన్స్‌జెండర్లకు 40 శాతం రాయితీ కల్పించేది.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో తిరిగే వేసవి ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 2 ప్రభాతవార్త** రైల్వే శాఖ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నడుపుతున్న వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖ-పాలమూరు-విశాఖ ప్రత్యేక రైళ్లు :**

విశాఖపట్నం నుంచి మహబూబ్ నగర్ వెళ్లే నెంబర్ 08585 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 27 వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతి మంగళవారం సాయంత్రం విశాఖ నుంచి 05:35 గంటలకు బయల్దేరి, బుధవారం ఉదయం 10:30 గంటలకు మహబూబ్ నగర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08586 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 28 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 6:20 గంటలకు మహబూబ్ నగర్ నుంచి బయల్దేరి, విశాఖపట్నం గురువారం ఉదయం 9:50 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో దువ్వాడ, సామర్ల కోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-తిరుపతి-విశాఖ ప్రత్యేక రైళ్లు :**

విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 26 వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతి సోమవారం సాయంత్రం 7:10 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 9:50 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 27 వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతి మంగళవారం రాత్రి 9:55 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 10:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్ల కోట, రాజమండ్రి, తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-బెంగుళూరు కంటోన్మెంట్-విశాఖ ప్రత్యేక రైళ్లు :**

విశాఖపట్నం నుంచి బెంగుళూరు కంటోన్‌మెంట్ వెళ్లే నెంబరు 08543 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 28 వరకు పొడిగించారు. ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగుళూరు కంటోన్‌మెంట్ చేరుకుంటుంది. అలాగే బెంగుళూరు కంటోన్‌మెంట్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08544 వీక్లీఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 29 వరకు పొడిగించారు. ప్రతి సోమవారం మధ్యాహ్నం 03:50 గంటలకు బెంగుళూరు కంటోన్‌మెంట్ నుంచి బయల్దేరి, మరుసటిరోజు మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో దువ్వాడ, సామర్ల కోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కుప్పం, బంగారు పేట, కృష్ణరాజపురం, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# మీడియాకు స్వీయ నియంత్రణ అవసరం

## రోజురోజుకీ సన్నగిల్లుతున్న ప్రమాణాలు - రాజకీయనేతల ప్రవర్తన, ప్రసంగాలు, మాటలు, విమర్శించే పద్ధతి మారాలి - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**గుంటూరు, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జర్నలిజం అనేది పవిత్రమైన వృత్తి అని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి పాత్రికేయుడు అని, పత్రికా ప్రమాణాలు పాటించే విధంగా తమ వృత్తి నైపుణ్యాన్ని సంతరించుకోవాల్సి ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పేర్కొన్నారు మంగళవారం స్థానిక రెవెన్యూకల్యాణ మండపంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ పాత్రికేయులకు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా వెంకయ్యనాయుడు ప్రసంగించారు. నేటి రాజకీయాలు, చట్ట సభలు, పత్రికా ప్రమాణాలు రోజురోజుకీ సన్నగిల్లుతున్నాయని, దీని వలన దేశ, రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వమే ప్రజలకు పూర్తిగా విద్య, వైద్య అందించలేదని, ప్రభుత్వంతోపాటు ప్రైవేటు రంగం కూడ ఉండాలన్నారు. రాజకీయ నాయకులు దీన్ని ఒక వ్యాపారంగా తయారుచేసుకుని సంపద కూడ పెడుతున్నారన్నారు. రాజకీయ నాయకులు తమ ప్రవర్తనతోపాటు ప్రసంగాలు, మాటలు, విమర్శించే పద్ధతి మారాలన్నారు. ప్రజలు అలాంటి వారికి ఓటు ద్వారా బుద్ధిచెప్పాలన్నారు.. రాజకీయాల్లో సిద్ధాంతాలు ఉండాలని, ప్రమాణాలు పాటించాలన్నారు.. పత్రికా రంగానికి నియమ నిబంధనలు ప్రభుత్వం చెప్పేది కాదని, స్వీయ నియంత్రణ పాటించాల్సి ఉందన్నారు. పత్రికలు వ్యాపారస్తుల చేతుల్లోకి వెళ్లాయని, పాత్రికేయుల ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, వార్తను వార్తగా అందించాలన్నారు.. అభిప్రాయాలను తమ పేరుతో పత్రికల్లో రాసుకోవాలన్నారు.. నిజమైన, నిఖార్సైన వార్త చాలా ప్రభావితం చేస్తుందని అన్నారు. నిష్పాక్షికంగా ఉండేలా వార్తలను పాత్రకేయులు నిజాయితీగా అందించాలన్నారు. పాత్రికేయులకు శిక్షణా తరగతులు నిర్వహించి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించాలన్నారు. అరాచకం, అక్రమాలు, అవినీతి, అఘాయిత్యం చేసే వాళ్లను పాత్రికేయులు ప్రశ్నించాలన్నారు..

ఈకార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఒక వార్తా పత్రికలో ప్రచురించిన ఒక చిన్న వార్త వలన అమ్నెస్టీ ఇంటర్నేషనల్ మానవ హక్కుల సంస్థ ఏర్పాటు అయిందని పేర్కొన్నారు. దేశానికి ఆర్మీ, అడ్మినిస్ట్రేషన్ ఎంత ముఖ్యమో, దీనితోపాటు జర్నలిజం కూడ అంతే ముఖ్యమని , ప్రజలకు, ప్రభుత్వానికి వారధి పాత్రికేయులే అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పాత్రికేయులదే అన్నారు.. పాత్రికేయులకు సామాజిక రక్షణ, ఆర్థిక రక్షణ, ప్రాణరక్షణ, ఆరోగ్య రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.. ఈ విషయంలో తన వంతు కృషి చేస్తానన్నారు. పాత్రికేయులు వార్తలు రాసేటపుడు స్వీయ నియంత్రణ ఉండాలని, సంబంధిత వార్త నిజమైనదా? మంచిదా? వార్త ప్రజలు ఏవిధంగా ఉపయోగపడుతుంది అనే విషయాన్ని గ్రహించి రాయాలన్నారు. పాత్రికేయులు ధైర్యంగా ఉంటే సమాజం స్వేచ్ఛగా ఉంటుందన్నారు. ప్రచురించే వార్త, ప్రసాదరం చేసే వార్త ప్రజల వార్తగా ఉండాలన్నారు. సిరియా యుద్ధం కారణంగా సముద్రం ఒడ్డున చనిపోయిన చిన్నారి ఫొటోతో కూడి వార్త, అలాగే సోమాలియాలో దుర్భిక్ష పరిస్థితులను సూచించే చిన్నారి ఫొటోతో కూడిన వార్త యావత్ ప్రపంచాన్ని కదిలించిందన్నారు. ఈ వార్తలు చూసిన ప్రపంచ దేశాలు ఆయా దేశ ప్రజలను ఆదుకోవటం జరిగిందన్నారు. పాలకులకు, ప్రజలకు పాత్రికేయులు ఎంత అవసరమో, పాత్రికేయుల సంక్షేమం కూడ ప్రజలకు, ప్రభుత్వాలకు అంతే అవసరం అన్నారు. తెలుగు పాత్రికేయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మెడవరపు రంగనాయకులు మాట్లాడుతూ, 23 విభాగాల్లో 25 మంది పాత్రికేయులకు ఉగాది పురస్కారాలు అందజేయటం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఈసంఘం ద్వారా ప్రమాద బీమాతోపాటు వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలు అందజేయటం జరుగుతుందన్నారు. అనంతరం పాత్రికేయ రంగంలో ప్రతిభ కనబర్చిన 25 మంది పాత్రికేయులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతులమీదుగా ఉగాది పురస్కారాలు అందజేసి, ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, డాక్టర్ కేర్ హోమియోపతి , అటిజంసెంటర్ అధినేత డాక్టర్ ఎ.ఎంరెడ్డి, 'ఈదా' ఇంటర్నేషనల్ ఫౌండేషన్ డాక్టర్ శామ్యూల్ రెడ్డి, రామినేని ఫౌండేషన్ (యుఎస్ఎ) కన్వీనర్ పాతూరి నాగభూషణం, యూ బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ అండ్ చైరమన్ యలమంచిలి జగదీష్‌బాబు, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మరాజు చలపతిరావు, పాదర్తి ప్రసాద్, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# తాగుడుకు డబ్బులివ్వలేదని తల్లిని కిరాతకంగా చంపిన కొడుకు

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం మత్తు మనిషి మృగంగా మారుస్తుంది, విచక్షణలేని మూర్ఖులుగా మారుస్తోంది. మద్యానికి డబ్బులివ్వలేదన్న కారణంతో మదమెక్కి 14 ఏళ్ళ కితం తండ్రిని అతి కిరాతకంగా చంపాడతను. ఆ కేసులో జైలు శిక్ష అనుభవించి, వచ్చి ఇప్పుడు తల్లిని పొట్టనబెట్టుకున్నాడు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం చింతల నర్వ శివారు చెన్నవరం గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మరీదు వెంకటేశ్వర్లు గ్రామంలో పనిపాటా లేకుండా తిరుగుతుంటాడు, 70ఏళ్ళ వయస్సులో కష్టపడి తల్లి మరీదు వెంకమ్మ కష్టపడి సంపాదించిన డబ్బును బెదిరించి లాక్కుని వెళ్ళి తప్పతాగుతుంటాడు. 2006లో తాగుడికి డబ్బులు ఇవ్వలేదని తండ్రి కర్కశంతో కొట్టిచంపాడు. ఈ కేసులో నాలుగేళ్ళు జైలు శిక్షను అనుభవించాడు. జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత కుడా అతని ప్రవర్తనలో మార్పులేదు. అతని ప్రవర్తనకు విసిగి పోయి భార్య పిల్లలతో పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో వెంకటేశ్వర్లు పూర్తిగా తల్లి మీద ఆధారపడ్డాడు. ఆమెకు ప్రభుత్వ ఇచ్చే పెన్షన సైతం లాక్కొని తాగేవాడు, డబ్బు కోసం హింసించేవాడు, అది గమనించి పుటి ట్టింట్లో ఉంటున్న కుమార్తె తన వద్దకు వచ్చేయాలని ప్రాదేయపడింది. వెంకమ్మ వస్తానని చెప్పినా వెళ్ళలేదు. ఈ నేపథ్యంలో వెంకమ్మకు పెన్షన్ వచ్చిందని తెలిసి తల్లిని తాగడానికి పెన్షన్ డబ్బులు కావాలని అడిగాడు వెంకటేశ్వర్లు. ఆమె అందుకు అంగీకరించకపోవడంతో రెచ్చిపోయిన వెంకటేశ్వర్లు కర్రతో తల్లిని కిరాతకంగా కొట్టి చంపాడు, ఈ సంగతి తెలిసి పుట్టింట్లో ఉంటున్న హతురాలి కుమార్తె చెన్నవరం చేరుకుంది. తల్లిని శవాన్ని చూసి బావురుమంది. తల్లిని చంపిన అన్నపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. గంపలగూడెం పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# నిత్యాన్న ప్రసాదానికి రూ.10లక్షలు విరాళం

**శ్రీకాళహస్తి,మే 2 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న పథకానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ఇక్కడ భక్తులు సమర్పిస్తున్న విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి దానిపై వచ్చే వడ్డీలతో ప్రతిరోజూ కనీసం 5వేల మందికి భోజన వసతి కల్పిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ దర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలోని పలు ససేవలకు పథకాలకు భక్తుల నుంచి మంచి స్పందన వస్తుంది. ముఖ్యంగా నిత్యన్న ప్రసాదానికి ప్రతి రోజూ దూర ప్రాంతాల నుంచి వచ్చే విఐపిలు విరాళాలు అందిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి కొన్ని సంవత్సరాలుగా అనకాపల్లికి చెందిన బోకం అష్టలక్ష్మీ వారి మిత్ర బృందం శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో దర్శనాలకు సంబంధించి సంతృప్తి చెందినట్లు వివరించారు. గతంలో వచ్చిన వారు ఇక్కడ నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సంబంధించి చైర్మెన్ వివరించటం వారు ఇక్కడ భక్తులతో పాటు భోజనం చేయటంతో వారికి ఈ పథకం నిర్వహణ నచ్చిందని వివరించారు.

దాంతో మంగళవారం శ్రీకాళహస్తీశ్వ రాలయానికి వచ్చిన వారుజ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న తరువాత చైర్మెన్ ఛాంబర్‌లో కలసి తాము విరాళం అందించాలని కోరారు. అష్టలక్ష్మీ, ఔనాష్, అనంద్, గణేష్‌లు రూ.10లక్షల నూట పదహారు లు విరాళం చెక్కును ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందించారు. దాంతో ఆయన వారికి ఆలయంలో ప్రత్యేంగా అంతరాలయ దర్శనంతో పాటు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో పాటు, వేదపండితులు, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ చే ఆశీర్వచనాలు అందించారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నేడు లారీల బంద్

**విజయవాడ,మే2,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఏపీలో ఈ నెల3న ఒక రోజు పాటు లారీల బంద్ కొనసాగుతుంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ వివిధ రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు తమదైన పద్ధతిలో ఉద్యమాలు చేస్తున్నాయి, సుదీర్ఘకాలం నుంచి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆ ప్లాంట్ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. వారికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం లారీల బంద్‌ను నిర్వహించనున్నట్లు ఏపీ లారీ ఓనర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు వెల్లడించారు. విశాఖ ఉక్కు కార్మికుల పోరాటానికి సంఘీభావంగా అఖిల పక్ష రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటిఇంచారు. రాష్ట్రంలో రవాణా రంగానికి విశాఖ ఉక్కు కర్మాగారం వెన్నుముకగా ఉందన్నారు.

నాణ్యమైన ఉక్కు ఉత్పత్తి కారణంగా రోజుకు 2వేల లారీల ఎగుమతి, దిగుమతుల సామర్ధ్యంతో లక్షల మంది జీవనోపాధి పొందుతున్నారన్నారు. అటువంటి ప్యాక్టరీని కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా లారీ యాజమానులందరు ఈ బంద్‌లో భాగస్వాములు కావాలని కోరారు. లారీలను ఆపివేయాలని పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వైపు కేంద్రం అడుగులు వేస్తోందన్నారు, ఇటువంటి పరిస్థితుల్లో తమ యూనియన్ కుడా కనీస బాధ్యతగా కేంద్రం చర్యలకు నిరసనగా ఉద్యమిస్తుందన్నారు.


# ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపునకు 13న సామూహిక శ్రమదానం

## - ఘాట్‌రోడ్లు,నడకమార్గాల్లో వెయ్యిమందితో కార్యక్రమం

**తిరుమల, మే 2 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన తిరుమలకొండపై పర్యావరణ పరిరక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం ప్లాస్టిక్ రహితంగా తీసుకున్న నిర్ణయం మూడేళ్ళుగా విజయవంతమైంది. సంపూర్ణప్లాస్టిక్ వినియోగం నిషేధంలో ఇప్పటికే తిరుమలలో పర్యావరణం మెరుగు పడిందని శాస్త్రవేత్తలు పరిశీ లించారు. ఇదే సమయంలో తిరుమలలో, ఘాట్‌రోడ్డులలో, నడకమార్గాల్లో నిరుప యోగంగా పడివున్న ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపుకు ఇకపై ప్రతినెలా ఒకరోజు(రెండవ శనివారం)ుస్వచ్ఛంద శ్రమదానం సేవ"చేయాలనే మంచి ఆలోచన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మదిలో మెదిలింది. ఇందుకోసం తిరుపతి, తిరుమలలోని టిటిడి ఉద్యోగులు, అధికారులు, టిటిడి విద్యాసంస్థల్లోని ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌వాలంటీర్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, డిగ్రీ విద్యార్థులు ,ప్రైవేట్‌కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛందసేవాసంస్థల సహకారం తీసుకుంటున్నామన్నారు. తొలిసారిగా మేనెల 13వతేదీ రెండవశనివారం దాదాపు నాలుగుగంటలపాటు 1,500మందికిపైగా స్వచ్ఛందంగా శ్రమదానంసేవలందిస్తారు. తిరుమలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ఈ సామూహిక శ్రమదానం కార్యక్రమం దోహదపడుతుంది. తిరుమల ఘాట్‌రోడ్లు, నడకమార్గాలను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు మంచి కార్యక్రమంగా అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే సులభ్ కాంట్రాక్టు స్థానంలో ఆ కార్మికులందరూ ఇతర మ్యాన్‌పవర్ ఏజెన్సీల ద్వారా విధుల్లో చేరడానికి మార్గం సుగమం అయ్యింది. ఆరోజుకు సంబంధించి ఏర్పాట్లుపై మంగళవారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో సమీక్షించారు. ఎంతమంది సిబ్బంది అవసరం, స్వచ్ఛందంగా వచ్చేవారిని స్వాగతించడం, వారికి సదుపాయాలు కల్పించడం, మాస్కులు, బకెట్లు, చీపుర్లు, తాగునీరు, అల్పాహారం సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఘాట్‌రోడ్లు,నడకమార్గాల్లో పోగయ్యే చెత్తను డంపింగ్ ప్రాంతాలకు తరలించేందుకు వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. నాలుగు సెక్టార్లుగా విభజించుకుని జెఇఒలు, సివిఎస్ఒ, పిఆర్ఒ, ఆరోగ్యవిభాగం అధికారులు కమిటీగా ఏర్పాటయ్యారన్నారు.



# హోరాహోరీగా సిఎం కప్ పోటీలు



**తిరుపతి (క్రీడా), మే 2, ప్రభాతవార్త** హోరాహోరీగా జరుగుతున్న సిఎం కప్ పోటీలలో మహిళల హాకీ టీం జట్టు అనంతపురం, ప్రకాశం జిల్లాల మధ్య జరిగిన పోటీలలో 8-0 అనంతపురం గెలిచింది. రెండో మ్యాచ్‌లో ఈస్ట్ గోదావరి, కర్నూల్ 17-0, ఈస్ట్ గోదావరి జట్టు గెలిచింది. నెల్లూరు, కడప జట్ల మధ్య జరిగిన పోటీలలో 12-0 విజయం సాధించింది. విశాఖపట్నంపై శ్రీకాకుళం 10-5 విజయం సాధించారు. పురుషుల హాకీ విభాగంలో ఫస్ట్ మ్యాచ్ శ్రీకాకుళం 1-0 విజయం సాధించింది. కర్నూలు విశాఖపట్నం మ్యాచ్ డ్రాగా ముగిసింది. అనంతపురం, కడప 2-1 కడప గెలిచింది. ఈస్ట్ గోదావరి వెస్ట్ గోదావరి మ్యాచ్ డ్రాగా ముగిసింది. గుంటూరు విజయనగరం మ్యాచ్ విజయనగరం 2-1 విజయం సాధించింది. కర్నూలు శ్రీకాకుళం 1-1 డ్రాగా ముగిసింది. కబడ్డీ పోటీలో స్త్రీల విభాగంలో నెల్లూరు, గుంటూరు మధ్య జరిగిన పోటీలలో గంటూరు విజయం సాధించింది. ప్రకాశం, విశాఖపట్నం జరిగిన పోటీలలో విశాఖపట్నం విజయం సాధించింది. కడప, కృష్ణ మధ్య జరిగిన పోటీలలో కడప విజయం సాధించింది. కబడ్డి పురుషుల విభాగంలో కడప, ఈస్ట్ గోదావరి మధ్య జరిగిన పోటీలలో గోదావరి విజయం సాధించింది. గుంటూరు, వెస్ట్ గోదావరి మధ్య జరిగిన పోటీలలో వెస్ట్ గోదావరి విజయం సాధించింది. విజయనగరం, శ్రీకాకుళం మధ్య జరిగిన పోటీలలో శ్రీకాకుళం విజయం సాధించింది. టెన్నిస్ విభాగంలో పురుషులు కడప, ఈస్ట్ గోదావరి జరిగిన పోటీల్లో కడప విజయం సాధించింది. విశాఖపట్నం, గుంటూరు మధ్య జరిగిన పోటీల్లో విశాఖపట్నం విజయం సాధించింది. టెన్నిస్ మహిళలు విభాగంలో కడప జట్టు నెల్లూరు మీద విజయం సాధించింది. విశాఖపట్నం ఈస్ట్ గోదావరి మీద విజయం సాధించింది. రెండు రోజులుగా జరుగుతున్న టువంటి బ్యాడ్మింటన్ టీం ఛాంపియన్షిప్ పోటీలు తుది దశకు చేరాయి. పురుషుల విభాగంలో వెస్ట్ గోదావరి నెల్లూరు కృష్ణ, కడప జిల్లాలో నాకౌట్ దశకు చేరగా మహిళల విభాగంలో కృష్ణ వైజాగ్, కడప, వెస్ట్ గోదావరి జట్టు అర్హత సాధించాయి.

# శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో దొంగ పట్టాల గుట్టురట్టు

## చిరుద్యోగి ఇంట్లో 309 పట్టాలు - విస్తుబోయిన విచారణ అధికారులు - దొరికినవి 309 అమ్మింది ఎన్నో.

**శ్రీకాళహస్తి,మే 2 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని రాజీవ్‌నగర్‌లో మరో సారి దొంగ పట్టాల గుట్టు రట్టు అయ్యింది. మున్సిపల్‌కార్యాలయంలో పని చేసే ఓ జూనియర్ అసిస్టెంట్ ఇంటిలో మంగళవారం రెవెన్యూ, మున్సిపల్, పోలీసు అధికారులు విచారణ జరపగా ఇంటిలో దాచిపెట్టిన 309 పట్టాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ సంఘటన చూసిన అధికారులు నివ్వెరబోయారు. ఇది ప్రస్తుతం ఉన్న పట్టాలు, మరి సుమారు 13 సంవత్సరాలుగా ఆతను ఇతరులుకు అమ్మిన పట్టాలు ఎన్నో . . . అయితే ఈ పట్టాల బదలాయింపు ప్రక్రియలో జూనియర్ అసిస్టెంట్ గతంలో ఇక్కడ పనిచేసిన ఓ మున్సిపల్ కమిషనర్‌కు పట్టా ఇవ్వగా ఆయన ఎంచక్కా బ్రహ్మాండమైన ఇల్లు నిర్మించి చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో మంగళవారం పట్టణంలో దొంగపట్టాల గుట్టు రట్టు చర్చనీయాంశంగామారింది. పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిపట్టణానికి సమీపంలో 2007లో డాక్టర్ వైయస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన రాజీవ్‌నగర్ కాలనీలో సుమారు 7 వేల మంది నిరుపేదలకు ఇంటి నివేశన స్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేసారు. అయితే నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను అప్పటిలో పరిపాలించిన కొందరు కౌన్సిలర్లు అప్పటి అధికారులు చేతులు కలిపి వేలాది పట్టాలు సర్దుబాటు చేసుకున్నారు. ఈ పట్టాల భాగోతాన్ని' 2009లో అప్పటి శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు గుర్తించి విచారణకు ఆదేశించారు. 2010లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పటి జిల్లా కలెక్టర్ శేషాద్రి విచారణకు ఆదేశించారు. అప్పటి జిల్లా స్పెషల్ ఆఫీసర్ తేజోవతితో విచారణను జరిపారు. ఆమె సుమారు నెల రోజుల పాటు తమ సిబ్బందితో పరిశీలించి 2725 పట్టాలు అనర్హులు, స్థానికేతరులకు ఇచ్చినట్లు గుర్తించారు. అయితే తరువాత విచారణ ఫైళ్ళు మూలపడ్డాయి. ఆ తరువాత వచ్చిన కలెక్టర్ సిద్దార్థజైన్ తిరుపతి ఆర్‌డిఓ వీరబ్రహ్మం సారథ్యంలో హౌసింగ్, మున్సిపల్, విద్యుత్‌శాఖ, రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా విచారణ జరిపారు. అప్పటిలో సుమారు 2200 పట్టాలు అనర్హుల చేతిలో ఉన్నట్లు గుర్తించారు. కానీ ఆ తరువాత మళ్ళీ నిర్ణయం వాయిదా. గత కొన్ని సంవత్సరాలుగా రాజీవ్‌నగర్‌లో విచ్చల విడిగా పట్టాల విక్రయాలు సాగుతున్నాయి. ఈ వ్యాపారంలో తిలా పాపం తలా కొంచెం' అన్నట్లు మారింది. ఇక్కడ విక్రయాల్లో ఒకరిద్దరు రెవెన్యూ శాఖ అధికారుల హస్తం కూడా ఉందని, అమ్మిన పట్టాల్లో ఎవరి వాటాలు వారికి అందుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. శ్రీకాళహస్తి, తొట్టంబేడు రెవెన్యూ అధికారుల సంతకాలతో . . . శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో మంగళవారం బట్టబయలైన రాజీవ్‌నగర్ దొంగపట్టాల భాగోతంలో బయట పడిన చిరుద్యోగి వద్ద పట్టాలను పరిశీలిస్తే పట్టాలపై గతంలో పని చేసిన శ్రీకాళహస్తి తహశీల్దార్ సర్దార్‌బాషా, తొట్టంబేడు మండలంలో పని చేసిన పరమేశ్వరస్వామి సంతకాలు ఉన్నాయి. అయితే పంచనామా చేసారు. పరిశీలిస్తున్నాము: శ్రీకాళహస్తి మున్సిపల్ చిరుద్యోగి ఇంట్లో మంగళవారం జరిపిన ఆకస్మిక తనిఖీల్లో రాజీవ్‌నగర్ లో దొంగపట్టాల భాగోతం బయటపడింది. ఈ సంఘటనకు సంబంధించి తహశీల్దార్ రూప్‌చంద్‌ను వివరణ కోరగా తమకు వచ్చిన పిర్యాదుల మేరకు పరిశీలించామన్నారు. పంచనామా చేస్తున్నామన్నారు. ఇక్కడ రెడ్‌హ్యాండడ్‌గా 309 పట్టాలు బయటపడ్డాయని వివరించారు. ఈ దాడుల్లో శ్రీకాళహస్తి తహశీల్దార్ రూప్‌చంద్, తొట్టంబేడు తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్, టుటౌన్ సిఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. అయితే మంగళవారం రాత్రి వరకు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సిఐ మల్లికార్జున వివరించారు.



# అప్పు తీర్చలేదని మహిళపై యాసిడ్‌తో దాడి

**విజయవాడ,ఏప్రిల్2, ప్రభాతవార్తప్రతినిధి:** అప్పు తీర్చలేదని మహిళపై యాసిడ్ దాడికి పాల్పడిన ఘటన కృష్ణాజిల్లా పెడన పట్టణంలో చోటు చేసుకుంది. కుటుంబ అవసరాల నిమిత్తం రాముడు అనే వ్యక్తి వద్ద కరుణకుమారి రూ.20వేలు రూ.అయిదు వడ్డీకి తీసుకుంది. బాకీ తీర్చడం ఆలస్యం కావడంతో కొన్ని నెలల నుంచి రాముడు తనను వేధింపులకు గురి చేస్తున్నాడని కరుణకుమారి ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో భర్త ఇంట్లో లేని సమయంలో రాముడు యాసిడ్‌తో ఆమె కరుణకుమారిపై దాడి చేసాడు. కరుణకుమారి బిగ్గరగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. వారిని చూసి రాముడు పరారయ్యాడు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం బాధితురాలిని మచిలీపట్టణం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి వాంగ్మూలాన్ని అనుసరించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెడన పోలీసులు తెలిపారు. యాసిడ్ దాడిలో కరుణకుమారి తీవ్రంగా గాయపడింది.

# తిరుపతి గంగమ్మజాతరకు రూ.10వేలు విరాళం

తిరుపతి, మే 2ప్రభాతవార్తప్రతినిధి: రాయలసీమజిల్లాల్లోనే వారంరోజులపాటు అత్యంత వైభవంగా జరిగే తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలను ఈ ఏడాది విభిన్నంగా నిర్వహించుకోవడం, పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున జాతరకు అవసరమైన నిధులను తమవంతంగా తిరుపతి మత్స్యశాఖ అధికారులు 10వేల రూపాయలు నగదు విరాళమిచ్చారు. మంగళవారం ఉదయం ఈ విరాళాలను ఆ శాఖ అధికారులు రాజేష్‌రెడ్డి, సుమంత్, వెంకటరమణ కలసి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డికి అందజేశారు. అమ్మవారి సేవలో తమవంతు సేవలందిస్తామని తెలిపారు.

# మహిళ హత్య ఉదంతంలో వీడిన మిస్టరీ

## - కడతేర్చిన అక్రమ సంబంధం - ప్రియుడే హంతకుడు

**కొత్తపేట, మే 2, (ప్రభాతవార్త) :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి ఇందిరా నగర్‌కు చెందిన పాము లక్ష్మీ హత్య కేసు మిస్టరీ వీడింది. కొత పేట పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డీఎస్పీ కెవి రమణ వివరాలు వెల్లడించారు. గత నెల 15వ తేదీ నుంచి కనిపించకుండా పోయిన పాము లక్ష్మీ మృతదేహం 22వ తేదీన బోరుబావిలో లభించిన విషయం తెల్సిందే. దీనిపై భర్త పాము కాసు ఫిర్యాదు మేరకు ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టి న రావులపాలెం సీఐ ఎన్ రజినీకుమార్ అనుమానితుడైన వాడపాలెంకు చెందిన మీసాల యేసును అరెస్టు చేసి విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. యేసు గత పది సంవత్సరాలుగా పాము లక్ష్మీతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. లక్ష్మీ కుటుంబాన్ని ఆర్థికంగా కూడా ఆదుకుంటున్న యేసు ఇటీవల లక్ష్మీ వేరే వ్యక్తితో ఎక్కువగా ఫోన్లు మాట్లాడుతూ చనువుగా ఉండటంతో పాటు తనను పట్టించుకోకపోవడంతో అనుమానం పెంచుకున్నాడు. ఒక పథకం ప్రకారం గత నెల 15వ తేదీ మద్యాహ్నం తన గేదెల పాక వద్ద ఉన్న తోటకు రప్పించుకుని తాడుతో మెడ నులిమి చంపాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా అదే రాత్రి మృతదేహాన్ని స్థానిక బండారు గంగరాజు బోరుబావిలో పడేసి పైన సిమెంట్ మూత వేసేసాడు.

ఈ కేసులో హత్యకు ఉపయోగించిన తాడును స్వాధీనం చేసుకుని నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు డీఎస్పీ రమణ తెలిపారు. త్వరితగతిన ఈ కేసు పరిష్కరించిన సీఐ రజినీకుమార్, కొత్త పేట ఎస్సై మణికుమార్, సిబ్బందిని ఆయన అభినందించారు.

# కాపు రిజర్వేషన్లు సాధించేవరకూ ఉద్యమం

## - పోరాట సమితి వ్యవస్థాపకులు నల్లా

**అమలాపురం, మే 2, (ప్రభాతవార్త) :** కాపు, తెలగ, బలిజ, వంటరి కులాలకు రిజర్వేషన్లు సాధించేవరకూ ఉద్యమం కొనసాగుతుందని కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా విష్ణుమూర్తి తెలిపారు. తుని రైల్వే కేసు కొట్టి వేసిన సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఏఐసీసీ సభ్యుడు బిఆర్‌కె నాయుడు స్వగృహంలో జరిగిన కాపు నేతల సమావేశంలో నల్లా మాట్లాడారు. తుని కేసు కొట్టి వేసిన న్యాయవ్యవస్థకి ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ రైల్వే కోర్టు నందు 2016లో రైల్వే వారు పెట్టి న అక్రమ కేసులను న్యాయస్థానం ఇది నిరాధారమైన కేసులని ఈనెల 1వ తేదీన కొట్టివేసిందని ఈసందర్భంగా నాయకులందరూ న్యాయానికి న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పోరాట సమితికి అండగా నిలిచి సహకరించిన కాపు నాయకులకు ఇతర కుల సంఘాల నాయకులకు కాపు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కాపు రిజర్వేషన్ ఉద్యమం రిజరే ్వషన్ సాధించడమే లక్ష్యం అని విష్ణుమూర్తి తెలిపారు. అలాగే తమకు అండగా నిలిచి మద్దతు పలికిన ఇతరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నల్లాను శాలువా కప్పి సత్కరించారు. ఈ సమావేశంలో అమలాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంటెద్దు బాబి, కాపు నాయకులు అడపా వెంకటేశ్వరరావు (దత్తుడు), రంకిరెడ్డి రామలింగేశ్వరరావు, అరిగేల నాని, పెద్దిరెడ్డి రాంబాబు, నాయకులు ఎస్సీ డిపార్టుమెంటు స్టేట్ కన్వీనర్ దేవరపల్లి రాజేంద్రబాబు, చిలకపాటి శ్రీధర్, ఎస్సీ స్టేట్ వైస్ చైర్మన్ డిజె ప్రభాకరరావు, అయితాబత్తుల కుమార్‌సింగ్, అర్లపల్లి ముత్యం, బసవా సింహాద్రి, పోలిశెట్టి దొరబాబు, అయ్యల బాషా, నగు నరేష్, బిఎల్ నర్సింహారావు, కనకాల దొరబాబు, గనిశెట్టి అరవింద్‌లు పాల్గొన్నారు.



# ఇద్దరు ముఖ్యమంత్రులను అందించిన నేల కోడుమూరు

## ఇక్కడకు రావడం నా అదృష్టం - వచ్చేది మన ప్రభుత్వమే
## - జాతీయ టిడిపి ప్రధానకార్యదర్శి నారా లోకేష్

**కోడుమూరు, మే 2, ప్రభాతవార్త :** ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో కోడుమూరు నియోజకవర్గంలో దళిత వర్గం నుంచి దామోదరం సంజీయవయ్య, కోట్ల విజయభాస్కరరెడ్డిలను ముఖ్యమంత్రులను అందించిన నేల కోడుమూరు అని జాతీయ తెలుగు దేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టుతున్న నారా యువగళం పాదయాత్ర 87వ రోజున మంగళవారం సాయంత్రం కోడుమూరుకు చేరుకుంది. మండలంలోని వర్కూరు గ్రామం నుంచి ప్రారంభమైన పాదయాత్రకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన తెలుగు దేశం పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం కోడుమూరుకు చేరుకొన్న నారా యువగళ పాదయాత్రకు భారీగా జనం తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నారా లోకేష్ మాట్లాడారు. అంతే గాక ఈ నియోజకవర్గంలోనే సుంకులమ్మ,గోరంట్ల శ్రీ లక్ష్మీమాధవ స్వామిలు ఉన్న పుణ్య క్షేత్రంలో కోడుమూరు ఉందన్నారు.ఈ నెలలో ఇద్దరు పుణ్యమూర్తులను అందించిన కోడుమూరుకు తాను రావడం ఎంతో అదృష్టం చేశానన్నారు. అంతేగాక దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మొదటి సారిగా అధికారం చేపట్టిన రోజున సుంకేసులలో రైతుల సంక్షేమం కోసం ఆనాడే బ్యారేజి నిర్మించారన్నారు. భారత దేశంలోనే అత్యంత సంపన్నుడు ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఆనాడు తండ్రిని అడ్డం పెట్టుకొని లక్షల కోట్ల రూపాయలను సంపాదించారని ఆరోపించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దివాళ తీసాడు ఈ షాడిస్టు జగన్ అన్నారు. షాడిస్టు జగన్ పాలన వల్ల నేడు ఆంధ్రరాష్ట్రం అడుక్కుతినే పరిస్థితి చేరుకుందన్నారు. పేదరికం లేని రాష్ట్రంగా తీసుకుపోవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. తెలుగుదేశం హయంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయిన ఘనత మనకే దక్కిందన్నారు. ఈ పేదల స్వరం వినిపించడానికే తాను పాదయాత్రను నిర్వహిస్తున్నానన్నారు. తాను చేస్తున్న పాదయాత్రను అడ్డుకునేందుకు జగన్ పూరారా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. తనను అడ్డుకుంటున్న నేతలకు తాను ఒక్కటే చెప్పాను, సాగిదిస్తే పాదయాత్ర, లేదంటే దండయాత్రగా మారుతుందని హెచ్చరించారు. గత నాల్గేళ్లుగా జగన్ ప్రభుత్వం పాలన అంతా ఇసుక మాఫియా, ఎర్రమట్టి,భూకబ్జాలు చేస్తూ ఆ పార్టీ నేతలంతా సంపన్నలు అయ్యారు తప్ప పేదలకు ఎలాంటి న్యాయం జరగడం లేదన్నారు. ఇలాంటి దుష్ట పాలనను వచ్చే ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. దళితులను హత్యలు చేస్తుంటే..మీరు ఏమి చేస్తున్నారూ..: తాను కోడుమూరులో పాదయాత్ర చేస్తే అడ్డుకుంటానని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ చేసిన ప్రకటనపై నారా లోకేష్ స్పందించారు. జగన్ పాలనలో ఇప్పటి వరకు ఎంత మంది దళితులను హత్య చేశారో మీకు తెలుసా అని కోడుమూరు ఎమ్మెల్యేకు గుర్తు చేశారు. ఈ హత్యలు చేస్తుంటే మీరు ఎక్కడ ఉన్నారని అన్నారు. వైకాపాలోనే గుర్తింపు ఇవ్వడం లేదని బహిరంగంగా ప్రకటనలు చేసుకుంటున్నావు, అందుకే ముందుగా పార్టీలో మీ పరిస్థితి ఏమిటో అది ఆలోచించాలని చురకలు వేశారు. హర్షవర్ధన్‌రెడ్డి : కోడుమూరు నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యే కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయలను సంపాదించారన్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేని జీరో చేసి అంతా తానే అనుకొని దందాలు చేస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గంలో కొత్తగా ఎవరైన రియల్ వ్యాపారాలు చేస్తే ముందుగా ఆ షాడో ఎమ్మెల్యేకి పన్ను కట్టాల్సిన పరిస్థితితులు ఇక్కడ ఉన్నాయని ఆరోపించారు. అంతేగాక అక్రమ ఇసుక వ్యాపారాలు, ఎర్రమట్టి తవ్వకాలు, షెటిల్‌మెంట్లు చేస్తూ అత్యంత సంపన్నులు అయ్యారని, ఇలాంటి వారికి ప్రజా సంక్షేమాలు ఎందుకు గుర్తుకు వస్తాయన్నారు. వైకాపా నాయకులకు ప్రజల సంక్షేమం పట్టదని, వారికి అక్రమ సంపాదనే ధ్యేయంగా ఉన్నారని, ఇలాంటి నేతల మధ్య ఇరుకున్న కోడుమూరు నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో ఇక్కడ పచ్చ జెండా ఎగుర వేసి ప్రజా పాలన అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,కోట్ల సూజాతమ్మ, కోట్ల రాఘవేంద్రారెడ్డి,ఎమ్మెల్సీ భీంరెడ్డి రాజా గోపాల్‌రెడ్డి, బి.టి నాయుడు,బి.సి జనార్ధన్‌రెడ్డి, కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర ఆన్‌లైన్ మోసగాళ్ల ముఠా గుట్టురట్టు

- ఇద్దరు నేరగాళ్ల అరెస్టు.. పరారీలో ఐదుగురు
- వివరాలను వెల్లడించిన సిపి శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతు పలువురి నుంచి డబ్బులను కాజేసిన అంతర్ రాష్ట్ర ముఠాను జిల్లా పోలీసులు గుట్టు రట్టు చేశారు. సీపీ కార్యాలయంలో మంగళవారం సీపీ ఎన్.శ్వేత విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ, ఏపిలో రాష్ట్రాలలో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతు డబ్బులు కాజేసిన 7 గురు ముఠాలో ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా మరో 5 గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. సూర్యపేటకు చెందిన కట్కూరి సాయిశరత్‌రెడ్డి(28), ఎం.డి. నవీద్(27), అకుల కిరణ్, కేశవరపు శివసాయి, గార్లపాటి సుమంత్,పొడపత్రం రణధీర్, మధు అనే సైబర్ నేరగాళ్లు ఓ ముఠాగా ఏర్పడినట్లు తెలిపారు, పోలీసుల పేరు చెప్పి అత్యవసరంగా పని ఉందని డబ్బులు అడిగి దగ్గరలోని మీ సేవ సెంటర్ ద్వారా డబ్బులు విత్ డ్రా చేసుకుంటూ మోసం చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని ముగులు, గౌరారం, దుబ్బాక పోలీసు స్టేషన్ల పరిధిలో ముగ్గురిని మోసం చేసి మీ సేవ సెంటర్ల ద్వారా డబ్బులు విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి గజ్వేల్ ఏసీపీ అధ్వర్యంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి సైబర్ నేరగాళ్లను పట్టుకున్నట్లు తెలిపారు. సులువుగా డబ్బులు సంపాదించి లగ్జరీ జీవితం గడపాలని కట్కూర్ సాయిశరత్‌రెడ్డి పతకం వేసి నవీద్‌కు చెప్పినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లాలో సాయిశరత్‌రెడ్డి 5 కేసులలో పలు మోసాలకు పాల్పడంతో అరెస్టు చేసి జైలుకు పంపగా బెయిల్‌పై వచ్చి వినోద్‌తో కలిసి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ములుగు మీ సేవ కేంద్రానికి ఫోన్ చేసి ఎఎస్ఐ అశోక్‌రెడ్డిని మాట్లాడుతున్న డబ్బులు పంపాలని మోసం చేసి రూ.25 వేలు ఫుటకేషర్ మీ సేవలో వేయించుకున్నట్లు తెలిపారు. శరత్‌రెడ్డి, నవీద్, రణధీర్‌లు కలిసి దుబ్బాక మీ సేవాకు ఎఎస్ఐని మాట్లాడుతున్నని మోసం చేసి రూ.20 వేలు పెట్రోల్ పంపులో వేయించుకున్నట్లు తెలిపారు. గౌరారం పోలీసు స్టేషన్ పరిధిలోని వర్గల్ మీ సేవ కేంద్రానికి పోలీసులమని చెప్ప నగదు పంపిస్తున్నామని ఆన్‌లైన్ పేమెంట్ చేయాలని చెప్పగా వనస్థలిపురం పెట్రోల్ బంక్‌కు పంపినట్లు తెలిపారు. అక్కడే ఉన్న సుమంత్,రణధీర్‌లు డబ్బులు తీసుకోని వెళ్లిపోయినట్లు తెలిపారు. ఖమ్మం, యెల్లారెడ్డి, బోధన్,దుబ్బాక, కల్వకుర్తి పోలీసు స్టేషన్లలలో మోసాలకు పాల్పడినట్లు అమె వివరించారు. ఈ యేడు 288 సైబర్ నేరాలు జరిగాయని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇందులో 67 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రూ.40,33,296 ఫ్రిజ్ చేయగా రూ.8 లక్షలు సంబంధిత బాధితుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. మిగితా డబ్బులు విడతల వారిగా జమ చేయడం జరుగుతుందన్నారు. కట్కూరి సాయిశరత్‌రెడ్డి, ఎం.డి.నవీద్‌లను అరెస్టు చేయగా అకుల కిరణ్, కేశవరపు శివసాయి, గార్లపాటి సుమంత్, పొడపత్రం రణధీర్, మధులు పరారీలో ఉన్నట్లు అమె వివరించారు. సమావేశంలో గజ్వేల్ ఏసీపీ రమేష్, రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ సంపత్, కానిస్టేబుళ్లు మహేష్, పర్శరాములు, ఐటీ కోర్ కానిస్టేబుల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సిపి శ్వేత

# జిఎంసిలో అక్రమాలు: విచారణకు తెదేపా డిమాండ్

**గుంటూరు, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు నగర పాలక సంస్థలో అవకతవకలు, అవినీతి జరుగుతోందని పేర్కొంటూ వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి, తెదేపా జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నజీర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో నజీర్ మాట్లాడారు.. వైకాపా పాలనలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, అవినీతి మాత్రం బాగా పెరిగిపోయిందని విమర్శించారు. సాక్షత్తూ, అధికార పార్టీ కార్పొరేటర్లే కమిషనర్‌ను కలిసి నగర పరిధిలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించటం దౌర్భాగ్యకర పరిస్థితి అన్నారు. కౌన్సిల్ హాలు పునర్నిర్మాణంలో ప్రజా ప్రతినిధులను సంప్రదించకుండా టెండర్లు లేకుండానే పనులు అప్పగించేశారని అన్నారు. రూ.6.50 కోట్లతో గాంధీ పార్కుల అభివృద్ధి పనులు చేపడితే అందులో రూ.2కోట్లకు మాత్రమే టెండర్లను పిలిచి, మిగిలిన రూ.4కోట్ల పనులు నామినేషన్ పద్ధతిలో వారి అనూయాయులకు కట్టబెట్టారని దుయ్యబట్టారు.. రోడ్ల మరమ్మతుల్లో కూడ అనేక అక్రమాలు, అవినీతి చోటుచేసుకున్నాయని అన్నారు.. మేయర్‌పై,ఎమ్మెల్యేపై మాకు నమ్మకం కలగటం లేదని, డివిజన్లలో పనులు చేయించటానికి నిధులు ఇవ్వటం లేదన్నారు.. అభివృద్ధి ఎక్కడా జరగటం లేదని సాక్షాత్తూ అధికార పార్టీ కార్పొరేటర్లు విమర్శలుచేస్తున్నారని అన్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్నవారిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని తాము కలెక్టర్‌ను కోరామన్నారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కుమార్తె అధికార కార్యక్రమాల్లో పాల్గొనటాన్ని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. దీనిపై కూడ చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు దాసరి రాజామాస్టారు, చిట్టాబత్తుని చిట్టిబాబు, కార్పొరేటర్ యల్లావుల అశోక్, జిల్లా తెదేపా బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గోళ్లప్రభాకర్, సొపాటి రత్నం, మహంకాళి నరసింహారావు, బత్తిన శంకర్, పఠాన్ జమీర్, బండ్లమూడి మధు, కెఎం ఇ హుస్సేన్, శ్రీను నాయక్, గుడిమెట్ల దయారత్నం, కొనకళ్ల సత్యం, రబ్బానీ, నాయబ్ రసూల్, గుడిపల్లి నవీన్, ఏల్చూరి కిరణ్, సుప శ్రీనివాసరావు, లక్ష్మయ్య, కోనూరి సతీష్, జిలాని, ఖుముద్దీన్ , డివిజన్ల పార్టీ అధ్యక్షులు , క్లస్టర్ ఇన్‌చార్జిలు, రాష్ట్ర పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# మోడీ,జగన్‌లను గద్దె దించాలి!

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రానికి ద్రోహం చేసి అభివృద్ధికి ఏమాత్రం సహకరించని ప్రధాని మోడీని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవాన్ని ఢిల్లీ పెద్దల కాళ్ల వద్ద తాకట్టు పెడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దింపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం బి.నదియా అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ఏపిని అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన ప్రధాని మోడీ..వాటిని నెరవేర్చకుండా మోసం చేశారు.అయినా ఇంత ద్రోహం చేసినా మోడీని పల్లెత్తు మాట అనకుండా మౌనం వహించడం రాష్ట్ర అభివృద్ధిని ఆమడ దూరంలో ఉంచడమేనని జగన్ తీరుపై మండిపడ్డారు.అటు దేశంలో మోడీ పాలన చూస్తుంటే దుర్మార్గంగా ఉంటూ,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా,ప్రజలకు తీరని భారాలు మోపుతూ అత్యంత పాశవికంగా పాలన చేస్తున్నాడు.ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ దేశాన్ని దివాలా దిశగా తీసుకెళుతున్నాడు.ఇటు రాష్ట్రంలో చూస్తే జగన్ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకుండా,పరిశ్రమలు తీసుకురాకుండా,రైతులకు సాగునీరు అందించకుండా,దళితులు,మైనారిటీలు,మహిళలకు రక్షణ కల్పించకుండా రాష్ట్రాన్ని తిరోగమన దిశకు తీసుకెళుతున్నాడని ధ్వజమెత్తారు. కేంద్రంలో,రాష్ట్రంలో ఉభయులూ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి అరాచక పాలన కొనసాగిస్తున్నారని,వీరిని అధికారం నుండి దింపకపోతే దేవానికి గడ్డుకాలం రాక తప్పదన్నారు.రాష్ట్రంలో సిఎం జగన్‌రెడ్డి తన మంత్రులు, ఎమ్మెల్యేల చేత విచ్చలవిడిగా బూతులు తిట్టించే కార్యక్రమాన్ని చేయిస్తున్నాడని,ఇందులో భాగమే సినీ నటుడు రజనీకాంత్‌పై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని,నగరి ఎమ్మెల్యే రోజా ఇద్దరూ అవాకులు,చవాకులు పేలడమన్నారు.ఓ వైపు మోడీ నరహంతక పాలన చేస్తుంటే,చంద్రబాబు మోడీ విధానాలను నేను సపోర్ట్ చేస్తున్నానని చెప్పడం ఎంతవరకు సమంజసమో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు,విజయలక్ష్మి,సిపిఐ జిల్లా కార్యదర్శి పి,మురళి,నాయకులు చిన్నం పెంచలయ్య,రాధాకృష్ణ, విశ్వనాథ్,రామచంద్రయ్య, కుమార్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పసుపు,మొక్కజొన్న మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : సిఎంకి నారా లోకేష్

**మంగళగిరి, మే 2, ప్రభాతవార్త :** రైతుల పంటలుకొనుగోలు భాద్యత ప్రభుత్వానిదే అని ప్రకటించిన ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని,తక్షణమే తాను సీఎం నని గుర్తుచేసుకొని మద్దతు ధరతో రైతుల వద్దనుండి పసుపు,మొక్కజొన్న మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నారా లోకేష్ డిమాండ్ చేశారు.

సీఎంకు రాసిన లేఖలో ముఖ్యాంశాలు

ఈ ఏడాది దుగ్గిరాల పసుపుమార్కెట్‌యార్డు నుంచి వైసీపీ ప్రభుత్వం ఇప్పటవరకు పసుపు కొనుగోలు చేయలేదన్నారు. టిడిపి ప్రభుత్వం 2017లో క్వింటా రూ.6500ల చొప్పున మొత్తం పసుపు కొనుగోలు చేసిందన్నారు.ఈ ఏడాది వర్షాల వల్ల పసుపు రంగు మారడంతో మరీ దారుణంగా క్వింటా రూ.3500-4500రేటు అంటూ రైతుల్ని నిలువునా దోచుకుంటున్నారని విమర్శించారు.

--ఎకరాకి 75వేల పెట్టుబడి అయినప్పుడు మద్దతు ధర రూ.6850ఉంటే,అన్నిరేట్లు పెరిగి ఎకరాకి రూ.1.50లక్షలు పెట్టుబడి పెట్టినా ప్రస్తుత పరిస్థితుల్లో గిట్టుబాటు ధర గరిష్టంగా రూ.4500లు దాటడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. --గరిష్టంగా పసుపు క్వింటాకి రూ.10వేలు మద్దతు ధరకి పార్టీలు చూడకుండా రైతులందరి వద్ద నుండి కొనుగోలు చేయాలని కోరారు. --ఏప్రిల్ మొదటివారం నుంచి పసుపు కొనుగోలు చేస్తామని,ఆర్బీకేలో నమోదు చేసుకోవాలని పసుపు రైతులని కోరుతూ జాయింట్ కలెక్టర్ ఇచ్చిన ప్రకటనకే పరిమితమైందని విమర్శించారు. --మంగళగిరి నియోజకవర్గంలో దాదాపు మూడువేల ఎకరాల్లో పసుపు పండిస్తే,ఒక్క క్వింటా పసుపు కొనుగోలు చేసిన పాపాన పోలేదని ఆరోపించారు.దుగ్గిరా మార్కెట్ పరిధిలో20వేల ఎకరాల్లో పండే 4లక్షల బస్తాల పసుపు ఇంకెప్పుడుకొంటారో? చెప్పాలని ప్రశ్నించారు. మంగళగిరి నియోగజకవర్గంలో దాదాపు 25వేల ఎకరాల్లో మొక్కజొన్న పండింది.ఎకరాకి పెట్టుబడి రూ.30వేలు దాటిపోయింది.పంట దిగుబడి తగ్గిపోయింది, వర్షాలకు మొక్కజొన్న నాణ్యత తగ్గిందని,ధర తగ్గించి రూ.1500నుంచి రూ.1600కి కొంటున్నారని వివరించారు. --ఈ సంక్షోభ సమయంలో మొక్కజొన్న కి ప్రభుత్వం నిర్ణయించి కనీస మద్దతు ధర రూ.1962లు ఇచ్చి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

వైసీపీ సర్కారు ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాల వైఫల్యం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు.

--పార్టీలు చూడకుండా రైతులందరి నుంచి పసుపు,మొక్కజొన్న పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేసి వెంటనే చెల్లింపులు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని ఈ లేఖ ద్వారా కోరుతున్నానని నారా లోకేష్ అన్నారు.

# సిరిధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

## డా. ఖాదర్‌వలి

**హైదరాబాద్ (తార్నాక), మే 2, ప్రభాతవార్త:** సిరిధాన్యాలు (మిల్లెట్స్)తోనే సంపూర్ణ ఆరోగ్యం గా ఉండవచ్చిని పద్మశ్రీ అవార్డు గ్రహిత డా.ఖాదర్ వలి పేర్కొన్నారు. తార్నాక నాగార్జున నగర్ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో మంగళవారం సిరిధాన్యాల ప్రాముఖ్యతపై నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్లో పద్మశ్రీ డా.ఖాదర్ వలితో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ వలి మాట్లాడుతూ ఎంతో మంది నేడు సిరిధాన్యాలపై అవగాహణ లేక ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వారంలో మూడు రోజులు ప్రజలు సిరిధాన్యాలతో వండిన పదార్థాలను తినాలని సూచించారు. ప్రజలకు రోగాలు లేకుండా బతుకాలనే లక్ష్యంతో తాము ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. చిరుధాన్యాలను ఆహారంగా మలుచుకుంటే ఎలాంటి వ్యాదులు దరిచేయవన్నారు. నేడు కార్పోరేటర్ వ్యవస్థతోనే ప్రజలకు మిల్లెట్స్ అందడంలేదని ఆరోపించారు. ప్రభుత్వం ఆహార బద్రత అంటున్నారు కాని కార్పోరేట్ ఫుడ్ మనకు అందుతుందన్నారు.విజ్ఞాన దేశంలో అవైజ్ఞాన ఆహారాన్ని మనం తీసుకుంటున్నామన్నారు. నేల తల్లిని రక్షించుకుంటూ పీచు పదార్థాలు అధికంగా ఉండే మిల్లెట్స్‌ను మాత్రమే తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే సిరిధాన్యాల వాడకం పెరుగాలన్నారు. దేశంలో రోజు రోజుకు పెరుగుతున్న డయాబెటీస్ నుంచి రక్షించుకునేందుకు మిల్లెట్స్ వాడటంలో తప్పులేదన్నారు. మిల్లెట్స్ పై దేశ వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఖాదర్ వలి సేవలు ఎంతో గొప్పవన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, నాగార్జుననగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు టి.తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో పద్మశ్రీ ఖాదర్‌వలిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రాజమౌళి, కోఆప్షన్ సభ్యురాలు సంధ్యారాణితో పాటు డా. మోహన్‌రావు, శ్రీనవాస్ రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ ఖాదర్ వలి, చిత్రంలో డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్ రెడ్డి

# అదుపుతప్పి బోల్తాపడిన పోలీస్ వాహనం

## ప్రమాదంలో ఎస్ఐ, డ్రైవర్ దుర్మరణం

**ఏటూర్‌నాగారం, మే 2, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం, మంగపేట రహదారి మధ్య జీడివాగు సమీపంలో పోలీస్ వాహనం అదుపుతప్పి బోల్తాకొట్టిన సంఘటనలో ఏటూర్‌నాగారం రెండవ ఎస్ఐ బండారి ఇంద్రయ్య, ప్రైవేటు డ్రైవర్ శెట్టిపల్లి రాజులకు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కానిస్టేబుల్ శ్రీనివాస్ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. వివరాల్లోకి వెళ్తే ... ఐజి రవి వర్మ, ఇంటలిజెన్సీ చీఫ్ ప్రభాకర్‌రావులు భద్రాచలం వైపుగా వెళ్తుండగా, ఎస్ కార్టుగా ఏటూర్‌నాగారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రెండవ ఎస్ఐ ఇంద్రయ్య, కానిస్టేబుల్ శ్రీనివాస్, ప్రైవేటు డ్రైవర్ రాజులను తీసుకొని మంగపేట వైపుగా వెళ్తుండగా ప్రమాద వశాత్తు వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో ఎస్ఐ ఇంద్రయ్య, డ్రైవర్ రాజులు అక్కడిక్కడే మృతి చెందారు. ప్రమాదంలో మృతి చెందిన ఎస్ఐ బండారి ఇంద్రయ్య స్వస్థలం హన్మకొండలోని పలివేల్పుల గ్రామం, భార్య ఎలీష, నలుగురు కుమారులు ఉన్నారు. ప్రైవేటు డ్రైవర్ రాజు తాడ్వాయి మండలం, కాటాపురం గ్రామానికి చెందిన వారు.

భార్య రాజేశ్వరి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సంఘటన విషయం తెలుసుకున్న ములుగు జిల్లా గౌష్ ఆలం, ఏటూర్‌నాగారం ఏఎస్పీ సంకీత్ సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

ప్రమాదానికి గల కారణంపై ఆరా తీశారు.

మృత దేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఏటూర్‌నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు.

# 'గౌరవెల్లి' పనుల పూర్తికి 1000 కోట్లు కేటాయించాలి

**హుస్నాబాద్, మే 2, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ప్రాంతంలోని గౌరవెల్లి ప్రాజెక్టు పనుల పూర్తి చేసేందుకు సత్వరమే 1వేయి కోట్ల రూపాయలు కేటాయించాలని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రభుత్వానికి సూచించారు.ఈ మేరకు మంగళవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవనంలో విలేఖరులతో మాట్లాడుతూ గత నలభైఏళ్ళుగా శ్రీరాంసాగర్ వరదకాలువ ఇక్కడి కరవు ప్రజలను పెండింగ్‌లోనే కొనసాగుతూ అనంతరం పనులు ఆరంభమయ్యాక సైతం నత్తనడకన సాగుతూ ఊరిస్తూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈనెల 5న రాష్ట్రమంత్రి ముఖ్యమంత్రి తనయులు కెటిఆర్ హుస్నాబాద్ పర్యటన సందర్భంగా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసే అంశంపై ఒక ప్రకటన చేయాలని ఆకాంక్షించారు.ఈ నేపథ్యంలో భూ నిర్వాసితుల సమస్యకు సైతం పరిష్కారం చూపాలని చాడ వెంకటరెడ్డి అన్నారు.ఇక దళితబంధు విషయానికి వస్తే దళిత నిరుపేదల సంక్షేమంకోసం తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన పథకానికి సంబంధించి అవినీతికి పాల్పడటం అన్యాయమని అన్నారు.రాజ్యాంగంలోని పౌరుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అంటూ ఇది చట్టవిరుద్ధమని చెబుతూ అవినీతిపరులను బయటపెట్టి విచారణ జరిపించాలని అన్నారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు గురై రైతాంగం నష్టపోయిన పంటలపై కేంద్ర బృందంచే నష్టాలను అంచనా వేయాలని ప్రభుత్వానికి సూచించారు.ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా పదివేల రూపాయల పరిహారం అందరూ అన్నదాతలకు అందలేదని స్పష్టం చేస్తూ నష్టపోయిన అందరూ రైతులకు అందేలా ప్రభుత్వం చూసుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు.నష్టనివేదకల అంశాలను కేంద్రానికి సమర్పించాలని చాడ వెంకటరెడ్డి చెప్పారు.అలాగే నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించిన సచివాలయంకు రాజ్యాంగనిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పేరు పెట్టడం ఆహ్వానించతగ్గదని సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు,సిద్దిపేట,కరీంగనర్,హన్మకొండ సిపిఐ కార్యదర్శులు మంద పవన్,మర్రి వెంకటస్వామి,కర్రె బిక్షపతి,సిపిఐ రాష్ట్రసమితిసభ్యులు గడిపె మల్లేష్,ఆదరి శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు వేల్పుల బాలమల్లు,ఎడల వనేష్,కనుకుంట్ల శంకర్,అందె స్వామి,నాగెల్లి లక్ష్మారెడ్డి,బత్తుల బాబు,గూడెం లక్ష్మి,మంచాల రమాదేవి, అక్కన్నపేట, కోహెడ, ఎల్కతుర్తి మండలాల కార్యదర్శులు కొమ్ముల భాస్కర్,ముంజ గోపి, ఉట్కూరి రాములు, సిపిఐ జిల్లా కౌన్సిల్‌సభ్యులు అయిలేని సంజీవరెడ్డి,అయిలేని మల్లారెడ్డి, జేరిపోతుల జనార్ధన్, సంగెం మధు, బూడిద సదాశివ తదితరులు ఉన్నారు.

# నీటిగుంతలోపడి బాలుడు మృతి

## జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 45లో ఘటన

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నీటిగుంతలు చిన్నారుల పాలిట శాపంగా మారుతున్నాయి. జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణాలు బలవుతున్నాయి. నాలుగు రోజుల క్రితం సికింద్రాబాద్ కళాసిగూడలోని నాలాలో మౌనకి అనే చిన్నారి మృతి చెందిన ఘటన అందరినీ కలిచి వేసిన సంగతి తెలిసిందే. ఈఘటననుంచి తేరుకోకముందే హైదరాబాద్‌లో ఇలాంటి ఘటనే మరొకటి జరిగింది. జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 45లో నీటిగుంతలో పడి ఆరేళ్లబాలుడు వివేక్ చనిపోయాడు. స్నేహితులతో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు గుంతలో పడి మునిగిపోయాడు. అక్కడికి దగ్గర్లోనే ఉన్న బాలుడి తల్లిదండ్రులు వచ్చి బయటకు తీసేలోగా ఊపిరి అందక కన్నుమూశాడు. రోడ్డుపై నిలిచే వరద నీటిని తొలగించడం కోసం తీసిన గుంత ఈప్రమాదానికి కారణమైంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆగుంత నిండిపోయిందని దానిపై ఉన్న కర్రమీదికి ఎక్కే ప్రయత్నంలో పట్టుతప్పి వివేక్ నీటిగుంతలో పడిపోయినట్లు తోటి చిన్నారులు చెబుతున్నారు. బతుకుదెరువు కోసం వివేక్ ఫ్యామిలీ ఏడేళ్ల క్రితం కాకినాడ నుంచి హైదరాబాద్‌కు వలస వచ్చింది. బాబు తండ్రి భీమా శంకర్ బంజారా హిల్స్‌లోని ఓబైక్ షోరూం వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అధికారుల నిర్లక్ష్యం తోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సీనియర్ పాత్రికేయుడు కొమ్ము రామన్నకు పలువురు అభినందన

**గుంటూరు, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డును జర్నలిస్టు కొమ్ము రామన్నను పలువురు జర్నలిస్టులు అభినందించారు.. ఏటా తెలుగు ఉభయ రాష్ట్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు వారి ప్రతిభ ఆధారంగా తెలుగు జర్నలిస్టుల సంఘం అందిస్తున్న ఉగాది పురస్కారాల్లో భాగంగా రామన్నకు బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డు దక్కింది.. రాయలసీమ ప్రాంతం నుంచి కొమ్ము రామన్న ఎంపిక కావటం ఎంతో గర్వకారణమని పలువురు అభినందనలు తెలిపారు.. గత 25 ఏళ్లుగా కర్నూలు జిల్లా కోసిగి మండలంలో వార్త తెలుగు జాతీయ దినపత్రిక జర్నలిస్టుగా పనిచేస్తూ రాష్ట్రస్థాయి అవార్డు అందుకోవటం ఎంతో అభినందనీయమని పలువురు అభినందనలుతెలిపారు.



ఆట

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ టీమిండియా



**న్యూఢిల్లీ:** ఐసిసి తాజాగా ప్రకటించిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా నంబర్‌వన్‌స్థానంలోనిలిచింది. ఆస్ట్రేలియాను వెనక్కినెట్టిన భారత్అగ్రస్థానం సొంతంచేసుకుంది. మంగళవారం ఐసిసి ప్రకటించిన ర్యాంకింగ్స్ ప్రకారం రోహిత్‌సేన ఖాతాలో 121 రేటింగ్‌పాయింట్లు ఉండగా ప్యాట్ కమిన్స్ టీమ్ 116 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయింది. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత్ 2:1 తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపొందిన సంగతి తెలిసిందే. ఈ విజయంతో రోహిత్‌సేన డబ్ల్యుటిసి ఫైనల్‌కు అర్హత సాధించడంతోపాటు ఆసీస్‌ను వెనక్కినెట్టి టెస్టుల్లో నంబర్‌వన్‌గా నిలిచింది. 2021:23 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఆస్ట్రేలియా తొలిస్థానంలో ఉండగా భారత్ రెండోస్థానంలో నిలిచింది. దీనితో వరుసగా రెండోసారి డబ్ల్యుటిసి ఫైనల్‌కు టీమిండియా అర్హత సాధించింది. తొలి డబ్ల్యుటిసి ఫైనల్‌లో కోహ్లీనాయకత్వంలోని భారత్‌న్యూజిలాండ్‌చేతిలో ఓడిన సంగతి తెలిసిందే. జూన్ ఏడు 11 తేదీలమధ్య లండన్‌లోని ఓవల్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్ జరగనున్నది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే 2013 తర్వాత తొలిసారిగా ఐసిసిట్రోఫీని భారత్‌సొంతంచేసుకుంటుంది. తాజాగా ఐసిసి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో టి20ల్లోనూ టీమిండియానే అగ్రస్థానంలో ఉంది. భారత్ ఖాతాలో 267 రేటింగ్ పాయింట్లు ఉండగా 2021లో టి20 ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్‌ఖాతాలో 259 పాయింట్లు ఉన్నాయి. వన్డేర్యాంకింగ్స్ పరంగాచూస్తే టీమిండియా మూడోస్థానంలో ఉంది. 113 పాయింట్లతో ఆస్ట్రేలియా మొదటిస్థానంలో ఉండగా రెండుమూడుస్థానాల్లో ఉన్న న్యూజిలాండ్‌భారత్ ఖాతాల్లోను 113 పాయింట్లే ఉన్నాయి. ఆటగాళ్ళపరంగాచూస్తే నంబర్‌వన్ టి20 బ్యాటర్‌గా సూర్యకుమార్‌యాదవ్ ఉండగా నంబర్‌వన్ టెస్ట్ బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్, నంబర్‌వన్ టెస్ట్ ఆల్‌రౌండర్‌గా రవీంద్రజడేజాలు నిలిచారు. టెస్టు ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా తర్వాతస్థానంలో అశ్విన్ ఉండగా నాలుగోస్థానంలో అక్షర్‌పటేల్ ఉన్నాడు. ఐసిసి టెస్ట్ బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్‌10లో నలుగురు ఆసీస్ ఆటగాళ్లున్నారు. లబుషేన్ నంబర్‌వన్‌లో ఉంటే స్టీవ్‌స్మిత్‌మూడోస్థానంలోను, ట్రావిస్ హెడ్ ఆరోస్థానంలోను, ఉస్మాన్‌ఖవాజా ఏడోస్థానంలోను ఉన్నారు. భారత్‌నుంచి రిషభ్‌పంత్‌మాత్రమే టాప్‌10లో ఉండగా రోహిత్ 12వ స్థానంలోను, కోహ్లీ 13వ స్థానంలోను ఉన్నారు. టెస్ట్ స్పెషలిస్ట్ ఛతేశ్వర్‌పుజారా 25వ స్థానంలోను, జడేజా 39వ స్థానంలోను ఉన్నారు. రహానే 47, గిల్ 48వ స్థానాల్లో నిలిచారు.

## డేవిడ్ విల్లెకు కేదార్ జాదవ్ రీప్లేస్‌మెంట్!



**బెంగళూరు:** గాయం కారణంగా ఐపిఎల్‌నుంచి నిష్క్రమించి ఇంగ్లండ్‌కు వెళ్లిపోయిన డేవిడ్ విల్లేస్థానంలో ఆర్సీబీ రీప్లేస్‌మెంట్‌గా కేదార్‌జాదవ్‌ను జట్టులోకి తీసుకుంది. టీమిండియా ఆల్‌రౌండర్‌ఐన కేదార్‌జాదవ్‌ను తీసుకున్నట్లు ఆర్సీబీ ప్రకటించింది. బెంగళూరు తరఫున 17 మ్యాచ్‌ల్లో కేదార్ ఆడిన అనుభవం ఉంది. 2016,2017సీజన్‌లో ఆర్సీబీకి ఆడాడు. 2010లో ఐపిఎల్‌లోకి అడుగుపెట్టిన కేదార్ జాదవ్ సీఎస్కే, ఢిల్లీకేపిటల్స్, కొచ్చి టస్కర్స్, సన్‌రైజర్స్ జట్లకు ఆడాడు. 2022 వేలంలో జాదవ్‌ను ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. అన్‌సోల్డ్‌గా మిగిలాడు. విల్లేస్థానంలో కేదార్‌ను ఆర్సీబీ తీసుకోవడం తెలివైన నిర్ణయం. మిడిలార్డర్ బలహీనంగా ఉన్న స్థానాన్ని కేదార్ భర్తీచేస్తాడని అంచనా.



## కోహ్లీ గంభీర్‌ల వాగ్వాదానికి సిరాజ్ బీజం!

**లక్నో:** ఐపిఎల్ 16వ సీజన్‌లో లక్నోసూపర్‌జెయింట్స్ ఆర్సీబీలమధ్య జరిగిన మ్యాచ్ వార్తల్లో నిలిచింది. సోమవారం మ్యాచ్‌తర్వాత అర్ధరాత్రినుంచి కోహ్లీ గంభీర్‌ల వాగ్వాదం క్రికెట్‌ను కుదిపేస్తోంది. ఏ ఇద్దరు మాట్లాడుకున్నా ఈ అంశమే ప్రస్తావనకు వస్తోంది. నవీన్ ఉల్‌హక్ కారణంగా కోహ్లీ గంభీర్‌ల మధ్య గొడవ పెద్దదైన సంగతి అందరికీ తెలిసిందే. అయితే అసలు ఈ గొడవకు మూలకారణం వేరే ఉంది. మహ్మద్‌సిరాజ్‌పేరు ముందు బయటికి వచ్చింది. మ్యాచ్‌లో ఘర్షణ సిరాజ్‌తోనే ప్రారంభం అయింది. లక్నో బ్యాటింగ్ 17వ ఓవర్‌లో ఈపోరు ప్రారంభం అయింది. క్రీజులో అమిత్‌మిశ్రా, నవీన్‌ఉల్‌హక్‌ఉన్నారు. 16 ఓవర్లు ముగిసే సమయానికి 8 వికెట్లనష్టానికి 79 పరుగులుచేసింది. 17వ ఓవర్‌వేసేందుకు మహ్మద్ సిరాజ్ వచ్చాడు. ఓవర్ తొలి ఐదు బంతుల్లో సిరాజ్ ఎనిమిది పరుగులిచ్చాడు. చివరి బంతికి ఫ్రీ హిట్ అయింది. ఫ్రీహిట్‌ను ఎదుర్కొనడంలో నవీన్ విఫలం కావడంతో అది డాట్‌బాల్ అయింది.ఇ సిరాజ్ బంతిని అందుకుని నవీన్‌వైపుచూసాడు. అంతేకాకుండా నవీన్‌క్రీజులో ఉన్నా బంతిని వికెట్‌కి విసిరాడు. ఇక్కడే నవీన్‌సిరాజ్‌లమధ్య వాగ్వాదం జరిగింది. అసలు ఇక్కడే బీజం పడింది. తర్వాత కోహ్లీజోక్యంచేసుకోడంతో గొడవ పెద్దదయింది. మధ్యలో మిశ్రా వచ్చి కోహ్లీని శాంతిపంచేసే ప్రయత్నంచేసాడు. కానీ కోహ్లీ మిశ్రాపై విరుచుకుపడ్డాడు. తర్వాత అంపైర్‌కు వివరిస్తుండగా కోహ్లీ సహనం కోల్పోయాడు. చివరిలో కోహ్లీ తన షూడస్ట్‌ని నవీన్‌కి చూపించాడు. తర్వాతనుంచి ఇక రాద్ధాంతం అయింది. దీన్నిబట్టి గొడవకు సూత్రధారి సిరాజ్ అని తేల్చేసారు.

## వారిద్దరికీ భారీ జరిమానా!

**లక్నో:** ఆర్సీబీ లక్నో జట్లమధ్య జరిగినమ్యాచ్‌లోచోటుచేసుకున్న ఘటనలు క్రికెట్ అభిమానులను షాక్‌కు గురిచేసాయి. ముందురోజు రాత్రి మ్యాచ్‌ముగిసాక కోహ్లీ లక్నో మెంటార్ గౌతమ్ గంభీర్ మధ్య తీవ్ర వాగ్వాదంజరిగింది. మైదానంలోనే ఇద్దరూ ఘర్షణపడగా ఇరుజట్ల ఆటగాళ్లు సిబ్బంది వారిని విడదీశారు. ఘటనకుగాను కోహ్లీ గంభీర్‌కు భారీ జరిమానా పడింది. ఐపిఎల్‌ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఇబిసిసిఐ ఇద్దరికీ మ్యాచ్‌ఫీజులో 100శాతం కోతవిధించింది. ఇద్దరూ ఐపిఎల్ నియమావళి 2.21 అధికరణంకింద రెండోస్థాయి తప్పిదానికి పాల్పడ్డారని ఐపిఎల్ ఒక ప్రకటన విడుదలచేసింది. ఇద్దరితోపాటు లక్నో బౌలర్ నవీన్ ఉల్ హక్‌కు కూడా జరిమానా విధించింది. లెవల్‌వన్ తప్పిదానికి పాల్పడినందుకుగాను నవీన్‌కు మ్యాచ్‌ఫీజులో 50శాతం కోతవిధించారు. అసలు మ్యాచ్‌లో కోహ్లీ గంభీర్‌మధ్య వాగ్వాదానికి కారణం ఒకటే. గతనెల 10న బెంగళూరు జట్టును సొంతగడ్డపై లక్నోజట్టు ఓడించినపుడు స్టేడియంలో బెంగళూరు ఫాన్స్ వూపుచూస్తూ లక్నో మెంటార్ గంభీర్ నోటికి తాళాలు వేసుకోవాలనిసంజ్ఞలుచేసాడు. అదిమనసులోపెట్టుకున్న కోహ్లీ లక్నో గడ్డపై ఎల్ఎస్‌జితో గెలుపు బాటలో సాగుతుండగా రెచ్చిపోయాడు. కృనాల్‌క్యాచ్‌ను అందుకున్నపుడు గంభీర్‌లా చేయకూడదని సూచిస్తూ ముద్దుపెడుతున్నట్లు సంజ్ఞచేయడమేకాక వికెట్‌పడ్డప్రతిసారి సంబరాలను పతాకస్థాయికి తీసుకెళ్లాడు. మ్యాచ్ ముగిసాక కోహ్లీ గంభీర్‌లమధ్య తీవ్ర వాగ్వాదం జరగ్గా ఇరుజట్ల ఆటగాళ్లు సిబ్బంది వారిని విడదీసారు. అనంతరం రాహుల్‌వచ్చి కోహ్లీతోమాట్లాడాడు.

## కోహ్లీతో ఆఫ్ఘన్ క్రికెటర్ సై అంటే సై!

**ముంబయి:** విరాట్ కోహ్లీతో సైఅంటే సై అంటున్న ఈ ఆఫ్ఘన్ క్రికెటర్ నిన్నమొన్నటివరకూ ఎవ్వరికీ తెలియదు. నవీన్ ఉల్ హక్ లక్నోలో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీతో సై అనడంతో ఇపుడు వెలుగులోకి వచ్చాడు. కోహ్లీ నవీన్‌లమధ్య గ్రౌండ్‌లో రెండుసార్లు వాగ్వాదంచోటు చేసుకుంది. లక్నో బ్యాటింగ్‌చేస్తుండగా ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో తొలిసారి ఇద్దరూ ఒకరికళ్లలోకి మరొకరు సూటిగాచూసుకున్నారు. ఇన్నింగ్స 17వ ఓవర్‌లో తొలిసారి ఇద్దరూ ఒకరి కళ్లలోకి మరొకరు సూటిగాచూసుకున్నారు. ఆర్సీబీ గెలిచాక ఆటగాళ్లు షేక్‌హ్యాండ్స్ ఇచ్చుకునే టైమ్‌లో మరోసారి ఇద్దరిమధ్య గొడవజరిగింది. తర్వాత కెఎల్‌రాహుల్ కోహ్లీతో మాట్లాడుతూ ఇటురా మాట్లాడదాం అని నవీన్‌ను పిలవగా ఆతడు తల అడ్డంగా ఊపుతూ వాటర్ బాటిల్‌తో అక్కడినుంచి వెళ్లిపోయాడు. మైదానం వీడిన తర్వాత నవీన్ ఇన్‌స్టాలో కోహ్లీపై సెటైర్లువేసాడు. నీకేది అర్హత ఉందో దాన్నే పొందుతావ్ అది అలాగే ఉంటుంది అలాగే సాగుతుంది అని నవీన్ తన స్టోరీలో రాసాడు. సలహా తీసుకోడానికి ఎదుటి వ్యక్తులను గౌరవించేందుకు నేనెప్పుడూ సిద్ధం క్రికెట్ జెంటిల్మన్‌గేమ్. ఎవరైనా మీరంతా నాకాలి కింద ఉన్నారు అక్కడే ఉంటారంటే నాగురించేకాకుండా నావాళ్లగురించే మాట్లాడుతుంటే గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని అంటూ అంతకుముందు ఇన్‌స్టాస్టోరీపెట్టిననవీన్ తర్వాత డిలీట్‌చేసాడు. మరోపక్క కోహ్లీ ఫ్యాన్స్ నవీన్‌పై అగ్రహం వ్యక్తంచేస్తూ మా అన్న చేసిన సెంచరీలంత లేదు నీ అనుభవం అంటూ పోస్టులు పెడుతున్నారు.

## మూడుసార్లు గోల్డెన్ డకౌట్ ఫిల్‌సాల్ట్‌కే సొంతం!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్‌కు ఏదీ కలిసిరావడం లేదు టాస్ గెలిచి మొదట బౌలింగ్‌ఎంచుకున్నా బ్యాటింగ్ ఎంచుకున్నా ఫలితం ప్రతికూలంగానే వస్తోంది. మంగళవారం గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు అనూహ్యాషాక్ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఇన్నింగ్స్ తొలతి బంతికే ఔట్ అయ్యాడు. షమీ వేసిన ఇన్నింగ్స్ తొలతి ఓవర్ తొలి బంతిని కవర్స్‌దిశగా ఆడాడు. అక్కడే ఉన్న మిల్లర్ డైవ్‌చేసి అద్భుతంగా క్యాచ్‌తీసుకున్నాడు. దీనితో సాల్ట్ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. ఈక్రమంలో సాల్ట్ సీజన్‌లో అత్యంత చెత్తరికార్డునమోదు చేసాడు. ఇన్నింగ్స్ తొలిబంతికే గోల్డెన్ డకౌట్ అయిన మూడో ఆటగాడిగానిలిచాడు. అంతకుముందుఎస్ఆర్‌హెచ్‌తోమ్యాచ్‌లో ప్రబ్‌సిమ్రన్‌సింగ్; రాజస్థాన్‌రాయల్స్‌తోమ్యాచ్‌లో కోహ్లీ గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగారు. కాగా ఫిల్‌సాల్ట్ తాను ఆడిన చివరి ఐదు మ్యాచ్‌ల్లో మూడు సార్లు గోల్డెన్‌డక్ అయ్యాడు. బంగ్లాదేశ్‌తో ఒక అంతర్జాతీయ టి20 ఒకటికాగా ఎస్ఆర్‌హెచ్‌తో రెండోసారి గోల్డెన్‌డక్ కాగా మూడోసారి గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ డక్ఔట్ అయ్యాడు. ఇంత దారుణంగా ఆడుతున్నా ఆతనికి అవకాశాలెందుకుఇస్తున్నారని ఫ్యాన్స్ మండిపడుతూ ఇలాంటిప్లేయర్ మనకు అవసరమా అని పేర్కొన్నాడు.

# వాణిజ్యం

## సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్థిక ఫలితాల బూస్ట్

### లాభాల్లో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు

**ముంబై, మే 2:** స్టాక్ మార్కెట్ల కీలక సూచీలు స్వల్పలాభాలతో ముగిసాయి. నిఫ్టీ 18,150 స్థాయికి దిగువన ముగిసింది. మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఐటి సూచీలు ముందుకు కదిలాయి. ఫార్మా, ఎఫ్ఎంసిజి, రియాల్టీ స్టాక్స్ క్షీణించాయి. మార్కెట్లు ముగిసే నాటికి గణాంకాల ప్రకారం ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ ఎనిమిదో సారి కూడా లాభాల్లోనే ముగిసింది. 242.27 పాయింట్లు లాభపడి 61,354.71 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచి 82.65 పాయింట్ల ఎగువన అంటే 18,147.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 0.74శాతం స్మాల్‌క్యాప్ సూచి 0.63శాతం క్షీణించింది. మార్కెట్ల ధోరణులు కొంత పటిష్టంగానే కనిపించాయి. బిఎస్ఇలో 2117 షేర్లు పెరిగితే 1515 షేర్లు క్షీణించాయి. మరో 184 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఎన్ఎస్ఇలో భారత్ వోలటాలిటీ సూచి విక్స్ 8.67శాతం పెరిగి 11.90శాతానికి పెరిగింది. ఓఎన్‌జిసి 3.43శాతం పెరిగింది. ఆయిల్ ఇండియా 1.16శాతం పెరిగితే రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.82శాతం పెరిగింది. ప్రభుత్వం ముడిచమురుపై టన్నుకు 4100కు తగ్గించడంతో కొంతమేర షేర్లు పెరిగాయి. ప్రభుత్వం విడ్‌ఫాల్ పన్ను పెట్రోలు, డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌నుపూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇక బ్యాంకింగ్ రంగంలో కోటక్ మహీంద్రా బ్యాంకు 1.02శాతం క్షీణించింది. అల్ట్రాటెక్ సిమెంట్ 1.28శాతం క్షీణించింది. అదానీ గ్రీన్ ఎనర్జీ 2.78శాతం, ఎస్‌బిఐ కార్డ్స్ పేమెంట్స్ సర్వీసెస్ 1.32శాతం చొప్పున పెరిగాయి. రైల్ వికాస్ నిగమ్ 10శాతం ఎగువున స్థిరపడింది. ఐడిఎఫ్‌సి బ్యాంకు 3.65శాతం పెరిగింది. ఐడిబిఐ బ్యాంకు కూడా 0.40 శాతం చొప్పున పెరిగాయి. ఎల్‌అండ్‌టి ఫైనాన్స్ హోల్డింగ్స్ 0.24శాతం లాభపడింది. గ్లోబల్ మార్కెట్ల పరంగాచూస్తే యూరోప్ మార్కెట్లు క్షీణిస్తే ఆసియా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఇన్వెస్టర్లు అమెరికా ఫెడ్‌రిజర్వు తాజా మానిటరీ పాలసీ సమావేశం వివరాల కోసం ఎదురుచూసారు. యూరోజోన్‌లో ద్రవ్యోల్బణం గతనెలలో ఏడు శాతంగా ఉంది.



## ఉద్యోగులకు బదులుగా కృత్రిమ మేధ: ఐబిఎం!



**ముంబై, మే 2:** ఇన్నాళ్లుగా టెక్కీలు కట్టుకున్న కలల మేడలు కూలిపోయే సమయం ఆసన్నమైనట్లు కనిపిస్తోంది. తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించొచ్చని ఈ రంగంపై యువత ఎక్కువగా ఇన్నాళ్లు మొగ్గుచూపుతూ వ్చరు. కానీ ఇప్పుడు వారి కలలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవిరి చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు ఎక్కువగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగానికి మారుతున్నాయి. దీంతో సాంప్రదాయ టెక్ ఉద్యోగాలకు ఎసరు తప్పదని తెలుస్తోంది. మరోవైపు కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకునేందుకు కూడా ఈ ఆప్షన్లను ఎంచుకుంటున్నాయి. ఈ క్రమంలో అమెరికా టెక్ దిగ్గజం ఐబిఎం సంచలన నిర్ణయం తీసుకుంది. రానున్న సంవత్సరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో భర్తీ చేయవచ్చని భావిస్తున్న ఉద్యోగాల కోసం నియామకాలను నిలిపివేయాలని చూస్తోంది. ఈ ఉద్యోగాల నియామకాలను నిలిపివేయాలని భావిస్తున్నట్లు ఐబిఎం సిఇఒ వెల్లడించారు. ఇందులో భాగంగా హ్యూమన్ రిసోర్సెస్ వంటి బ్యాక్-ఆఫీస్ ఫంక్షన్లలో రిక్రూట్‌మెంట్స్ నిలిపివేయడం లేదా నెమ్మదిస్తాయని ఆయన వెల్లడించారు. నాన్ కస్టమర్ ఫేసింగ్ రోల్స్ కింద దాదాపు 26వేల మంది పనిచేస్తున్నట్లు సిఇఒ వెల్లడించారు. రానున్న ఐదేళ్ల కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ ద్వారా దాదాపు 7,800 ఉద్యోగాలు పోతాయని చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం ఐబిఎం సంస్థ 2,60,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది. గత యేడాది కంటే ఇప్పుడు టాలెంటెడ్ ఉద్యోగుల లభ్యత మార్కెట్లో సులభతరమైందని కూడా ఆయన వెల్లడించారు.

## ఆర్థిక మాంద్యం తప్పదు: ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, మే 2:** అగ్రరాజ్యం అమెరికాలో వరుస బ్యాంకుల సంక్షోభం ప్రపంచాన్ని మరింత గడ్డు పరిస్థితుల్లోకి నెట్టివేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నిన్న, మొన్నటి వరకు ఆయా దిగ్గజ కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడానికి లేఆఫ్‌లు అంటూ ఉద్యోగులను తొలగిస్తూ మాంద్య సంకేతాలు పంపించాయి. కానీ ఇప్పుడు దాని కంటే ముందు అంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒడుదుడుకులకు లోను కానున్నట్లు కూడా సమాచారం. బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆర్థిక మాంద్యం గురించి చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ మరింతగా వడ్డీరెట్లు పెంచుతుండడం తీవ్రమైన మాంద్యంను ప్రేరేపిస్తుందన్నారు. అందుకు సంకేతాలు కూడా కనిపిస్తున్నాయని ట్వీట్ చేశారు. దీనిపై యుఎస్ ట్రెజరీ మాజీ సెక్రటరీ లారెన్స్ సమ్మర్ స్పందించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఫడ్ ఇదే చర్యలను కొనసాగిస్తే, మందగమనం వచ్చేఅవకాశం ఉందని పేర్కొన్నారు. వచ్చే యేడాదిలోపు ఎప్పుడైనా ఈ పరిస్థితి ఎదుర్కోవచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకు 70శాతం ఛాన్స్ ఉందని వెల్లడించారు. "ఫెడ్ డేటా చాలా వెనుకబడి ఉంది. తేలికపాటి మాంద్యం ఇప్పటికే కొనసాగుతోంది. ఇది కేవలం ఒక్క సిలికాన్ వ్యాలీ బ్యాంకు కుప్పకూలడంతో మాత్రమే ఆగిపోదు. పరిశ్రమ దిగ్గజం క్రెడిట్ సూయిస్ కూడా సంక్షోభంలోకి జారుకుంది. దేశవ్యాప్తంగా పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. మరిన్ని ఆర్థిక సంస్థలకు ముందు పొంచి ఉంది. ఇంకా రేట్లను పెంచడం తీవ్ర మాంద్యాన్ని ప్రేరేపిస్తుంది. నా మాటలను గుర్తుంచుకోండి" అని సమ్మర్ ట్వీట్‌కు ప్రతిగా మస్క్ స్పందించారు. ప్రస్తుత పరిస్థితులకు సంబంధించిన డేటా కాకుండా ఇప్పటికే ముగిసిన సమాచారాన్ని ఫెడ్ వినియోగించడం సరికాదని మస్క్ అభిప్రాయపడ్డారు. రేట్ల పెంపును నిర్ణయించడానికి ఫెడ్ ఉపయోగించే లెక్కలు కూడా ఇదే తరహాలోనివి. అంటే మార్చి నుంచి వచ్చే డేటా ఆధారంగా మేలో వడ్డీ రేట్లను ఫెడ్ పెంచాలని నిర్ణయించుకుంటే, ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల కంటే చాలా వెనుకబడి ఉన్నారని మస్క్ చెప్పినది నిజమే.




## 7% పెరిగిన ఇళ్ల ధరలు!

**న్యూఢిల్లీ, మే 2:** దేశంలోని ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ముడిసరుకులు, కార్మికుల ఖర్చులు అధికం కావడం, కొవిడ్ తర్వాత ఇళ్ల కొనుగోళ్లకు ఊపందుకున్న డిమాండ్, ప్రభుత్వం ఈ యేడాది మార్చిలో ప్రభుత్వ సబ్సిడీ పథకాలను నిలిపివేయడం వంటి కారణాలతో ఈ యేడాది తొలి త్రైమాసికంలో ప్రధాన మార్కెట్లలోని ఇళ్ల ధరలు సగటున 7 శాతం పెరిగాయని ఒక నివేదిక తెలిపింది. అత్యధికంగా బెంగళూరులో ప్రాపర్టీల సగటు ధర పెరుగుదల గతేడాది కంటే 10శాతం పెరిగిందని, దీని తర్వాత పుణెలో 8శాతం, అహ్మదాబాద్‌లో 7శాతం పెరిగాయి. ఇప్పటికీ స్థిరాస్తి రంగం దీర్ఘకాలిక అత్యుత్తమ రాబడిని అందించే పెట్టుబడి సాధనంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, పెట్టుబడిదారులు, సొంత ఇళ్లను కొనేవారు మంచి సమయంగా భావించడం వల్లే ధరలు పుంజుకుంటున్నాయని కూడా ఆ నివేదిక తెలిపింది. తాజాగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్ల పెంపు విషయంలో విరామం తీసుకున్నప్పటికీ, ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలోనే ఉంది.తదుపరి సమావేశంలో ఆర్‌బిఐ మళ్లీ వడ్డీరేట్లు పెంచవచ్చు. దానివల్ల పెరిగే రుణ ఖర్చుల కారణంగా వినియోగదారులకు గృహ రుణాలు మరింత భారం కానున్నాయి. యేడాది ప్రాతిపదికన మిగిలిన ప్రధాన నగరాలైన ఢిల్లీ-ఎన్‌సిఆర్, కోల్‌కతాల్లో సగటున 6శాతం పెరిగాయని నివేదిక పేర్కొంది.



## రూ.14 లక్షల కోట్లకు పైబడిన యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, మే 2:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) లావాదేవీలు ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 890 కోట్లకు చేరాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) వెల్లడించింది. ఈ లావాదేవీల విలువ రూ.14.07 లక్షల కోట్లని తెలిపింది. అంతకుముందు మార్చిలో విలువపరంగా రూ.14.05 లక్షల కోట్లు, సంఖ్యాపరంగా 870 కోట్లుగా నమోదయ్యాయి. వార్షిక ప్రాతిపదికన 2022, ఏప్రిల్‌తోత పోలిస్తే లావాదేవీలు సంఖ్యాపరంగా 59శాతం, విలువ పరంగా 44శాతం పెరిగాయి. గతేడా ది ఇదే నెలలో 558 కోట్ల లావా దేవీలు జరగ్గా, విలువపరంగా రూ.9.8 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది చివర్లో లావాదేవీలు ఊపందుకోవడం, ముఖ్యంగా పెట్టుబడులు, చిన్న మొత్తం కొనుగోళ్లు, ఆన్‌లైన్ చెల్లింపులు ఊపందుకోవడం వంటి అంశాలు యుపిఐ లావాదేవీల వృద్ధికి కారణమని ఎన్‌పిసిఐ వెల్లడించింది. గతంలో కంటే ఏప్రిల్ నెలలో డిజిటల్ చెల్లింపులుపెరిగినప్పటికీ, 2022 మార్చి కంటే ఐఎంపిఎస్ సేవలు స్వల్పంగా తగ్గాయి. గతేడాది మార్చిలో 49.7 కోట్ల లావాదేవీలతో రూ.5.46 లక్షల కోట్ల ఐఎంపిఎస్ చెల్లింపులు జరిగాయి. గత నెలలో 49.6 కోట్ల లావాదేవీలతో రూ.5.21 లక్షల కోట్ల ఐఎంపిఎస్ చెల్లింపులు నమోదైనట్లు ఎన్‌పిసిఐ పేర్కొంది.




## యుఎఇకి భారత్ ఎగుమతులు రూ.4 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, మే 2:** రానున్న రోజుల్లో భారత్-యుఎఇ మధ్య వాణిజ్యం మరింత బలోపేతమవుతుందని ప్రభుత్వ ఉన్నతాధికారి తెలిపారు. యుఎఇకి భారత ఎగుమతులు 2026-27 కల్లా 31.3 బిలియన్ డాలర్ల అంటే సుమారు రూ.2.56 లక్షల కోట్ల నుంచి 50బిలియన్ డాలర్లు అంటే రూ.4.08 లక్షల కోట్లకు చేరుకుంటాయని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ చెప్పారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా ఇది సాధ్యమేనని ఆయన పేర్కొన్నారు. గతేడాది మే 1న వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చినతర్వాత భారత్, యుఎఇల మధ్య వాణిజ్యం గణనీయంగా వృద్ధి చెందిందని సునీల్ స్పష్టం చేశారు. ఈయేడాది మార్చితో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి యుఎఇకి ఎగుమతులు 11.8 శాతం పెరిగి రూ.2.5 లక్షల కోట్లకు చేరుకుంది. అలాగే దిగుమతులు 18.8 శాతం వృద్ధి చెంది రూ.4.35 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2022లో అమలైన భారత్-యుఎఇ మధ్య వాణిజ్య ఒప్పందం ఈవృద్ధిని అత్యంత ప్రభావితంచేసిందని వెల్లడించారు.

## ఆటోమేషన్‌తో తగ్గనున్న కొలువులు: డబ్ల్యూఇఎఫ్!

**న్యూఢిల్లీ, మే 2:** శతాబ్దానికి ఒకసారి వచ్చే మహమ్మారి, ఆటోమేషన్ వంటి పరిణామాల కారణంగా రానున్న ఉద్యోగాల తీరు గణనీయంగా మార్పులకు లోనవుతోందని ఓ నివేదిక అభిప్రాయపడింది. రాబోయే ఐదేళ్ల వరకు ఈ మార్పు కొనసాగుతుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఇఎఫ్) తెలిపింది. ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్-2023 పేరుతో రూపొందించిన నివేదిక ప్రకారం, వేగంగా జరుగుతున్న ఈ మార్పుల వల్ల మొత్తం ఉద్యోగాల కల్పన తగ్గనుంది. వచ్చే ఐదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా 23 శాతం ఉద్యోగాలు మారనున్నాయి. భారత్‌లో ఇది 22 శాతంగా ఉంటుందని నివేదిక వెల్లడించింది. 2023-2027 మధ్య కాలంలోసుమారు 6.9కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టి జరగనుండగా, అదే సమయంలో ఇప్పుడున్న ఉద్యోగాల్లో 8.3కోట్ల ఉద్యోగాలు కనుమరుగవుతాయనిఅంచనా. ప్రధానంగా ఉద్యోగాల మార్పునకు గ్రీన్ ఎనర్జీ, ఎఐ, మెషిన్‌లెర్నింగ్, సరఫరా వ్యవస్థ స్థానికీకరణ, పర్యావరణ, సామాజిక, పాలనపరమైన అంశాలు దోహదపడనున్నాయి. మరోవైపు ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి నెమ్మదించడం, సరఫరా సమస్యలు ప్రధానంగా ఉండనున్నాయి. అత్యాధునిక సాంకేతికత, డిజిటలీకరణ ద్వారా ఎఐ, మెషిన్ లెర్నింగ్, డేటా విభాగాల్లో ఉద్యోగాలకు అవకాశాలు ఎక్కువగా ఉండనున్నాయి. దీనివల్ల దీర్ఘకాలంలో ఉద్యోగాల కల్పన మరింత మెరుగ్గా ఉంటుందని నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14